ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

రాజమహేంద్రవరం : fb.com/vaartha

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

14-2-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 14 పేజీలు: 12 వెల: 6.50

సిఎం జగన్ రేపు కర్నూలు, గుంటూరు జిల్లాల పర్యటన
జెఇఇ మెయిన్స్‌లో తెలుగు విద్యార్థుల సత్తా
2లో

## భారత్ ఎమిరేట్స్‌మధ్య విడదీయని మైత్రీబంధం

### అల్హాన్‌మోడీ కార్యక్రమంలో ప్రధానిమోడీ



**అబూదాబి, ఫిబ్రవరి 13:** భారత్ యునైటెడ్ అరబ్‌ఎమిరేట్స్ రెండుదేశాలమధ్య మైత్రీబంధం మరింత పటిష్టం అవుతున్నదని, ప్రతిభ, కొత్తవాటిపై అన్వేషణ, రెండుదేశాల సంస్కృతి పరంగా గడచిన కొన్నేళ్లుగాప రస్పరం పంచుకుంటున్నాయని ఇదే మన బంధాన్ని మరింతగా పెంచేందుకు దోహదంచేసాయన్నారు. యుఎఇ భారత్‌కుమూడో అతిపెద్ద వాణిజ్య భాగస్వామి అని అన్నారు. ఈబంధం మరింత ముందుకు తీసుకెళ్లడంలో అబూదాబి, దుబాయిల్లో ఉన్న ప్రవాసభారతీయులేనన్నారు. తాను ఎప్పుడు యుఎఇ అధ్యక్షుడు మహ్మద్ బిన్ జాయేద్‌ను కలిసినా మిమ్మల్ని ఎంతో అభినందిస్తారని, యుఎఇ అభివృద్ధిలో మీ పాత్ర ఎంతో ఉందని చెపుతున్నారని అన్నారు. భారత్, యుఎఇలమధ్య బంధం మరింత పటిష్టం కావడానికి అధ్యక్షుడుఎంబీజెడ్ సహకారం కూడా ఎంతో ఉందన్నారు. యుఎఇ దేశ అత్యున్నత గౌరవ పురస్కారం తనకు ఇచ్చిందని, ఈ గౌరవం అంతా మీవల్లనే నాకు దక్కిందని ప్రవాసభారతీయులనుద్దేశించి పేర్కొన్నారు. యునైటెడ్‌అరబ్ ఎమిరేట్స్‌లో రెండురోజులపర్యటనకు వచ్చిన ప్రధానిమోడీ జాయేద్ స్పోర్ట్స్ సిటీ స్టేడియంలో వేలాదిగా హాజరయిన ప్రవాసభారతీయులనుద్దేశించి ప్రసంగించారు. భారత్‌లోని వివిధ రాష్ట్రాలనుంచి ఇక్కడకు ఉద్యోగార్థులుగా వచ్చారని అయితే వారందరూ సమిష్టిగా ఒక్కటిగానే కొనసాగుతున్నారని అదే భారత్ యుఎఇ దోస్తీకి నిదర్శనమని అన్నారు. భారత్ యుఎఇ దోస్తీ జిందాబాద్ అని అన్నారు. 2015లో యుఎఇకి వచ్చిపుడు ఆనాటి దౌత్య బంధం వేరని, యువరారాజుఅధ్యక్షుడు ఎయిర్‌పోర్టుకువచ్చి తనను స్వాగతించారని, ఆనాటి సంఘటనను తాను ఎప్పటికీ మరిచిపోలేనన్నారు. నేడు సైతం యుఎఇ అధ్యక్షుడు బిన్‌జాయేద్ ఎయిర్‌పోర్టుకువచ్చి సాదర స్వాగతం పలికారన్నారు. 20న15లోతాను అబూదాబిలో ఒక దేవాలయం నిర్మించాలన్న ప్రతిపాదనను చేసానని, వెంటనే ఆయన స్థలం కూడా ఇచ్చేందుకు అంగీకరించారని, అందువల్లనే నేడు బిఏపిఎస్ దేవాలయాన్ని నిర్మించుకోగలిగామన్నారు. నేడు ప్రతిఒక్కభారతీయుడి లక్ష్యం దేశాన్ని 2047కల్లా అభివృద్ధిచెందిన దేశంగా మార్చాలన్నదేనని దేశ ఆర్థికప్రగతి శరవేగంతోమారుతోందని, ప్రపంచంలోనే పాల ఉత్పత్తిలో భారత్ అగ్రగా మిగా ఉందన్నారు. అబూదాబిలో సుమారు 35లక్షల మంది వరకూ భారతీయులు నిసిస్తున్నారని, దేశజనాభాలో 35శాతంమంది వీరే ఉన్నట్లు తెలిపారు. అల్హాన్ మోడీ కార్యక్రమంలో ఆయన దక్షిణాది భాషల్లో కూడా మాట్లాడి ఉత్సాహపరిచారు.



మంగళవారం ఉద్యోగుల సంఘం నాయకులతో చర్చలు జరుపుతున్న మంత్రివర్గ ఉపసంఘం

## ఉద్యోగ సంఘాలతో సఫలంకాని చర్చలు

### నేటి నుంచి ఆందోళన కొనసాగుతుందన్న నేతలు, 27న ఛలో విజయవాడ

**విజయవాడ,ఫిబ్రవరి13,ప్రభాతవార్తప్రతినిధి:**ఏపీ ఉద్యోగసంఘాల నేతలతో ప్రభుత్వ చర్చలు సఫలీకృతం కాలేదు.ఉద్యోగులు కీలకంగా డిమాండ్ చేసిన ఐఆర్ పెంపు తదితరంశాలపై ఏపీ ప్రభుత్వం, ఉద్యోగుల నడమ స్పష్టత రాలేదని ఏపీ విద్యాశాఖా మంత్రి, మంత్రివర్గ ఉప కమిటీ సభ్యుడు బొత్స సత్యనారాయణ తెలిపారు.ఉద్యోగుల సమస్యల్లో అధికభాగం అమలుకు ప్రభుత్వం అంగీకరించిందని తెలిపారు.పీఆర్సీ కి కమిటీవేసిన సమయంలో వేతనంలో ఐఆర్ పెంపు అంశాన్ని సాంకేతికంగా పరిశీలించాల్సి ఉందన్నారు. ఉద్యోగులు,ప్రభుత్వ మధ్య చర్చలు సానుకూలరీతిలో సాగాయి. రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన అంశాలు,పెండింగ్ సమస్యలపై సోమవారం వెలగపూడిలోని రాష్ట్రసచివాలయంలో పాంప్లాయిస్ యూనియన్స్‌తో మంత్రివర్గ ఉపసంఘం >>2

అతిపెద్ద హిందూదేవాలయం
నేడు ప్రారంభించనున్న ప్రధాని
2లో

## ఆడుదాం ఆంధ్రా.. సక్సెస్

### రికార్డు స్థాయిలో పాల్గొన్న 25.40 లక్షల మంది క్రీడాకారులు

### సత్తా ఉన్న మట్టిలో మాణిక్యాలను వెలికితీసాం

### ఎంపికైన 14 మంది క్రీడాకారులకు అత్యున్నత శిక్షణ

### ఆడుదాం ఆంధ్రతో 37 కోట్ల స్పోర్ట్స్ కిట్ల పంపిణీ

### విజేతలకు 12.21కోట్ల విలువైన బహుమతులు అందజేత

### ముగింపు వేడుకల్లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి



మంగళవారం విశాఖలో ఆడుదాం ఆంధ్రా పోటీల్లో విజేతలకు ట్రోఫీని అందచేస్తున్న సిఎం జగన్. చిత్రంలో మంత్రి రోజా

**విశాఖసిటీ, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:** ఆడుదాం ఆంధ్ర ..ఆరోగ్యం , వ్యాయామం పట్ల అవగాహన పెరగడం చాలా అవసరం అనేది దీని ముఖ్య ఉద్దేశ్యం అని, మట్టిలో మాణిక్యాలను గుర్తించి వారికి మెరుగైన శిక్షణ ఇస్తే వారు జాతీయస్థాయి క్రీడాకారులుగా తయారౌతారని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన క్రీడా ఉత్సవం ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం మంగళవారం డాక్టర్ వైఎస్సార్ అంతర్జాతీయ క్రికెట్ గ్రౌండ్‌లో గ్రాండ్ ఫైనల్స్‌కు సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి ఎవరూ ఎప్పుడూ ఊహించని పద్ధతిలో మట్టిలోని మాణిక్యాలను గుర్తించి వారిని సానపట్టి శిక్షణ ఇస్తే వారిని మనం జాతీయ , అంతర్జాతీయ స్థాయిలో ఇంకా ఎక్కువగా మన ఆంధ్రరాష్ట్ర పిల్లలను పరిచయం చేయగలుగుతామని ఆయన ఆశాభావాన్ని వ్యక్తంచేశారు. క్రికెట్, కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, బ్యాడ్మింటన్ ఇటువంటి 5 రకాల క్రీడల్లో గత 47 రోజులుగా గ్రామ స్థాయి నుంచి ప్రోత్సహించే కార్యక్రమం చేపట్టామని తెలిపారు. 25.40లక్షల మంది క్రీడాకారులు గ్రామ స్థాయి నుంచి పాల్గొన్నారని 3.30 లక్షల పోటీలు గ్రామ వార్డు స్థాయిలో జరిగాయని ఆయన తెలియజేశారు. 1.24 లక్షల పోటీలు మండల స్థాయిలో 7346 పోటీలు నియోజకవర్గస్థాయిలో 1731 పోటీలు జిల్లా స్థాయిలో 260 మ్యాచ్‌లు రాష్ట్ర స్థాయిలో నిర్వహించామని చెప్పారు. ఈ రోజు ఫైనల్స్ ముగించుకొని ఈ విశాఖలో ఉత్తరాంధ్రలో మన కోడి రామమూర్తి గడ్డమీద సగర్వంగా ముగింపు సమావేశాలు నిర్వహిస్తూన్నామని దాదాపు 37 కోట్ల కిట్లు గ్రామ స్థాయి నుంచి పోటీ పడుతున్న పిల్లలందరికీ కిట్లు అందజేశామని తెలియజేశారు. 12.21కోట్ల బహుమతులు పోటీలో పాల్గొన్నవారికి అందజేశామని చెన్నై సూపర్ కింగ్స్, ఆంధ్రకికెట్ అసోసియేషన్ వీరితోపాటు మిగతా >>2



# జెఇఇ మెయిన్స్‌లో తెలుగు విద్యార్థుల సత్తా

## తెలంగాణ నుంచి ఏడుగురు.. ఏపీ నుంచి ముగ్గురికి 100 పర్సంటైల్స్ స్కోర్ ఫలితాలను విడుదల చేసిన ఎన్‌టీఏ ఏప్రిల్ 4 నుంచి 15 వరకు తుది విడత పరీక్షలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** దేశంలోని ప్రతిష్ఠాత్మకమైన ఐఐటీ, ఎన్ఐటీ వంటి ఇంజనీరింగ్ ప్రవేశాల కోసం నిర్వహించిన జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామ్(జేఈఈ) మెయిన్- 2024 తొలి విడత పరీక్షల ఫలితాలు వెలువడ్డాయి. పరీక్షను నిర్వహించిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) ఫైనల్ కీని సోమవారం విడుదల చేయగా.. ఫలితాలను మంగళవారం విడుదల చేసింది. ఫలితాల్లో తెలుగు విద్యార్థులు తమ సత్తా చాటారు. పేపర్-1 బీఈ, బీటెక్ ఫలితాల్లో దేశ వ్యాప్తంగా 23 మంది విద్యార్థులు 100 శాతం పర్సంటైల్ స్కోర్‌ను సాధించారు. వారిలో 10మంది విద్యార్థులు తెలుగు విద్యార్థులున్నారు. తెలంగాణకు చెందిన వారు ఏడు మంది విద్యార్థులుండగా.. ఏపీకి చెందిన వారు ముగ్గురు ఉన్నారు. జనరల్ ఈడబ్ల్యూఎస్ విభాగంలోనూ తెలంగాణకు చెందిన శ్రీసూర్య వర్మ దాట్ల, దొరిసాల శ్రీనివాస్ రెడ్డి ఇద్దరు విద్యార్థులు 99.999పర్సంటైల్ ఎన్‌టీఏ స్కోర్‌ను సాధించారు. అలాగే ఎస్టీ విభాగంలో జగన్నాథమ్ మోహిత్ 99.999 పర్సంటైల్ ఎన్‌టీఏస్కోర్‌ను సాధించారు. పీడబ్ల్యూడీ విభాగంలోనూ తెలంగాణకు చెందిన చంద్రిక శ్రీ రజ్ 99.98పర్సంటైల్ స్కోర్‌ను సాధించారు. జేఈఈ మెయిన్ తొలివిడతకు సంబంధించిన పరీక్షలు జనవరి 27, 29, 30, 31, ఫిబ్రవరి 1 వరకు బీఈ, బీటెక్ పరీక్షలను నిర్వహించిన సంగతి తెలిసిందే. పరీక్షలు దేశవ్యాప్తంగా ప్రశాంతంగా జరిగిన విషయం తెలిసిందే. జేఈఈ మెయిన్ ఫైనల్ కీ పేపర్-1కి సంబంధించిన ఫైనల్ ఆన్సర్‌కీని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) సోమవారం విడుదల చేసింది. జేఈఈ మెయిన్ మొదటి సెషన్-1 పరీక్షకు దేశంలో 12,21,624 దరఖాస్తు చేసుకోగా.. వారిలో 11,70,048 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. మొదటి విడత పరీక్షకు బాలురు 8,20,678 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 7,88, 234 మంది హాజరయ్యారు. బాలికలు 4,00,937 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 3,81,808 మంది పరీక్షకు హాజరయ్యారు. థర్డ్ జెండర్ వారు 9 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 6 మంది పరీక్షకు హాజరయ్యారు. తుది విడత సంబంధించిన దరఖాస్తులను ఇప్పటికే ఆన్‌లైన్‌లో స్వీకరిస్తున్నారు. మార్చి 9 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఏప్రిల్ 4 నుంచి 15 వరకు తుది విడత జేఈఈ మెయిన్ పరీక్షలు జరగనున్నాయి. తొలి విడత పరీక్షలు రాసిన విద్యార్థులు.. తుది విడతకు సైతం దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంది. తుది విడత పరీక్షలు ముగిసిన తరువాత ఉత్తమ స్కోర్‌ను పరిగణనలోకి తీసుకుంటారు. అయితే రెండు పరీక్షలు రాయని వారికి ఏ పరీక్షకు హాజరవుతారో.. ఆ పరీక్షలో వచ్చిన స్కోర్‌నే పరిగణనలోకి తీసుకుంటారు. 100 శాతం ఎన్‌టీఏ పర్సంటైల్ స్కోర్ సాధించిన తెలుగు విద్యార్థుల వివరాలు..

**ఏపీకి చెందిన విద్యార్థులు..**

1. షేక్ సూరజ్
2. తోట సాయి కార్తిక్
3. అన్నారెడ్డి వెంకట తనీష్ రెడ్డి

**తెలంగాణకు చెందిన విద్యార్థులు**

1. రిషి శేఖర్ శుక్లా
2. రోషన్ సాయి పబ్బ
3. ముత్తవరపు అనూప్
4. హుందేకర్ విదిత్
5. వెంకట సాయి తేజ మాదినేని
6. శ్రీయాషస్ మోహన్ కల్లూరి
7. తవ్వ దినేశ్‌రెడ్డి



# ప్రపంచంలో మూడో అతిపెద్ద హిందూ దేవాలయం నేడు ప్రారంభించనున్న ప్రధాని మోడీ

**అబుదాబి, ఫిబ్రవరి 13:** ప్రపంచంలోనే మూడో అతిపెద్ద హిందూ దేవాలయాన్ని ప్రధానిమోడీ యునైటెడ్ ఎమిరేట్స్‌లో ప్రారంభిస్తున్నారు. స్వామినారాయణ్‌సంస్థాన్ ట్రస్టు నిర్మించిన ఈ హిందూ దేవాలయాన్ని ప్రధానిమోడీ బుధవారం ప్రారంభించనున్నారు. సుమారు 700 కోట్ల వ్యయంతో ఈ హిందూ దేవాలయం నిర్మించారు. ప్రధాన దేవాలయంలో స్వామినారాయణ్, అక్షర్‌పురుషోత్తమ్, రాధాకృష్ణ, రామా సీత, లక్ష్మణ, హనుమాన్, శివపార్వతి, గణేశ, కార్తికేయ, పద్మావతి వెంకటేశ్వర, జగన్నాథ్, అయ్యప్పదేవుళ్ల విగ్రహాలున్నాయి. 27 ఎకరాల విస్తీర్ణంలో అబూ మురీఖాహ్‌వద్ద ఈ దేవాలయం నిర్మించారు. షేక్‌జాయేద్ హైవేపైనే అత్యంతప్రతిష్ఠాత్మకంగా నిర్మించారు. మధ్యప్రాచ్యంలో మొట్టమొదటి సాంప్రదాయక హిందూ దేవాలయంగా ఈ మందిరం నిలుస్తోంది. 1997లోఓ బిఎపిఎస్ హిందూ మందిర్‌పనులు సంస్థప్రముఖ్ స్వామి మహరాజ్ యుఎఇ పర్యటనలో అంకురార్పణ జరిగింది. 2015లోనే యుఎఇ ప్రభుత్వం మందిర నిర్మాణానికి భూమిని కేటాయించింది. 2018 ఫిబ్రవరిలో బిఏపిఎస్ ప్రతినిధులు షేక్‌మొహ్మద్‌ను, భారత ప్రధాన మంత్రిని అధ్యక్షభవనంలో కలిసారు. ఆ తర్వాత 2018 ఫిబ్రవరి 11వ తేదీ భూమిపూజతో మందిర పనులుప్రారంభం అయ్యాయి. ఈ మందిరం 108 అడుగుల ఎత్తు, 262 అడుగుల పొడవు ఉంటుంది. 180 అడుగుల వెడల్పుతో నిర్మించారు. వివిధ మందిరాలకు డోమ్‌లు, ఏడు శిఖరాలు కూడా ఉన్నాయి. 402 పిల్లర్లు ఉన్నాయి. భారత్‌కు చెందిన శిల్పకళా నిపుణులు చెక్కిన విధంగా ఈమందిరం నిరామయంగా నిర్మించారు. 25వేల ఘనపుటాయిని వినియోగించారు. ప్రధానిమోడీ తన రెండురోజుల పర్యటనలో అబుదాబిలోను, దుబాయిలోను ఉంటున్న ప్రవాస భారతీయుల నుద్దేశించి ప్రసంగిస్తారు. అలాగే దుబాయి లోనే జరిగే ప్రపంచ అంతర్జాతీయప్రభుత్వాల సదస్సులో గౌరవ అతిథిగా మోడీ హాజరవుతారు. ప్రధానిహోదాలో మోడీ యుఎఇని సందర్శించడం ఇదిఏడోసారి. దుబాయ్ అధ్యక్షుడు షేక్‌మహ్మద్ బిన్ జాయేద్‌తోపాటు ఇతర ఉపాధ్య క్షులతో కూడా సమావేశం అవుతారు.



మంగళవారం విశాఖలో ఆడుదాం ఆంధ్రా ముగింపు కార్యక్రమంలో విజేతలైన క్రీడాకారులతో సీఎం జగన్

# ఆడుదాం ఆంధ్రా.. సక్సెస్

>> ఆటలకు సంబంధించిన ప్రో కబడ్డీ, బ్లాక్ హాక్స్ , వాలీబాల్, ఏపీ ఖోఖో అసోషియేషన్ ,ఏపీ బ్యాడ్మింటన్ అసోసియేషన్ వారంతా 14 మందిని దత్తత తీసుకుని మరింత శిక్షణ ఇచ్చే దిశగా అడుగులు వేస్తామన్నారు.ఈరోజు మనం చేసిన ఆడుదాం ప్రతి ఏడాది జరుగుతుందన్నారు. సచివాలయ పరిధి నుంచి క్రీడలను ప్రోత్సహిస్తూ, వ్యాయమానికి సంబంధించిన వ్యాల్యూను, ఆరోగ్యానికి సంబంధించిన అంశాలను మరింతగా ముందుకు తీసుకువెళ్తామన్నారు. వీటి వల్ల మరింత ప్రోత్సాహం ఆటలకు జరగాలన్నారు. మన పిల్లలకు మరింత మంచి జరగాలని మనసారా కోరుకుంటున్నానని సీఎం అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, రాష్ట్ర ఐటీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ , రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని, రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి రోజా , ప్రభుత్వ విప్ ధర్మశ్రీ ,మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లిఖార్జున తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ సంఘాలతో సఫలంకాని చర్చలు

>> బేటీని నిర్వహించింది.ఎన్నికల సమయం దగ్గర పడుతుండటంతో పెండింగ్‌లో అన్ని సమస్యల పరిష్కారం కోసం ఏపీ ఉద్యో గ సంఘాలు ఆందోళన సన్నద్ధమయ్యాయి. ఉద్యోగులకు ఐఆర్‌పెంపు,డీఏ బకాయిలు,సరండర్ లీవ్‌తో సహా,రిటైర్ట్ ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు, ప్రభుత్వ ఉద్యోగులు రిటైర్ట్ అయిన వెంటనే బెనిపిట్స్‌పై ప్రభుత్వ ఉద్యోగులు సుదీర్ఘకాలం నుంచి ప్రభుత్వంపై డిమాండ్ చేస్తున్నారు.ఇక సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళనకు దిగుతామంటున్నారు.తమ సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన దశల వారి చేపట్టి ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిచాయి.ఇందుకు సంబంధించి ప్రత్యక్ష కార్య చరణను వెల్లడించాయి.ఈ నెల 14 నుంచి ప్రత్యక్ష ఆందోళనకు రెడీ అవుతున్నట్లు ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల ఐక్య కార్యచరణ సమితి(జెఏసీ) ప్రభుత్వానికి ఒకరకంగా అల్టిమేటమ్ జారీ చేసింది.ఈ నెల15,16తేదిల్లో భోజన విరామంలో ఆందోళనలు,17న ర్యాలీలు,20న కలెక్టరేట్లు దగ్గర ధర్నాలు చేయనున్నట్లు వెల్లడించారు.ఉద్యోగ సంఘాల నేతలు,అప్పటికి ప్రభుత్వం స్పందించకుంటే ఈ నెల27నచలో విజయవాడకు సిద్దమని ప్రకటించారు. ప్రభుత్వంతో చర్చలు మంచి వాతావరణంలో జరిగాయని ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి మీడియాకు తెలిపారు.డీఏ బకాయిలు, మధ్యంతర భృతి, అంశాలపై చర్చించామన్నారు.పీఆర్సీ బకాయిలపై గతంలో షెడ్యూల్ ఇచ్చారని తెలిపారు.ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు చర్చలంశాలపై మాట్లాడుతూ ఉద్యోగులకు ప్రభుత్వం ఎంత బకాయిపడిందో తెలిసిందన్నారు.ప్రభుత్వంతో చర్చలు మంచి వాతావరణంలో జరిగాయని ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి మీడియాకు తెలిపారు.డీఏ బకాయిలు,మధ్యంతర భృతిఅంశాలపై చర్చించామన్నారు.పీఆర్సీ బకాయిలపై గతంలో షెడ్యూల్ ఇచ్చారని తెలిపారు.ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు చర్చలంశాలపై మాట్లాడుతూ ఉద్యోగులకు ప్రభుత్వం ఎంత బకాయిపడిందో తెలిసిందన్నారు. ఏపీజేఏసీ చైర్మన్ బండి శ్రీనివాసరావు మాట్లాడుతూ జాయింట్ స్టాప్ కౌన్సిల్ కమిటీ సమావేశం ఉద్యోగులను నిరుత్సాహ పరిచిందన్నారు. ఈ నెల14న నల్ల బ్యాడ్జీలతో ఉద్యోగుల ఆందోళనచేపడ తారన్నారు. ఈ నెల 27న ఛలో విజయవాడ కార్యక్రమం జరుగుతుందన్నారు.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:13/02/24

| DAY - SINGAM SERIES Dr No:226 | DAY - KUIL SERIES Dr No:226 |
|---|---|
| 1st Prize Rs.100000/- 319517 | 1st Prize Rs.100000/- 441171 |
| 2nd Prize Rs.7000/- 70632 | 2nd Prize Rs.7000/- 45915 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01613 18635 27658 40470 42624 | 15101 37943 39449 39599 40172 |
| 55646 59663 72411 74883 93668 | 67841 73036 92816 93863 99460 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0162 2784 2927 3192 5019 5645 5655 | 0222 2648 3379 4076 4802 5473 5808 |
| 6694 8071 8542 | 7966 8481 9655 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1044 1437 3162 3310 3482 3776 4293 | 0471 1201 2455 2554 2863 3041 3113 |
| 5058 5347 9257 | 3781 5430 5846 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0039 1820 3005 5061 6273 8283 9485 | 0070 1434 2569 3896 5438 7049 9138 |
| 0222 1951 3089 5066 6304 8284 9518 | 0190 1438 2612 3967 5464 7059 9181 |
| 0331 2101 3108 5180 6343 8437 9572 | 0235 1513 2726 4039 5698 7076 9360 |
| 0365 2240 3230 5481 6467 8554 9628 | 0246 1528 2781 4086 5700 7207 9441 |
| 0535 2277 3262 5558 6772 8684 9679 | 0404 1702 2814 4129 5892 7209 9448 |
| 0566 2621 3617 5626 6904 8835 9777 | 0463 1844 2838 4434 5995 7338 9490 |
| 0753 2645 3676 5653 7152 8862 9823 | 0547 1939 3005 4510 6079 7494 9784 |
| 0761 2652 3805 5942 7154 8923 9896 | 0649 1945 3061 4568 6105 7497 9785 |
| 1090 2667 4091 5943 7485 8957 9903 | 0661 1979 3128 4625 6136 7834 9865 |
| 1373 2683 4187 5983 7682 8973 9916 | 0979 1990 3213 4938 6159 7872 9973 |
| 1426 2714 4196 6051 7686 9068 | 1121 2142 3343 4953 6328 8112 |
| 1460 2754 4270 6062 7939 9179 | 1246 2147 3383 4976 6330 8114 |
| 1536 2775 4324 6127 7994 9261 | 1248 2226 3512 5221 6383 8543 |
| 1675 2797 4656 6162 8048 9341 | 1320 2389 3561 5261 6837 8596 |
| 1726 2895 4675 6222 8206 9484 | 1414 2498 3669 5386 6964 9003 |

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:13/02/24

| DAY - ROSA SERIES Dr No:226 | DAY - DEAR SERIES Dr No:226 |
|---|---|
| 1st Prize Rs.100000/- 978686 | 1st Prize Rs.100000/- 547399 |
| 2nd Prize Rs.7000/- 08577 | 2nd Prize Rs.7000/- 89260 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01048 35480 41460 65568 70262 | 06529 13718 19597 22175 35177 |
| 71918 72144 80664 93456 96117 | 38222 48596 58398 73663 84659 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1067 1342 1689 2276 2712 3142 3251 | 0129 1313 1687 2566 2814 4445 5158 |
| 3742 6570 7024 | 5344 8133 9359 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1268 2165 3103 4813 4960 5231 5451 | 0005 0024 1870 1947 3268 5095 9228 |
| 5656 6188 8813 | 9743 9812 9866 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0074 1933 3477 4361 5441 7288 8545 | 0107 1441 3063 4715 5994 7900 9235 |
| 0393 2119 3495 4370 5543 7353 8630 | 0140 1536 3110 4733 6025 7972 9358 |
| 0450 2219 3507 4434 5547 7544 8666 | 0266 1606 3129 4791 6168 8029 9399 |
| 0574 2408 3539 4526 5640 7560 8783 | 0292 1742 3283 5004 6188 8094 9451 |
| 0603 2492 3585 4608 5686 7714 8829 | 0579 2049 3417 5035 6223 8152 9607 |
| 0653 2644 3623 4779 5691 7798 9077 | 0592 2078 3660 5242 6288 8183 9663 |
| 0734 2868 3633 4820 5869 7899 9305 | 0627 2188 3799 5307 6356 8255 9682 |
| 0951 2929 3642 4882 6337 8084 9349 | 0633 2203 4005 5598 6498 8444 9797 |
| 0963 2936 3736 4920 6340 8148 9429 | 0651 2307 4174 5606 6688 8499 9858 |
| 1041 3166 3820 5188 6431 8155 9806 | 0656 2491 4225 5619 6808 8705 9948 |
| 1137 3183 3870 5201 6496 8158 | 0719 2535 4320 5701 6840 8949 |
| 1488 3207 3883 5211 6729 8183 | 0961 2654 4322 5768 7236 8969 |
| 1735 3396 3981 5262 6991 8345 | 1033 2699 4337 5778 7321 8991 |
| 1884 3449 4017 5364 7053 8418 | 1230 2705 4401 5871 7461 9109 |
| 1900 3469 4124 5387 7256 8542 | 1238 2784 4510 5907 7766 9163 |

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:13/02/24

| DAY - THANGAM SERIES Dr No:226 | DAY - VAIRAM SERIES Dr No:85 |
|---|---|
| 1st Prize Rs.100000/- 136322 | 1st Prize Rs.50000/- 824459 |
| 2nd Prize Rs.7000/- 37396 | 2nd Prize Rs.7000/- 84849 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06411 12401 13377 33478 55084 | 04326 07522 08407 17634 50738 |
| 56698 72596 75075 80666 82901 | 61808 69833 76559 80057 94286 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0902 2753 2886 2953 3270 5864 6264 | 0769 1741 2072 3443 4038 5682 6189 |
| 6367 6483 9326 | 6931 7211 7606 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0060 1717 3109 3647 4944 7222 8093 | 0203 1107 1142 2676 7691 8749 9218 |
| 8835 9189 9248 | 9289 9378 9465 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0121 1198 2342 4591 6848 7718 9139 | 0162 1924 3053 4463 5729 6768 9024 |
| 0131 1237 2550 4719 6953 7822 9145 | 0216 1935 3105 4485 5777 6787 9104 |
| 0208 1282 2629 4752 6997 8177 9173 | 0383 2018 3344 4726 5824 6799 9225 |
| 0280 1423 2861 4880 7043 8246 9213 | 0536 2210 3369 4783 5999 7282 9338 |
| 0324 1430 3281 4923 7094 8324 9323 | 0650 2215 3397 4827 6030 7831 9339 |
| 0440 1654 3700 5105 7121 8406 9412 | 0719 2354 3603 4883 6070 7858 9698 |
| 0461 1672 3733 5116 7150 8489 9567 | 0885 2475 3659 4908 6135 7880 9756 |
| 0465 1711 3769 5333 7157 8493 9753 | 0973 2490 3749 4934 6155 7905 9795 |
| 0596 1765 3889 5480 7179 8634 9883 | 0976 2570 3794 5099 6196 7947 9942 |
| 0780 1836 3955 5640 7241 8775 9984 | 1039 2720 3940 5193 6234 7956 9996 |
| 0827 1897 3995 5731 7295 8831 | 1061 2731 4085 5268 6325 8152 |
| 0895 2056 3996 5832 7349 8915 | 1100 2909 4150 5388 6381 8265 |
| 0918 2090 4019 5846 7648 8942 | 1191 2951 4250 5580 6439 8449 |
| 0947 2158 4245 5937 7652 8965 | 1504 2966 4312 5665 6515 8525 |
| 1159 2198 4487 6078 7708 9028 | 1821 3049 4392 5717 6540 8933 |

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:13/02/24

| DAY - NALLANERAM SERIES Dr No:226 | DAY - MANI SERIES Dr No:85 |
|---|---|
| 1st Prize Rs.50000/- 233385 | 1st Prize Rs.50000/- 719386 |
| 2nd Prize Rs.7000/- 51690 | 2nd Prize Rs.7000/- 21930 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03648 06853 23061 23890 51462 | 08536 14739 18354 39617 48231 |
| 58842 61564 63612 69951 84083 | 59331 60619 74729 88944 92194 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0770 0926 3594 5069 5176 5782 6064 | 0057 0600 0755 3268 3328 3957 4797 |
| 6588 7778 8432 | 5001 6177 7663 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1194 1644 2778 3134 4295 4555 5354 | 0098 0594 1125 2504 2667 7425 7580 |
| 6918 9591 9648 | 8344 8819 9570 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0023 1874 3344 5115 6258 7823 9316 | 0127 1383 3399 4540 6025 7265 9047 |
| 0160 1940 3369 5268 6341 8037 9317 | 0142 1420 3476 4649 6231 7638 9085 |
| 0440 1990 3397 5431 6487 8059 9380 | 0233 1509 3573 4707 6283 7699 9229 |
| 0458 2007 3427 5550 6580 8113 9521 | 0294 1680 3575 4735 6365 7919 9234 |
| 0522 2437 3448 5589 6584 8141 9564 | 0596 1716 3595 4814 6386 7967 9274 |
| 0685 2464 3537 5645 6599 8154 9685 | 0632 1717 3726 4933 6523 8004 9592 |
| 0863 2622 3685 5754 6751 8249 9695 | 0729 1753 3799 5081 6529 8148 9813 |
| 1066 2767 3743 5785 6933 8498 9749 | 0774 1996 3924 5106 6657 8396 9831 |
| 1115 2794 3847 5797 7006 8545 9934 | 0863 2332 3967 5174 6690 8514 9864 |
| 1219 2907 3929 5822 7179 8625 9935 | 0899 2355 4024 5178 6734 8679 9892 |
| 1597 2925 4189 5924 7300 8776 | 0986 2361 4070 5197 6793 8702 |
| 1686 3096 4803 6108 7387 8838 | 1204 2396 4285 5285 6852 8840 |
| 1785 3211 4836 6124 7430 8888 | 1256 2760 4361 5860 6853 8890 |
| 1833 3238 4984 6194 7750 8993 | 1359 2858 4415 5942 6998 8962 |
| 1857 3323 5107 6219 7792 9221 | 1381 2984 4468 6024 7204 8987 |

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:13/02/24

| DAY - KUMARAN SERIES Dr No:226 | DAY - VISHNU SERIES Dr No:226 |
|---|---|
| 1st Prize Rs.50000/- 638540 | 1st Prize Rs.50000/- 836219 |
| 2nd Prize Rs.7000/- 53572 | 2nd Prize Rs.7000/- 53735 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 19140 24262 26608 28428 60602 | 12105 12139 14583 21758 77649 |
| 63409 69132 79379 93748 94064 | 81012 81312 83956 84799 98452 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2463 4207 5399 6182 6307 6959 7763 | 0867 1035 1155 1360 2571 3424 6534 |
| 8108 9619 9620 | 6981 9554 9748 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 3867 4381 4663 4850 4993 6043 6251 | 1694 1782 2516 3880 4325 4592 4674 |
| 8092 8889 9225 | 6765 8742 9101 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0004 1630 3452 4399 5602 6462 8498 | 0118 1764 3197 4771 6482 7687 8828 |
| 0112 1638 3453 4516 5676 6539 8695 | 0225 1811 3299 5064 6520 7947 8839 |
| 0445 1657 3477 4532 5678 6789 8750 | 0444 1843 3639 5691 6805 8027 8874 |
| 0448 2177 3486 4617 5698 6792 8827 | 0712 1977 3663 5750 6838 8161 9142 |
| 0643 2224 3490 4619 5709 6838 9033 | 0733 1990 4054 5799 6841 8298 9250 |
| 0783 2394 3506 4679 5839 6925 9400 | 0825 2002 4186 5820 6931 8389 9341 |
| 0971 2476 3537 4681 5935 6970 9573 | 0877 2290 4300 5951 6972 8395 9384 |
| 1027 2569 3709 4700 6031 7152 9709 | 1228 2363 4303 5978 7060 8414 9655 |
| 1132 2879 3726 4728 6042 7192 9765 | 1277 2398 4328 6014 7171 8478 9669 |
| 1137 2892 3837 4780 6044 7492 9942 | 1324 2467 4359 6027 7310 8514 9800 |
| 1213 3105 3838 4822 6067 7568 | 1634 2570 4384 6166 7326 8642 |
| 1304 3164 3843 5186 6072 7671 | 1656 2628 4403 6299 7424 8645 |
| 1313 3274 3896 5259 6203 7715 | 1662 2651 4469 6300 7425 8671 |
| 1447 3358 4315 5389 6211 8178 | 1711 2847 4615 6451 7442 8693 |
| 1495 3423 4396 5583 6450 8276 | 1721 2937 4638 6464 7491 8721 |

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:13/02/24

| SWARNALAXMI SERIES Dr No:226 | DAY - LION SERIES Dr No:85 |
|---|---|
| 1st Prize Rs.50000/- 169135 | 1st Prize Rs.50000/- 824817 |
| 2nd Prize Rs.7000/- 71116 | 2nd Prize Rs.7000/- 68146 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14707 25676 36962 47428 58603 | 13686 24542 35787 46803 57607 |
| 69532 71686 82627 93149 93603 | 68987 79662 81319 81994 92829 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1400 1881 2751 3363 3633 4154 7333 | 0687 1055 1757 2055 3345 3725 4100 |
| 7524 8989 9337 | 5511 7126 8405 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1059 1316 2856 5246 7058 7227 7749 | 0576 1629 3532 4102 4522 5597 5924 |
| 8137 8287 8292 | 6558 7548 9542 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0054 1190 2670 3898 5618 7254 9346 | 0162 1236 2290 3943 5619 7782 8775 |
| 0079 1212 2681 4161 5731 7325 9373 | 0228 1238 2538 4035 5628 7853 8827 |
| 0083 1714 2819 4173 5778 7484 9481 | 0371 1364 2628 4109 5702 7860 8935 |
| 0293 1745 2975 4192 5928 7494 9513 | 0431 1390 2726 4123 5907 7874 9146 |
| 0442 1820 2980 4262 5945 7812 9550 | 0669 1403 2864 4392 6040 8015 9356 |
| 0562 1848 2997 4370 5961 8007 9645 | 0703 1640 2936 4435 6276 8117 9700 |
| 0581 1931 3058 4505 5988 8053 9723 | 0867 1660 2980 4465 6348 8159 9790 |
| 0597 1945 3163 4557 6048 8381 9922 | 0956 1675 3117 4502 6387 8168 9870 |
| 0680 1951 3183 4708 6446 8604 9953 | 1000 1760 3237 4681 6436 8171 9891 |
| 0744 2305 3254 4872 6622 8621 9959 | 1001 1984 3307 5052 6547 8197 9938 |
| 0759 2311 3352 4905 6661 8690 | 1020 2089 3557 5175 6706 8259 |
| 0769 2443 3353 4972 6682 8860 | 1090 2111 3558 5252 6793 8368 |
| 0929 2506 3468 5110 6952 8916 | 1130 2176 3592 5257 6986 8398 |
| 0966 2555 3789 5165 7043 8991 | 1162 2208 3729 5424 7267 8420 |
| 1070 2665 3842 5575 7251 9211 | 1180 2218 3855 5603 7605 8458 |

# రేపు సీఎం జగన్ కర్నూలు,గుంటూరు జిల్లాల్లో పర్యటన

**విజయవాడ ఫిబ్రవరి 13 ప్రభాతవార్త ప్రతినిధి :** సీఎం శ్రీ వైఎస్ జగన్ ఈ నెల 15న కర్నూలు, గుంటూరు జిల్లాల్లో పర్యటించనున్నారు. కర్నూలులో ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చెన్న కేశవరెడ్డి మనవడి వివాహానికి హాజరుకానున్న సీఎం, గుంటూరు జిల్లా ఫిరంగిపురంలో వలంటీర్ల అభినందన సభలో పాల్గొననున్న ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్ ఉదయం 9.30 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి కర్నూలు చేరుకుంటారు, అక్కడ బళ్ళారి రోడ్‌లోనే ఫంక్షన్ హాల్‌లో ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి మనవడి వివాహానికి హాజరుకానున్న సీఎం, అనంతరం మధ్యాహ్నాం తాడేపల్లి చేరుకుంటారు. ఆ తర్వాత మధ్యాహ్నం 2.40గంటలకు తాడేపల్లి నుంచి బయలుదేరి ఫిరంగిపురంమండలం రేపూడిలో వలంటీర్ల అభినందనసభలో పాల్గొననున్న ముఖ్యమంత్రి అనంతరం తాడేపల్లి చేరుకుంటారు.

# సీఎం నివాసం ముట్టడికి ఎబివిపి యత్నం, ఉద్రిక్తత

**విజయవాడ ఫిబ్రవరి 13 ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రంలో 25వేల టీచరు పోస్టులు భర్తీ చేసే విధంగా మెగా డీఎస్సీ ప్రకటించాలంటూ ఏబీవీపీ కార్యకర్తలు మంగళవారం తాడేపల్లిలో సీఎం జగన్ నివాసాన్ని ముట్టడించే ప్రయత్నం చేసారు. వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.మినీ డీఎస్సీ వద్దు మెగా డీఎస్సీ కావాలి అనే నినాదంతో వారు ఛలో తాడేపల్లి పేరిట ఆందోళనకుదిగారు. ఈ సందర్భంగా వారు నిరుద్యోగులను సీఎం జగన్ మోసం చేశారని వారు మండిపడ్డారు. సీఎం నివాసం ముట్టడి సందర్భంగా విద్యార్థి నేతలు ఒక్కసారిగా దూసుకువచ్చారు. వారిని పోలీసులు అడ్డుకున్నారు. వారిని అక్కడ్నించి మండళగిరి పీఎస్ కు తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. పలువురు విద్యార్థి నేతలు పోలీసులకు దొరక్కుండా తప్పించుకున్నారు. దొరికిన వాళ్లను ఓ వాహనంలోకి ఎక్కించితరలించారు. ఈ క్రమంలో అక్కడ ఉద్రిక్తత నెలకొంది. ఈ ముట్టడి యత్నంలో పాల్గొన్న విద్యార్థి నేతలను అరెస్ట్ చేసి పోలీసు స్టేషన్లకు తరలించారు.తమ ఆందోళన క్రమంలో పోలీసులుదుర్మార్గంగా వ్యవహరించారని విద్యార్థి సంఘ నాయకులు ఆరోపించారు. పోలీసుల దాడిలో పలువురు విద్యార్థి నేతలకు గాయాలైనట్టు వారు వెల్లడించారు.ఇందుకు సీఎం జగన్ బాధ్యత వహించాలన్నారు.

# కృష్ణా ట్రిబ్యునల్ విధి విధానాలపై విచారణ మార్చి13కు వాయిదా

**విజయవాడ,ఫిబ్రవరి13,ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల పంపిణీ కోసం కృష్ణా ట్రిబ్యునల్-2కు విధివిధా నాలను ప్రతిపాదిస్తూ కేంద్ర ప్రభుత్వం గత అక్టోబరులో ఇచ్చిన నోటిఫికేషన్‌ను నూతన విధానాలపై సుప్రీం కోర్టులో విచారణ జరిగింది. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన ఈ నోటిఫికేషన్‌ను ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను సుప్రీంకోర్టు మార్చి 13కు వాయిదా వేసింది.దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ కేవీ విశ్వనాధన్‌లతో కూడిన ధర్మాసనం ఈఉత్తర్వులు ఇచ్చింది.ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌లో ట్రిబ్యునల్-2 నూతన విధివిధానాలను తీవ్రంగా ఆక్షేపించింది.ఈనిబంధనలు మన రాష్ట్ర ప్రయోజనాన్ని తీవ్రంగా దెబ్బతీస్తున్నాయని ఏపీ ప్రభుత్వం తన పిటిషన్‌లో స్పష్టం చేసింది.



# జెఇఇ మెయిన్స్ ఫలితాల్లో తిరుమల విద్యార్థుల జయకేతనం

## తిరుమల చైర్మన్ నున్న తిరుమలరావు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా జనవరి నెలలో నిర్వహించిన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని తిరుమల ఐఐటి అండ్‌మెడికల్ అకాడమీ విద్యార్థులు ఆల్ ఇండియా అత్యుత్తమ ఫలితాలు సాధించారని తిరుమల విద్యా సంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు తెలిపారు. ముగ్గురు విద్యార్థులు యు.సుధీర్, ఎన్.యశ్వంత్, ఎం.జివి మహేష్ 99.99 పర్సంటైల్ సాధించారని, 99.90 పర్సంటైల్ పైన 14 మంది, 99.0 పర్సంటైల్ పైన 158 మంది, 98పర్సంటైల్ పైన 282 మంది, 95 పర్సంటైల్ పైన 606 మంది, 90 పర్సంటైల్ పైన 1022 మంది సాధించారని ఆయన తెలిపారు. 950 మంది పైన విద్యార్థులు తమపర్సంటైల్ స్కోరులతో ఎన్ఐటి మరియు ఐఐఐటిలలో సీట్లు సాధించగలరని తిరుమలరావు తెలిపారు. అత్యుత్తమ స్కోర్లను సాధించిన విద్యార్థులను అకడమిక్ డైరెక్టర్ జి.సతీష్‌బాబు, ప్రిన్సిపాల్ వి.శ్రీహరిలతో కలిసి ఆయన అభినందించారు.

# సౌరవిద్యుత్‌కు భారీ ప్రోత్సాహకాలు

## పీఎం సూర్యఘర్ బిజిలివిముక్త్ పథకంప్రారంభించిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** దేశంలో సౌరవిద్యుత్‌నుప్రోత్సహించడంతోపాటు సుస్థిర ప్రగతిని సాధించేందుకుప్రధాని మోడీ మంగళవారం కొత్త పథకాన్ని ప్రారంభించారు. పిఎంసూర్యఘర్‌ముఫ్త్ బిజిలి యోజన పథకం ప్రారంబిస్తూ దీనివల్ల కోటి కుటుంబాలకు 300 యూనిట్లవరకూ మేలు జరుగుతుందని ప్రకటించారు. ఈ ప్రాజెక్టుకు సుమారు 75 వేల కోట్లు అవసరం అవుతాయని కూడా ప్రకటించారు. సుస్థిర అభివృద్ధి, ప్రజల జీవనశైలిలో సులభతర మార్పులు తెచ్చేందుకుగాను పిఎం సూర్యఘర్‌ముఫ్త్‌బిజిలి యోజన పథకం ప్రారంభిస్తున్నామని, ఈ పథకం కింద 75 వేలకోట్లు వ్యయంచేస్తున్నట్లుతెలిపారు. అంతేకాకుండా ఈపథకంద్వారా 300 యూనిట్లవరకూ ఉచిత విద్యుత్తును ప్రతినెలా కోటి కుటుంబాలకు ప్రయోజనం కలుగుతుందని అన్నారు. ఆశాజనకంగా సబ్సిడీలు కూడా ఇందుకు సంబంధించి నేరుగాప్రజల బ్యాంకు ఖాతాలకే జమ అవుతాయని, అంతేకాకుండా అత్యంత తక్కువ వడ్డీకే బానయంకురుణాలుకూడా అందుతాయని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈపథకం వల్ల ఎవ్వరికీ వ్యయభారం ఉండదని మోడీ అన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 14-02-2024, బుధవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, శుక్లపక్షం
పంచమి మ.12.10, రేవతి ఉ.10.42
వ.తె.5.38-7.09
దు.మ.12.07-12.53, ధనిష్ట కార్తె
శుభసమయం ఉ.9.30-10.10
రాహుకాలం-మ.12.00-1.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** మీ మాటకు విలువ పెరుగుతుంది. ముఖ్యమైన వ్యవహారాలలో పురోగతి సాధిస్తారు.

**వృషభం :** బంధువులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. నూతన పరిచయాలు పెరుగుతాయి.

**మిథునం :** పనులలో ఆటంకాలు ఎదురైన సన్నిహితుల సాయంతో పూర్తి చేస్తారు. దైవదర్శనం.

**కర్కాటకం :** దూర ప్రాంతాల నుండి కీలక సమాచారం అందుకొంటారు. ఉద్యోగులకు అనుకూలంగా ఉంది.

**సింహం :** ఆరోగ్యం, వాహనాల విషయాల్లో నిర్లక్ష్యం తగదు. మానసిక ప్రశాంతత పొందుతారు.

**కన్య :** ఆర్థిక పరిస్థితులు అంతంతమాత్రంగా వుంటాయి. పనుల్లో జాప్యం జరుగుతుంది.

**తుల :** బంధువులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. విద్యా, ఉద్యోగావకాశాలు పొందుతారు.

**వృశ్చికం :** నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. సోదరుల నుండి శుభవార్తలు వింటారు.

**ధనుస్సు :** దూర ప్రాంతాల నుండి అరుదైన ఆహ్వానాలు అందుతాయి. భూ, గృహ యోగాలు పొందుతారు.

**మకరం :** ఆర్థిక ప్రగతి సాధిస్తారు. మీ మాటకు పలుకుబడి పెరుగుతుంది. వాహనయోగం.

**కుంభం :** ముఖ్య నిర్ణయాలలో జీవితభాగస్వామి సలహాలు తీసుకొంటారు. వస్తు కొనుగోలు.

**మీనం :** వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. ఉద్యోగులకు, స్వల్ప స్థాన చలనం వుండును.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోం, హైదరాబాద్



# 18న రాప్తాడులో జరిగే సిద్ధం సభలో ఎన్నికల మేనిఫెస్టో విడుదల

**- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి**

**అనంతపురం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త బ్యూరో**
అనంతపురం జిల్లా రాప్తాడులో ఈనెల 18వ తేది రాయలసీమ జిల్లాల పార్టీ క్యాడర్‌తో సిద్ధం సభను భారీ ఎత్తున నిర్వహిస్తున్నామని, ఈ సభలో రాబోయే ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు, నాయకులకు అనుసరించాల్సిన వ్యూహంపై సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దిశా నిర్దేశం చేయనున్నాడని రాష్ట్ర విద్యుత్ అటవీ భూ గర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వెల్లడించారు. ఈ సభలో ఎన్నికల మేనిఫెస్టోను కూడా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించి ప్రజలకు ఏం చేయబోతున్నారు అన్నది ప్రకటిస్తారని మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో టిడిపి పతనం మొదలైందని, తెలంగాణలో ప్రస్తుతం జరుగుతున్న శాసనసభ సమావేశాలు చర్చ చూస్తే రాష్ట్రం కోసం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఏం పాటుపడ్డాడు అన్నది తేటతెల్లమవుతుంది అన్నారు. మంగళవారం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, సీఎం టూర్ కోఆర్డినేటర్ తలసిల రఘురాం, జిల్లా ఎమ్మెల్యేలు, ఇతర వైసీపీ నేతలతో కలిసి రాప్తాడు వద్ద ఆటోనగర్ ప్రాంతంలో సిద్ధం సభ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ.. రాయలసీమ జిల్లాల సిద్ధం సభ ఈ నెల 18న రాప్తాడులో నిర్వహిస్తాం. ఏర్పాట్లు దాదాపుగా పూర్తి అయ్యాయి. భారీగా పార్టీ క్యాడర్, నాయకులు ఈ కార్యక్రమంకు హాజరవుతారు. ఎమ్మెల్యేలు, సమన్వయకర్తలు, ఎంపిలు ఈ సభను విజయవంతం చేయాలని కోరుతున్నాను అని మంత్రి వెల్లడించారు. సీఎం వైఎస్.జగన్ పట్టుదలతో రాష్ట్ర అవసరాల మేరకు పని చేస్తున్నారు. రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎంత నీరు నిలబెట్టారో, సీఎం వైఎస్ జగన్ దానికి రెట్టింపు నిలబెట్టారు. టిడిపి ఏమి చేసింది అని చెప్పుకునే పరిస్థితిలో కూడా లేదు. షర్మిల టిడిపి అజెండాలో భాగంగా పని చేస్తున్నారు అని మంత్రి ఆరోపించారు. అందరూ ఏకం అవుతారని మొదటి నుంచి చెప్తున్నాం. సీఎం వైఎస్.జగన్ ఎప్పుడూ సింగిల్ గానే వస్తారు. టిడిపి నమోదు చేసిన దొంగ ఓట్ల వల్ల గతంలో మేము కొన్ని సీట్లు ఓడిపోయాం.. మేము ఎలాంటి ఓటర్ నమోదులు చేయలేదు. అధికారులను బ్లాక్‌మెయిల్ చేసే లక్షణం టిడిపి అధినేత చంద్రబాబుది అని ఆయన ఆరోపించారు. విలేకరుల సమావేశ:లో ఎమ్మెల్యేలు అనంత వెంకటరామిరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, శంకర్‌నారాయణ, గుంతకల్లు వెంకటరామిరెడ్డి, తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, అనంతపురం మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ విజయభాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సూర్యజయంతికి సప్తగిరులు సిద్ధం

- ఒకేరోజు ఏడువాహనాలపై శ్రీవారి కటాక్షం
-ప్రత్యేక దర్శనాలు రద్దు-15నుండి 17వరకు సర్వదర్శన టైమ్‌స్లాట్ రద్దు

**తిరుమల,ఫిబ్రవరి 13ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో 16వతేదీ శుక్రవారం సూర్యజయంతి(రథసప్తమి) వేడుకలు అంగరంగవైభవంగా జరగనున్నాయి. ఉదయం 5.30గంటల నుండి రాత్రి 9గంటల వరకు ఒకేరోజు ఏడువాహనాలపై ఏడుకొండలదేవుడు భక్తులకు దర్శనమివ్వనున్నాడు. ఈ సందర్భంగా



తిరుమల ఆలయంలో జరిగే అన్ని ఆర్జితసేవలు, ప్రత్యేక ప్రవేశ దర్శనాలతోబాటు సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు కూడా టిటిడి రద్దుచేసింది. దర్శన స్లాట్లను పాటించని భక్తులకు వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్‌ద్వారా అనుమతించి దర్శనం కల్పించనున్నారు. 16వతేదీ రథసప్తమి పర్వదినం ఏర్పాట్లు, భక్తులకు సౌకర్యాలు, భద్రత అంశాలపై మంగళవారం ఉదయం టిటిడి సివిఎస్ఒ నరసింహకిశోర్, తిరుపతి జిల్లా ఎస్‌పి మల్లికాగార్గ్, విజిలెన్స్,పోలీసు విభాగాల అధికారులు ఆలయం ముందు, మాఢవీధులను పరిశీలించారు. తిరుమలలో ట్రాఫిక్‌కు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని, పార్కింగ్ ప్రదేశాలకు సూచిక బోర్డులు ఏర్పాటుచేయాలని సూచించారు. భక్తులకు ఉదయం నుండిరాత్రి వరకు ఎండకు ఇబ్బందులు కలగకుండా మాఢవీధుల్లో అవసరమైన ప్రాంతాల్లో షెడ్లు ఏర్పాటు చేశారు. కూల్‌పెయింటింగ్ వేశారు. ఆకట్టుకునేలా రంగవల్లులు తీర్చిదిద్దారు. గ్యాలరీల్లో వేచివున్న భక్తులకు నిరంతరాయంగా సాంబారు అన్నం, పెరుగుఅన్నం, పులిహోర,పొంగలి అన్నప్రసాదాలు, మజ్జిగ,టీ,కాఫీ, పాలు పంపిణీచేసేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

**-ప్రత్యేక దర్శనాలు రద్దు:** 16వతేదీ శుక్రవారం కావడంతో శ్రీవేంకటేశ్వరస్వామి మూలవిరాట్టుకు అభిషేకసేవ నిర్వహించిన అనంతరం మిగిలిన అన్ని సేవలను రద్దుచేశారు. ఆ రోజు ఉదయం ప్రోటోకాల్ పరిధిలోని ప్రముఖులకు మాత్రమే బ్రేక్ దర్శనం ఉంటుంది. వృద్ధులు, దివ్యాంగులు, చంటిపిల్లల తల్లిదండ్రులకు ప్రత్యేక దర్శనాలు రద్దుచేశారు. తిరుమలకు అశేష సంఖ్యలో విచ్చేసే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని 15వతేదీ నుండి 17వరకు తిరుపతిలోని కౌంటర్లలో సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్లు జారీని నిలుపుదలచేశారు. 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనం భక్తులు నిర్ధేశించిన టైమ్‌స్లాట్లు పాటించలేని భక్తులు టోకెన్‌లేని భక్తులతో కలిపి వైకుంఠమ్ 2ద్వారా దర్శనానికి పంపుతారు. భక్తులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

**- ఉదయం నుండి రాత్రి వరకు వాహనసేవలు:** శుక్రవారం తిరుమలలో ఏడువాహనసేవలు జరుగుతాయి. ఉదయం 5.30గంటలకు తొలివాహనంగా సూర్యప్రభవాహనం మొదలై ఉదయం 8గంటల వరకు మాఢవీధుల్లో ఊరేగనుంది. ఉదయం 9గంటల నుండి 10గంటల వరకు చిన్నశేషవాహనం, ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నాం 12గంటల వరకు గరుడవాహనం, మధ్యాహ్నాం 1నుండి 2గంటల వరకు హనుమంత వాహనం, మధ్యాహ్నాం 2గంటల నుండి 3గంటల వరకు చక్రస్నాన మహోత్సవం, సాయంత్రం 4గంటల నుండి 5గంటల వరకు కల్పవృక్ష వాహనం, సాయంత్రం 6గంటల నుండి 7గంటల వరకు సర్వభూపాల వాహనం, రాత్రి 8గంటల నుండి 9గంటల వరకు చంద్రప్రభవాహనసేవలు ఆలయ మాఢవీధుల్లో స్వామివారు అధిరోహించి ఊరేగనున్నారు.

# రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీలు యధాతథం

రైల్వేకి మాత్రమే రూ.100కోట్లు పెంపు

వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ సరఫరా

**ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ గౌరవాధ్యక్షుడు జస్టిస్ నాగార్జునరెడ్డి**



**తిరుపతిరూరల్, ఫిబ్రవరి13 ప్రభాతవార్త:** రాష్ట్రంలో విద్యుత్ చార్జీలు పెంచలేదని, రైల్వేకి మినహా విద్యుత్ ఛార్జీలు యధావిధంగానే ఉంటాయని ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ గౌరవాధ్యక్షుడు జస్టిస్ సి.వి.నాగార్జునరెడ్డి వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రి సిటీ రెగ్యులేటరీ కమిషన్ 19వ రాష్ట్ర సలహా సంఘ (ఎస్ఎసి) సమావేశం మంగళవారం తిరుపతి కార్పొరేట్ కార్యాలయములో జరిగింది. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో ఎస్ఎసి గౌరవ అధ్యక్షుడు జస్టిస్ నాగా ర్జునరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని మూడు విద్యుత్ డిస్కమ్‌లకు సంబంధించి 2023-2024 వార్షిక ఆదాయ నివేదికను సమర్పించినట్లు తెలిపారు. ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరికమీషన్‌కు సండించినటారీఫ్, ఏ.పి.ట్రాన్స్‌కో,ట్రాన్స్ మిషన్ ప్రతిపాదనలను సమర్పించినట్లుతెలిపారు. జనవరి-29 నుండి ఫిబ్రవరి-01 వరకు ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరిపై బహిరంగ విచారణ చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్రం నలుమూలు నుండి అభ్యంతరానుల, సూచనలను స్వీకరించినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ 19వ రాష్ట్ర సలహా సంఘ (ఎస్ఎసి) సమావేశంలో మేనేజింగ్ డైరెక్టర్లు, ఎక్స్ అఫీషియో సభ్యులు, అధికారులుపాల్గొని,విద్యుత్‌టారీఫ్‌లపైకులంకశంగాచర్చలుజరిపినట్లు తెలిపారు. 2024-2025 వార్షిక సంవత్సరములో రైల్వేకి మాత్రమే అదనంగా రూ.100 కోట్లు రుపాయాల విద్యుత్ చార్జీలు పెంచడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రజానీకంపై విద్యుత్ భారం ఉండదని, గతంలో ఉన్నవిధంగా విద్యుత్ ఛార్జీలు ఉంటాయే తప్ప, అదనంగా ఉండవని స్పష్టం చేసారు. రాష్ట్ర రైతాంగానికి నిరంతరాయంగా 9గంటల పాటు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. ఆయా డిస్కమ్‌ల పరిధిలలో విద్యుత్ అధికారుల పర్యవేక్షణ ఉంటుందన్నారు. విద్యుత్ ఓవర్‌లోడ్ సమస్యను పరిష్కరిస్తామనితెలిపారు. చట్టబద్దంగానేవిద్యుత్ ఛార్జీలు విధించడం జరుగు తుందని, ఇతరత్రాల పేరుతో అదనంగా ఛార్జీలు వసూలు చేయబడవన్నారు. ఈ సమావేశంలో రామ్‌సింగ్, పి.వెంకటరామారెడ్డి పాల్గొన్నారు.

# మంత్రాల నెపంతో తల్లి కొడుకుల దారుణ హత్య

**గూడూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త** మంత్రాల నెపంతో ఓ యువకుడు ఇద్దరిని పట్ట పగలే నడి రోడ్డుపై దారణంగా హత్య చేసిన సంఘటన మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో మంగళవారం జరిగింది. ఈ సంఘటనలో మండలంలోని బొల్లెపెల్లి గ్రామానికి చెందిన తల్లి కొడకులు ఆలకుంట సమ్మక్క (60), ఆలకుంట సమ్మయ్య (40) అక్కడికక్కడే మృతి చెందారు. బొల్లెపెల్లి గ్రామానికి చెందిన శివరాత్రి కుమారస్వామి అనే యువకుడు ఇనుప రాడ్‌తో వీరిపై దాడి చేసి కొట్టడంతో తీవ్ర గాయాలై వారు మృతి చెందారు. సంఘటనా స్థలానికి చేరిన స్థానికులు వెంటనే కుమారస్వామిని పట్టుకొని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. తమ ఇంటి పక్కనే ఉండే సమ్మక్క కుటుంబం మంత్రాలు చేయడం వల్ల తన భార్య ఆరోగ్య పరిస్థితి బాగుండడం లేదంటూ నిందితుడు కుమారస్వామి గత కొన్ని సంవత్సరాలుగా వీరి వెంట పడుతున్నాడు. కుమారస్వామి నుండి తమకు ప్రాణహాని ఉందని ఇటీవల సమ్మక్క కుటుంబ సభ్యులు స్థానిక పోలీసులకు కూడా ఫిర్యాదు చేసారు. కాగా మంగళవారం మరో మారు గూడూరు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి వస్తున్న సమ్మక్క కుటుంబ సభ్యులను బస్టాండ్ లో రోడ్డుపైనే అడ్డగించిన కుమారస్వామి వారిపై ఇనుపరాడ్‌తో దాడి చేసాడు. ఈ ఘటనలో సమ్మక్కతో పాటు ఆమె కుమారుడు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు.

# తిరుమల సమాచారం

## భక్తులు సాఫీగా మాఢవీధుల్లోకి వచ్చేలా చూడాలి

- ఏర్పాట్లు పరిశీలించిన ఎస్‌పి మల్లికాగర్గ్



**తిరుమల,ఫిబ్రవరి 13ప్రభాతవార్తప్రతినిధి** దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి వైభవంగా జరగనున్న ఒకరోజు అర్ధబ్రహ్మోత్సవమ్ పర్వదినాన వాహనసేవలు వీక్షణకు విచ్చేసే భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలని తిరుపతి జిల్లా ఎస్‌పి మల్లికాగార్గ్ సూచించారు. భక్తులు మాఢవీధుల్లోని గ్యాలరీల్లోకి సాఫీగా చేరుకునేలా చూడాలని, ట్రాఫిక్‌కు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. పార్కింగ్ ప్రదేశాలకు సూచిక బోర్డులు ఏర్పాటుచేయాలన్నారు. మినీబ్రహ్మోత్సవమ్ పురస్కరించుకుని శుక్రవారం నాటి ఏర్పాట్లు, సౌకర్యాలపై మంగళవారం సాయంత్రం టిటిడి సివిఎస్ఒ నరసింహకిశోర్, తిరుపతి జిల్లా ఎస్‌పి మల్లికాగార్గ్, వివిఎస్ఒ నందకిశోర్, తిరుమల సిఐలు విజయకుమార్, సత్యనారాయణ, ఏవిఎస్ఒ సాయిగిరిధర్, విజిలెన్స్ సిబ్బందితో కలసి తిరుమలలో ఆలయ మాఢవీధులను పరిశీలించారు. వాహనసేవల వీక్షణకు భక్తులు గ్యాలరీల్లోకి వెళ్ళేందుకు తిరిగి వెలుపలకు వెళ్ళేందుకు మార్గాలు సుగమంగా ఉండాలన్నారు.

## ప్రజలపై వెంకన్న ఆశీస్సులుండాలి

**- మాజీ సిఎస్ సుబ్రమణ్యం**



**తిరుమల,ఫిబ్రవరి 13ప్రభాతవార్తప్రతినిధి:** దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులు తెలుగుప్రజలపై ఉండాలని మాజీ సిఎస్ ఎల్‌వి సుబ్రమణ్యం ఆకాంక్షించారు. మంగళవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఆయన తిరుమలేశుని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# కార్యకర్తలకు పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుంది :నారా భువనేశ్వరీ

మృతుల కుటుంబాలకు రూ.3 లక్షల ఆర్థిక సహాయం

**శ్రీసత్యసాయిజిల్లా, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, వారి కుటుంబాలకు పార్టీ ఎళ్ళ వేళలా అండగా ఉంటుందని నారా భువనేశ్వరీ పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరీ చేపట్టిన నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా మంగళవారం శ్రీసత్యసాయి జిల్లాలోని పుట్టపర్తి నియోజకవర్గంలో పెద్ద ఎత్తున సాగింది. ఉదయం శ్రీసత్యసాయి విమానాశ్రయం చేరుకున్న ఆమెకు తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. అటు పిమ్మట పుట్టపర్తి మండలంలోని నిడుమామిడి పంచాయతీ గాజులపల్లి గ్రామంలో అక్టోబర్ 1, 2023న చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ను తట్టుకోలేక గుండెపోటుతో మృతి చెందిన మునిమడుగు బాబాయ్య కుటుంబాన్ని పరామర్శించారు. దారి వెంబడి ఆమెకు



మహిళలు మంగళహారతులతో ఘనంగా స్వాగతం పలికారు. ఆ గ్రామానికి చేరుకున్న ఆమె ఆయన కుటుంబాన్ని పరామర్శించి బాబయ్య చిత్రపటానికినివాళులర్పించారు. అనంతరం బాబయ్య కుటుంబ సభ్యులను ఓదార్చి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. మృతుని భార్యకు రూ.3లక్షల చెక్కును అందజేశారు. అనంతరం ఓడిసి మండలంలోని గాజుకుంటపల్లి గ్రామంలో మృతి చెందిన రామచంద్ర కుటుంబానికి రూ.3 లక్షల చెక్కును అందజేసి భవిష్యత్తులో టిడిపి పార్టీ అండదండగా ఉంటుందని మృతుల కుటుంబాలకు భరోసాను ఇచ్చారు. ఆ సందర్భంగా మృతుల కుటుంబీకులు భువనేశ్వరీని చూసి భావోద్వేగానికి గురయ్యారు. తదనానంతరం కదిరికి బయలుదేరి వెళ్ళారు. అక్కడ బిసి బాలికల హాస్టల్‌లో విద్యార్థులతో కొద్దిసేపు సరదాగా ముచ్చటించారు. కదిరిలో మద్దె గళ్ళ ప్రకాష్ కుటుంబాన్ని పరామర్శించారు. చంద్రబాబును చేయని నేరానికి వైసిపి ప్రభుత్వం అన్యాయంగా 53 రోజులు జైల్లో పెట్టిన సమయంలో నాకు, నా కుటుంబానికి పార్టీ కార్యకర్తలే ధైర్యం కల్పించారని, వారి రుణం తీర్చుకోలేనిదని భువనేశ్వరీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంబడి పుట్టపర్తి నియోజకవర్గ తెదేపా ఇన్‌చార్జ్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, మాజీ మంత్రి పరిటాల సునీత, జిల్లా అధ్యక్షులు బి.కె.పార్థసారథి, మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప, మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, బండారు శ్రావణి, పాముదుర్తి సంగా సుధాకర్, పెనుకొండ సవితమ్మ, సామకోటి ఆదినారాయణ, బ్రాహ్మణపల్లి రామాంజినేయులు, పల్లపు జయచంద్రమోహన్, జనసేన నాయకులు పత్తి చంద్రశేఖర్‌లతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనా న్నరు.

# శివరాత్రికి సన్నాహాలు: ప్రారంభోత్సవాలు, సంబరాలు

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 13 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో మహాశివరాత్రి సన్నాహాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో ప్రారంభోత్సవాలు సంబరాలకు శ్రీకారం చుట్టారు. అలాగే నియోజకవర్గంలో కూడా ప్రారంభోత్సవాల సందడి చోటు చేసుకుంది. వరుసగా ప్రారంభోత్సవాలు, భూమి పూజలు, శిలాఫలకాల సందడి చోటు చేసుకుంది. ఈ నేపథ్యంలో మంగళవారం శ్రీకాళహస్తీశ్వరాలయం సారథ్యంలో పలు ప్రారంభోత్సవాలు ఏర్పాటు చేసారు. శ్రీకాళహస్తిలో కాపు సామాజిక వర్గానికి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సారథ్యంలో ప్రజల్ని ఆకట్టుకునే రీతిలో కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నారు. ఎన్నికల వేళ ముందస్తు ప్రణాళికతో అడుగులు వేస్తున్నారు.

**దేవస్థానం సారథ్యంలో ప్రారంభోత్సవాలు:** శ్రీకాళహస్తీశ్వరాలయం తరఫున మంగళవారం పలు ప్రారంభోత్సవాలు ఏర్పాటు చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న నీలకంఠేశ్వరస్వామి ఆలయ ముఖ ద్వారాన్ని కొత్తగా ఏర్పాటు చేసారు. ఇక్కడే కొత్తగా వంట శాలను ఏర్పాటు చేసారు. దానిని ప్రారంభోత్సవం చేసారు.

అలాగే ముత్యాలమ్మ ఆలయ ఆవరణలో నిరుపేదల కోసం నిర్మించిన కళ్యాణమండపాన్ని ప్రారంభోత్సవం చేసారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యుడు బబియ్యపుమధుసూధనరెడ్డి హాజరయ్యారు.

**రూ.2కోట్లతో పనులకు ప్రారంభోత్సవాలు:** చైర్మెన్ శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్‌గా బాధ్యతలు నిర్వహించిన తాను తన హయాంలో సుమారు రూ.వంద కోట్ల రూపాయల అభివృద్ధి పనులు నిర్వహించినట్లు అంజూరు తారక శ్రీనివాసులు వివరించారు. మంగళవారం భరద్వాజతీర్థానికి వెళ్ళు దారిలో కొండను తొలచి రోడ్డును వెడల్పు చేసి రూ.1.3కోట్లతో సిమెంటు రోడ్డును నిర్మించా మన్నారు. దానిని నేడు ప్రారంభోత్సవం చేసి భరద్వాజతీర్థంలోని భరద్వాజేశ్వరుని ఆలయం అలాగే గంగా సదన్ సత్రాలకు చక్కటి రోడ్డు నిర్మించామన్నారు. దానికి ముందు సుమారు రూ.3.5కోట్లతో సిమెంటు రోడ్డును నిర్మించామని వివరించారు. ముత్యాలమ్మగుడి ఆవరణలోని నిరుపేదలకు ఉపయోగపడే కళ్యాణమండపంను ఆధునీకరించామన్నారు. రూ.38 లక్షలతో ఈ పనులు చేపట్టి పూర్తి చేసామన్నారు. అలాగే నీలకంఠేశ్వరస్వామి ముఖ ద్వారం రూ.14లక్షలతో వంటశాలను రూ.14లక్షలతో నిర్మించామని దానిని నేడు ఎంఎల్‌ఏ బియ్యపు మధుసూధనరెడ్డి ప్రారంభోత్సవం చేసినట్లు అంజూరు తారక శ్రీనివాసులు వివరించారు.

**అభివృద్ధికి బ్రాండ్ జగనన్న పాలన:** ఎంఎల్‌ఏ శ్రీకాళహస్తి నియోజకవర్గ అభివృద్ధికి బ్రాండ్ జగనన్న పాలన అని ఎంఎల్‌ఏ బియ్యపు



సిమెంటు రోడ్డును ప్రారంభిస్తున్న దృశ్యం

మదుసూధనరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన దేవస్థానం ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో శాసనసభ్యుడు బియ్యపు మధు సూధనరెడ్డి మాట్లాడుతూ తాము బాధ్య తలు చేపట్టిన తరువాత దేవస్థానం సారథ్యంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. ముఖ్యంగా గిరిప్రదక్షిణకు సంబంధించిన రోడ్డును రూ.23కోట్లతో చేపట్టామన్నారు. అలాగే స్వర ణముఖి అభివృద్ధికి చర్యలుతీసుకుంటుున్నామ న్నారు. అలాగే ప్రాజెక్టు అభివృద్ధికి రూ.53కోట్లు నిధులు మంజూరు చేసామన్నారు. ఈ కార్యక్రమాలను ఆలయ ఇఓ కె.యస్. రామారావు పర్యవేక్షణలో బోర్డు సభ్యులు లక్ష్మీ, సునీత, రమాప్రభ, మహేం ద్రరెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, జయశ్యాం, మున్నా రాయల్, చింతామణి పాండు ఆలయాధికారులు ఇఇ నూకారత్నం, శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# రైల్వేలో పలువురు అధికారుల బదిలీలు

- ఆర్‌ఆర్‌బి చైర్మన్‌గా ఎన్.శ్రీనివాసరెడ్డి

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 13 ప్రభాతవార** రైల్వే శాఖలో వివిధ విభాగాలలో, వివిధ ప్రాంతాలలో పనిచేస్తున్న ఉన్నతాధికారులకు స్థాన చలనం కల్పిస్తూ రైల్వే మంత్రి శాఖ ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం అర్బన్ ట్రాన్స్ పోర్ట్, హై స్పీడ్ డైరెక్టరేట్‌లో ప్రిన్సిపాల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పని చేస్తున్న అనూద్ గౌతంను పాటియాలలో కో మోటివ్ వర్క్స్ ప్రిన్సిపల్ సిఎంఇగా బదిలీ చేశారు. అలాగే లాతూరులోని మరాఠ్వాడా రైల్వే కోచ్ ఫ్యాక్టరీలో ముఖ్య పరిపాలన అధికారిగా పని చేస్తున్న సిఎం రావున దక్షిణ మధ్య రైల్వే జోన్ ప్రిన్సిపాల్ చీఫ్ మెకానికల్ ఇంజినీర్‌గా నియమించారు. ఇక్కడ పని చేస్తున్న ఎస్‌కె జైన్‌ను నైరుతీ రైల్వే అదనపు జీఎంగా, దక్షిణ మధ్య రైల్వే జో న్‌లో మెకానికల్ క్యాడర్‌లో పని చేస్తున్న ఎ న్.సీతారాం ప్రసాద్‌ను లాతూరులోని మరాఠ్వాడా రైల్వే కోచ్ ఫ్యాక్టరీలో ముఖ్య పరిపాలన అధికారిగా నియమించారు. ప్రస్తుతం దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ కార్యదర్శిగా పని చేస్తున్న ఎన్.శ్రీనివాసరెడ్డిని సికింద్రాబాద్ రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు చైర్మన్‌గా నియమించారు. ప్రస్తుతం గుంతకల్లు రైల్వే డివిజన్‌లో చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న డాక్టర్ ప్రభావతి గజలక్ష్మిను నైరుతీ రైల్వే హుబ్లీ డివిజన్‌లో సిఎంఎస్‌గా బదిలీ చేశారు. చెన్నైలోని ఐసిఎఫ్‌లో మెకానికల్ క్యాడర్‌లో ఎస్ఎ గ్రేడ్ హోదాలో పనిచేస్తున్న దిలీప్‌కుమార్‌ను దక్షిణ మ ధ్య రైల్వే విజయవాడ డివిజన్ అదనపు డిఆర్‌ఎంగా నియమించారు. అలాగే ఈశాన్య సరిహద్దు రైల్వే జోన్‌లో పని చేస్తున్న మనోజ్‌కుమార్ సింగ్‌ను కతిహార్ అదనపు డిఆర్‌ఎంగా తూర్పు తీర రైల్వే జోన్‌లో పని చేస్తున్న హరివిందర్ సింగ్‌ను సాంబల్పూర్ అదనపు డిఆర్‌ఎంగా, సదరన్ రైల్వే పని చేస్తున్న పికె.సెల్వన్‌ను తిరుచిరాపల్లి అదనపు డిఆర్‌ఎంలుగా నియమించారు.

# అడ్డదారుల వైఎస్సార్సీకి మంచిబుద్ధినివ్వు తల్లీ

**- దొంగ ఓట్ల సంస్కృతి లేకుండా చూడాలని టిడిపి నేతల మొక్కులు**



**తిరుపతి,ఫిబ్రవరి 13ప్రభాతవార్తప్రతినిధి:** దేశచరిత్రలోనే తిరుపతినియోజకవర్గంలో వైసిపి నేతలు, రెవెన్యూ,పోలీసు అధికారులు దొంగ ఓట్లకర్మాగారంగా తయారుచేశారని టిడిపి నేతలు మండిపడ్డారు. ఇదివరకు ఎన్నడూ లేని విధంగా దొంగ ఓట్ల బాగోతంలో మొన్న ఐఎఎస్ అధికారి ,గత మున్సిపల్ కమిషనర్‌తోబాటు ఉప కమిషనర్, తాజాగా తిరుపతి జిల్లాలో ఇద్దరు సిఐలు, ఒక ఎస్ఐ,హెడ్‌కానిస్టేబుల్ సస్పెండ్ కావడం అక్రమాలకు పాల్పడినట్లు నిరూపితమైందన్నారు. వైసిపి నాయకులు అడ్డదారుల్లో నగరపాలకసంస్థ కౌన్సిల్ ఎన్నికలు, టౌన్‌బ్యాంకు ఎన్నికలు ఏకంగా తిరుపతి ఎంపి ఉప ఎన్నికల్లో దొంగ ఓట్లతోనే గెలిచారన్నారు. ఎన్నికల కమిషన్‌ను కన్నుకప్పి, ఎన్నికల అధికారులను భయపెట్టి 34వేల వరకు దొంగ ఓట్లు వేయించుకున్నారంటే ఈ పాపం వైసిపి నేతలదేనన్నారు. నిజంగా ప్రజలకు అభివృద్ధిపనులు, మంచి చేసివుంటే సంక్షేమంతో ఓట్లు వేసుకోలేనివాళ్ళు దొంగ ఓట్లతో అధికారంలో ఉన్నారన్నారు. 2024లో జరిగే ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించాలని, ఎన్నికల కమిషన్ తిరుపతిపై ప్రత్యేక దృష్టి పెట్టి, దొంగ ఓట్లకు చరమగీతం పాడాలని టిడిపి నేతలు సుగుణమ్మ, నరసింహయాదవ్, పులిగోరు మురళి, మబ్బుదేవనారాయణరెడ్డి, ఆర్‌సి మునికృష్ణ, బుల్లెట్‌రమణ, పుష్పావతి యాదవ్, సూరాసుధాకర్‌రెడ్డి, వట్టికుంట చిన్నబాబు, శ్రీధర్‌వర్మ, కృష్ణయాదవ్, దంపూరి భాస్కర్, కోడూరు బాలసుబ్రమణ్యం.

# న్యాయవ్యవస్థలో వచ్చిన సంస్కరణలు ప్రజలను ప్రయోజనకరమే

**- న్యాయ సేవాధికార సంస్థ కార్యనిర్వాహక అధ్యక్షుడు జస్టిస్ ఆకుల వెంకట శేషసాయి**

**విజయవాడ ఫిబ్రవరి 13 ప్రభాతవార్త ప్రతినిధి :** ప్రజలకు అత్యంత ప్రయోజనకరంగా న్యాయవ్యవస్థలో తీసుకుని వచ్చిన సంస్కరణలుంటున్నాయని న్యాయ సేవాధికార సంస్థ కార్య నిర్వాహక అధ్యక్షులు జస్టిస్ ఆకుల వెంకట శేషసాయి వ్యాఖ్యానించారు. న్యాయసేవాధికార వ్యవస్థ ద్వారా దీర్ఘకాలం నుంచి పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కారం అవుతున్నాయన్నారు. లోక్ అదాలత్‌లో కక్షిదారుల నడుమ పరస్పర అవగాహన, ఒప్పందం కలిగించి వివిధ కేసులను పరిష్కరించే అవకాశం ఉందన్నారు. సాధారణంగా సత్వరం పరిష్కరించదగిన అనేక కేసులు న్యాయస్థానాల్లో పెండింగ్ పడుతున్నాయన్నారు. ఇటువంటి పరిసి తుల్లో న్యాయ సేవాధికార సంస్థ ప్రయోజనాలు అందరికి తెలియాల్సి ఉందన్నారు. రాష్ట్రంలోని జిల్లా మండల న్యాయసేవాధికార సంస్థలు నిర్వహించిన కార్యక్రమాలను వివరిస్తూ ఏపీ న్యాయ సేవాధికార సంస్థ రూపొందించిన న్యూస్ లెటర్ పుస్తకాన్ని ఏపీ హైకోర్టు న్యాయమూర్తి న్యాయ సేవాధికారి సంస్థ కార్యనిర్వాహక అధ్యక్షులు జస్టిస్ ఆకుల వెంకట శేషసాయి హైకోర్టులో ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉచిత న్యాయ సహాయం అందించడం, న్యాయవిజ్ఞానం పెంచడంలో ఈ సంస్థలు మరింత కృషి చేయాలన్నారు. ఈ న్యూస్ లెటరును ముద్రణా రూపంలో తేవడం మంచి ప్రయత్నం అన్నారు. ఇందువల న్యాయసేవాధికార సంస్థలు కోర్టు కక్షిదారులకు దీర్ఘకాలిక అపరిష్కృత కేసులను పరిష్కరించడంలో ఎంత ప్రయోజనం కలుగుతుంది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ డిపార్టుమెంటు
నెం. 519/2023-24 ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన తేది: 12.02.2024
కాకినాడ జిల్లా కార్యనిర్వాహక ఇంజనీరు, పి.ఆర్.ఐ. డివిజన్ కాకినాడ శాఖలో 1 పని చేయుటకు అంచనా విలువ : రూ.26.00 లక్షలకు టెండర్లు కోరడమైనవి. టెండర్లకు సంబంధించిన పత్రములు తేది: 16.02.2024 సా.4.30గం. నుండి www.tender.apeprocurement.gov.in లో చూడవచ్చును.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, పి.ఆర్.ఐ. డివిజన్, కాకినాడ.
DIPR.No. 12962/CL/Advt/1/1/2022-23 తేది: 13.02.2024

వార్త

వాడని ఇనుము తుప్పు పడుతుంది. కదలని నీరు స్వచ్ఛతను కోల్పోతుంది. బద్ధకం మెదడును నిస్తేజం చేస్తుంది.

-దావిన్సి

# ఉమ్మడి పౌరస్మృతితో సమానావకాశాలు!

**బిజెపి ధీమా అంతా తమ పార్టీకి దరిదాపుల్లోకి కూడా కాంగ్రెస్ చేరుకోలేదు అనే భరోసాతో ఉన్నారు. అం దుకు తగినట్లుగానే ఇండియా కూటమి కూడా రోజురోజుకు బలహీన పడుతుంది. వారిలో ఐక్యత లోపించింది. వారి మధ్య ప్రజల సమస్యలపై 'కామన్ ఎజెండా'ను ఇంకా రూపొందించుకోలేదు. కీలక నేతలు యుద్ధానికి ముందే రణ క్షేత్రం నుండి తప్పుకుంటున్నారు. కాంగ్రెస్ యువనేత పర్య టన పేరుతో దూరదూరంగా తిరుగుతున్నాడు. ఇందుకు భిన్నంగా బిజెపి పాలిత రాష్ట్రాలన్నింటిలో లోక్‌సభ ఎన్ని కలలోపే ఆ చట్టాన్ని తీసుకుని వచ్చేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ చట్టాన్ని తీసుకుని వచ్చేందుకు కమల నాథులు ద్విగుణీకృత ఉత్సాహంతో ముందుకు సాగుతున్నా రు. ఉమ్మడి పౌరస్మృతి మతమపరమైనది కాదు. దేశంలో అన్ని వర్గాల ప్రజలకు సమాన అవకాశాలు, హక్కులు కల్పించటమే ఈ చట్టం ముఖ్య ఉద్దేశం.**

డా. కోలాహలం రామ్‌కిశోర్

ఏది ఏమైనా 'ఉమ్మడి పౌరస్మృతి' అనే దానిని మన దేశంలో అమలు చేయాలి అనే బిజెపి చిరకాల వాంఛ సాకారమయ్యే దిశగా వడివడిగా దాని అడుగులు పడుతు న్నాయి. బిజెపి ఎంతో కాలంగా కలలు కంటున్న ముఖ్యమైన లక్ష్యాలను గత పదేళ్లలో చాలావరకు నేర్చుకోగలిగింది. ముఖ్యంగా మొన్న అయోధ్యలో రామాలయం నిర్మాణం పూర్తికావడంతో బిజెపి మంచి జోరు మీద ఉంది. ఇప్పటికే కాశ్మీర్‌కి ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే రాజ్యాంగంలోని 370 అధికరణాన్ని మోడీ ప్రభుత్వం రద్దు చేసి ఘనవిజయం సాధించింది. ఇప్పుడు ఉత్తరాఖండ్‌లోని బిజెపి ప్రభుత్వం ఉమ్మడి పౌరసంస్కృతిని ఆమోదిస్తూ అసెంబ్లీ తీర్మానం చేసింది. ఈ 'ఉమ్మడి పౌరస్మృతి' ఆమోదించిన తొలిరాష్ట్రం గా ఉత్తరాఖండ్ చరిత్రను సృష్టించింది. ఈ చట్టం ద్వారా స్త్రీ, పురుష బేధం లేకుండా అందరూ సమానులేనని రుజువు చేయడమే ఉమ్మడి పౌరస్మృతి లక్ష్యం అని ప్రకటించింది. మానవజీవన ప్రయాణంలో కుటుంబ జీవితం ఒకప్రధాన ఘట్టం. దానిలో వివాహం, దత్తత మొదలైన పౌర జీవితాన్ని ప్రభావితం చేసి వ్యవహారాలలో ఈ'ఉమ్మడి పౌరస్మృతి' అనే చట్టం కీలకం కానున్నది. ఇప్పటికే ఈ తరహా చట్టాన్ని అమలు చేసేందుకు అస్సాం, రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు ప్రత్యేక ఆసక్తిని చూపిస్తున్నాయి. ఇవి అన్నీ బిజెపి పాలిత రాష్ట్రాలే కావటంతో పాటు కేంద్ర ప్రభుత్వం కూడా బిజెపి ఆధీనంలో ఉంది కనుక దీనిని అమలు చేయటంలో పెద్దగా ఆటంకాలు అంటూ ఏమీ ఎదురు కావు. ఈ చట్టం ప్రకారం 'సహజీవనం' సాగిస్తున్న జంటలు కూడా వెంటనే తమ బంధాన్ని రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి అనే నిబంధనను ఈ చట్టంలో చేర్చారు. ఒకవేళ ఎవరైనా అలా చేయించుకోకపోతే వారు చట్టం ప్రకారం శిక్షార్హులు అవుతారు. మూడు నెలల పాటు సహజీవనం చేసిన జంట తమ డిక్లరేషన్ తప్పక ఇవ్వాల్సిందే. లేకపోతే వారికి మూడు నెలలు జైలు శిక్షపడుతుంది. ఉత్తరాఖండ్ అసెంబ్లీ ఆమోదించిన ఈ బిల్లులో గిరిజనులకు మాత్రం మినహాయింపు ఇచ్చారు. ఈ సహజీవనం చేసుకున్నవారికి పుట్టిన పిల్లలకు, వారి సంతానానికి సమాన హక్కులు ఉంటాయి. ఈ చట్టం ద్వారా మహిళలకు రక్షణ లభిస్తుంది. ఇంతకు ముందు 'గోవా' ప్రాంతం పోర్చుగీస్ పాలనలో ఉన్నప్పుడు ఇలాంటిచట్టం అమలులో ఉండేది. ఈ చట్టం అమలైతే బాల్యవివాహాలు రద్దు అవుతాయి. ఇప్పటికే అరేబియా, ఇండోనేషియా, అదర్‌బైజాన్, జర్మనీ, జపాన్, మొదలైన దేశాల్లో కూడా ఇలాంటి చట్టం అమలులో ఉంది. ఈ చట్టం అమలులోకి వచ్చిన తర్వాత మహిళలకు పూర్తి భద్రత లభిస్తుంది. ముఖ్యంగా, సహజీవనం పేరిట జరిగే మోసాలకు పరిష్కారం లభిస్తుంది. సహజీవనం అనే భావన, ఆచరణ కూడా సంప్ర

సమాజానికి ఆమోదయోగ్యం కాదు. కానీ పాశ్చాత్య దేశాల ప్రభావంతో వివాహం కాకుండా కొంతకాలం ఇష్టపూర్వకంగా సహజీవనం చేయటం కలతలు, విభేదాలు రాగానే వెంటనే విడిపోయి, ఎవరికి వారుస్వతంత్రంగా బ్రతకటం మామూలై పోయింది. ఈ నేపథ్యంలో ఎక్కువగా నలిగిపోతున్నది మహిళలు, వారికి కలిగిన సంతానం. సమాజ పరంగా అనేక అవమానాలను వారు ఎదుర్కొంటున్నారు. ఈ కష్టకాలంలో వారికి ఏ విధమైన చట్టపరమైన రక్షణ గానీ, తమ కుటుంబ బంధు మిత్రుల నుండి ఆదరణగానీ వారికి దొరకటం లేదు. ఇలాంటి సమస్యలతో సతమతం అయ్యే మహిళలకు ఈ




చట్టం రక్షణ కవచంలా పనిచేస్తుంది. అలాగే ముస్లీం సమాజంలో ఉన్న మహిళలు 'త్రిపుల్ తలాక్'తో అనేక వివక్షతలను ఎదుర్కొంటున్నారు. అందువల్ల త్రిపుల్ తలాక్ 'చట్టం రద్దు చేయటం ద్వారా మహిళల పట్ల వివక్షత లేకుండా చేశారు. ముస్లిం సంప్రదాయంలో ఇది మతపరమైన సమస్య మాత్రమే కాదు మొత్తంగా ముస్లీం మహిళల అందరిసామాజిక సమస్య ఇంతకాలం ఈ త్రిపుల్ తలాక్ అనేది పురుషులకు మాత్రమే ప్రయోజనకరంగా ఉండేది. ఎలాంటి లింగ వివక్షత ఉండరాదు. అని ఇప్పటికే అనేక మహిళా సంక్షేమ సంఘాలు దశాబ్దాలుగా దేశ విదేశాలలో పోరాటాలుచేశారు. అందుకే ముస్లీం మహిళలకు రక్షణ కల్పించే ఉద్దేశంలోనే 'త్రిపుల్ తలాక్'ను రద్దు చేస్తున్నామని భారత ప్రధాని నరేంద్ర మోడీ పార్లమెంటులో స్పష్టం చేశారు. ఇటీవల కాలంలో ఇస్లామిక్ దేశాలలో కూడా మార్పులు చోటు చేసుకుని ఈవిధానాన్ని రద్దే చేశాయని ఆయన పార్లమెంట్లో బలంగా తెలిపారు. సమానత్వం అనేది భావనలోనే కాకుండా ఆచరణలో చూపినప్పుడే అది సార్థకమవుతుంది. భవిష్యత్తులో దేశంలో అన్నీ రాష్ట్రాల్లో కూడా ఈ చట్టం అమల్లోకి వస్తే లింగ సమానత్వం సాధించిన దేశంగా భారత్‌కుమంచి పేరు వస్తుంది. 'ఉమ్మడి పౌరస్మృతి'ని చాలా కాలం అనేక మంది అనేక కారణాలతో ఆచరణ సాధ్యం కాకుండా అడ్డుకుంటున్నారు. వారి ఉద్దేశ్యంలో 'ముస్లింల అంతర్గత మత సంప్రదాయాల్లో జోక్యం చేసుకోవడం ఎందుకు? వారి మనోభావాలను దెబ్బతీయటం ఎందుకు' అనే ధర్మసంకటంలో పడి ఇలాంటి భావాలను అడ్డుకుంటున్నారు. ఇప్పటికీ కొంతమంది అడ్డుకుంటున్నారు కూడా. దీనివల్ల మహిళలు నష్టపోతున్నారు. అనేక సమాన అవకాశాలూ, హక్కులను కోల్పోతున్నారు. మహిళలకు ఉద్యోగాల్లో, విశ్వ విద్యాలయంలో, విద్యాసంస్థల్లో ఇప్పటికే సమాన అవకాశాలు లభిస్తున్నాయి. వీటిని ఇంకా విస్తృతపరిచేందుకు 'ఉమ్మడి పౌరస్మృతి' ఎంతో ఉపయోగపడుతుంది. ఉత్తరాఖండ్‌లో 2022 అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ఉమ్మడి పౌరస్మృతిపై ప్రజలకు వాగ్దానం చేసింది. రెండోసారి అధికారంలోకి వచ్చిన వెంటనే వెంటనే ముఖ్యమంత్రి 'పుష్కర్‌సింగ్ దామి' ఈబిల్లు అమలు సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి 'రంజనా పి.దేశాయ్' నేతృత్వంలో ఒక కమిటీని నియమించారు. ఈ కమిటీ రెండేళ్లపాటు కసరత్తు చేసింది. సంబంధిత వర్గాలతో అనేకసార్లు చర్చల తర్వాత ఆ కమిటీ తన సిఫారసులను ప్రభుత్వానికి అందజేసింది. ఈ సిఫారసుల్లో కుల, మతాలలో నిమిత్తం లేకుండా మహిళలందరికీ ఒకే తరహా చట్టాలు తీసుకుని రావడంతో తమపార్టీ కేంద్రంలో మళ్లీ అధికారంలోకి వస్తే, దేశమంతటా ఇలాంటి చట్టాన్ని తీసుకువస్తామని ఎన్నికల ప్రచారంలో బిజెపి నాయకులు ప్రజలకు వాగ్దానం చేయాలని నిర్ణయించుకున్నారు. రామాలయం నిర్మాణం సాకారం కావడంతో లోక్‌సభ ఎన్నికల్లో తమకిక తిరుగులేదనే ధీమాతో బిజెపి శ్రేణులు ఉత్సాహంగా ఉన్నారు. ఉమ్మడి పౌరస్మృతిని కూడా సహకారం చేస్తామన్న వారి వాగ్దానాలను జనం నమ్మేందుకు వీలుంది. బిజెపి ధీమా అంతా తమ పార్టీకి దరిదాపుల్లోకి కూడా కాంగ్రెస్ చేరుకోలేదు అనే భరోసాతో ఉన్నారు. అందుకు తగినట్లుగానే ఇండియా కూటమి కూడా రోజురోజుకు బలహీన పడుతుంది. వారిలో ఐక్యత లోపించింది. వారి మధ్య ప్రజల సమస్యలపై 'కామన్ ఎజెండా'ను ఇంకా రూపొందించుకోలేదు. కీలక నేతలు యుద్ధానికి ముందే రణ క్షేత్రం నుండి తప్పుకుంటున్నారు. కాంగ్రెస్ యువనేత పర్యటన పేరుతో దూరదూరంగా తిరుగుతున్నాడు. ఇందుకు భిన్నంగా బిజెపి పాలిత రాష్ట్రాలన్నింటిలో లోక్‌సభ ఎన్నికలలోపే ఆ చట్టాన్ని తీసుకుని వచ్చేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ చట్టాన్ని తీసుకుని వచ్చేందుకు కమల నాథులు ద్విగుణీకృత ఉత్సాహంతో ముందుకు సాగుతున్నారు. ఉమ్మడి పౌరస్మృతి మతమపరమైనది కాదు. దేశంలో అన్ని వర్గాల ప్రజలకు సమాన అవకాశాలు, హక్కులు కల్పించటమే ఈ చట్టం ముఖ్య ఉద్దేశం. ఇతర రాష్ట్రాలు కూడా ఈ చట్టాన్ని తెచ్చేందుకు ఆసక్తి చూపుతున్నాయి. ●

# సంక్షోభంలో యువజనం

యువతే జాతి పురోగతికి మూలాధారం. నేటి బాలలు, యువకులే రేపటి దేశభవిత నిర్ణేతలు, యువజనశక్తియుక్తులే దేశాభివృద్ధికి బాటలు అంటూ ఉపన్యాసాలిస్తూ కోట్లాది రూపాయలు వారి సంక్షేమం, అభ్యుదయం కోసం వెచ్చిస్తున్నట్లు ప్రకటిస్తున్నా ఆశించిన ఫలితాలు కన్పించడం లేదు. యువజనుల్లో రోజు రోజుకు నిరుత్సాహం, పెరిగిపోతున్నది. నిరక్షరాస్యులైన యువకులే కాదు. ఉన్నత చదువులు అభ్యసించినవారు కూడా నిరాశానిస్పృహలకు లోనవుతున్నారు. పట్టణాల్లో, నగరాల్లో ఉన్న యువతీయువకుల పరిస్థితి ఇందుకు మిన హాయింపు కాకపోయినా దేశప్రగతికి పట్టుగొమ్మలైన గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువత పరిస్థితి రానురాను అత్యంత దయనీయంగా తయారవుతున్నది. చదివిన చదువులకు తగ్గట్టుగా ఉపాధి దొరక్కపోయినా జీవించేందుకు అవసరమైన కనీస సంపాదనకు సైతం నోచుకొని దుర్భర పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. డిగ్రీ, పోస్టుగ్రాడ్యుయేట్ పూర్తిచేసి గ్రామంలో రోజు వారీ వ్యవసాయ కూలీకి వెళ్లలేక ఒకవేళ పరిస్థితుల ప్రభావంతో వెళ్లినా అలవాటులేని కష్టం చేయలేక దేశంలోని కోట్లాదిమంది యువకులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. నగరాలకు చేరుకొని అర్థాకలితో జీవనం గడుపుతూ పోటీపరీక్షలకు తయారవుతూ ఉన్న కోట్లాది మంది విద్యార్థుల పరిస్థితి వర్ణనాతీతంగా ఉన్నది. పనిచేసే శక్తి ఉంది. ఉన్నంతలో కొద్దోగొప్పో మేధశక్తి ఉంది. కష్టపడి పనిచేయాలనే ఉత్సాహం ఉంది. సంఘంలో తమకు ఒక స్థానం కల్పించుకోవాలనే తపన ఉంది. అయినా ఏ ఆధారం లేక నిరుత్సాహంగా, అర్థాకలితో, అసంతృప్తితో అల్లాడిపోతున్నారు. ఏ చిన్న ఆధారం దొరికినా కష్టపడి పనిచేయడానికి వెనుకాడడం లేదు. ఇకపోతే మెడికల్, ఇంజినీరింగ్ లాంటి ప్రొఫెషనల్ కోర్సులు చేసిన మెరికల్లాంటి యువతీ యువకులు విదేశీ బాటపడుతున్నారు. లక్షలాది రూపాయల ప్రజాధనంతో చదువుకున్నామని వారికి కూడా తెలుసు. ఇక్కడ ప్రజల డబ్బుతో చదివి ఈ ప్రాంత ప్రజలకు సేవలు అందించాల్సిన యువతరం ఏదోరకంగా విదేశాలకు వెళ్లి తమ విజ్ఞానాన్ని మరింత పెంపొందించుకొని అక్కడే సేవలు అందించడానికి ఆరాటపడుతున్నారు. ఇలా విదేశాలకు వెళ్తున్నవారిలో ప్రపంచంలో భారతదేశం అగ్రస్థానంలో ఉంటే అందులో తెలుగు రాష్ట్రాలు మొదటి వరుసలో ఉన్నాయని చెప్పొచ్చు. ఇలా వీరంతా ఎందుకు వెళ్తున్నారనేది ప్రత్యేకంగా చర్చించాల్సిన అవసరం లేదు. ఒకవేళ వీరంతా ఇక్కడే సేవలు అందిస్తారనుకున్నా వారికి తగిన వసతులు, వేతనాలు చెల్లించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. మరోకపక్క నిరుద్యోగుల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారు. స్వయం ఉపాధి పథకాల కింద కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. అధునాతన ప్రపంచంలో కాలాన్ని మించిన వేగంతో శాస్త్రసాంకేతిక రంగాలు పురోగమిస్తున్నాయి. ఆధునిక మానవుడు అపూర్వమైన మేధశక్తిని సంతరించుకొని శక్తియుక్తులు ప్రతిభాసామర్థ్యాలతో విశ్వాంతరాలపై సాధిస్తున్నవిజయాల వెనుక యువశక్తిపాత్ర అత్యంత కీలకమైందని తెలియనివారు ఎవరూ లేరు. నవభారత నిర్మాణానికి ఉద్యమించి దేశకీర్తిప్రతిష్టలను ఇనుమడింపచేయవలసిన పవిత్ర బాధ్యత యువజనుల భుజస్కంధాలపై ఉందని సమాజాన్ని ముందుకు నడిపేది కొత్తమార్పులకు జాతి వికాసానికి చేతులు కలిపి దోహదం చేసేది యువజను లేనన్నది నిర్వివాదాంశం. అభివృద్ధి, సామాజిక చైతన్యం, ప్రణాళిక వ్యూహాలతో కాగితాలపై కలాలవిన్యాసంతో సిద్ధంచేవి కావని, పల్లెపల్లెల్లో, ప్రతి బస్తీలోనూ స్థితిగతులను చక్కదిద్ది ఆర్థికంగా సామాజికంగా, సంస్కృతికంగా యువజనులంతా కృషిచేస్తేనే జాతి ఉజ్వల భవిష్యత్తుకు సుసాధ్యమవుతుందని ఏనాటి నుంచో పాలకులు వక్కాణిస్తూనే ఉన్నారు. ఇలాంటి ఎన్నో ఉపన్యాసాలు వింటూనే ఉంటాం. ఆ ఉపన్యాసాలు చేస్తున్న ప్రకటనలు పరిశీలిస్తుంటే దేశంలో యువజన సంక్షేమం ఆచ్చెరువు గొలిపేలా పయనిస్తున్నది. ఇన్నికోట్ల రూపాయలు వెచ్చిస్తున్నా యువజనుల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్నామని పాలకులు ప్రకటిస్తున్నా ఇంత నిరుత్సాహం, నిరాశానిస్పృహలు యువజనుల్లో ఎందుకు కలుగుతున్నాయనే అనుమానం రాక తప్పదు. అటు గ్రామాల్లోని యువత, ఇటు నగరాల్లోని యువత కుల, మత, వర్గ, బేధాలు అన్నవి లేకుండా అందరిలోనూ ఇవి వ్యక్తమవుతున్నాయి. కాగితాల్లోనే కాక వాస్తవాల్లోకి వెళ్లితే అనేక ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగుచూస్తాయి. ఇవి పాలకులకు తెలియవని అంటే నమ్మశక్యం కాదు. అసలు యువజన సంక్షేమం కోసం చేపడుతున్న పథకాలు ఏమేరకు నిజమైన అర్హులకు అందుతున్నాయి? అందులో రాజకీయ జోక్యం, అవినీతి, ఆశ్రిత పక్షపాతం వంటివి ఎందుకు నిరోధించలేకపోతున్నారు. ఫలితంగా ఎన్నో పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరడం లేదు. డబ్బు, పలుకుబడి ఉన్నవారికే దక్కుతున్నాయనే ఆరోపణలను కొట్టివేయలేం. లబ్ధిదారుల ఎంపికలో జరుగుతున్న అవకతవకలు అన్నీఇన్నీ కావు. రాజకీయ నాయకుల సిఫారసు లేఖలు, దళారుల దక్షిణలు లేకుండా మంజూరయ్యే అవకాశాలు లేకుండాపోయాయి. ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న ఏ పథకాలైనా తీసుకోండి అందులో ఏ మేరకు అర్హులకుచేరాయో పరిశీలిస్తే విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తాయి. అటు ఉద్యోగాలు రాక, స్వయం ఉపాధి పథకాలు కళ్లముందే అనర్హులపాలవుతుంటే నిరాశా నిస్పృహలకులోనవుతూ ఆత్మహత్యలకు పాల్పడుతున్నవారు కూడా లేకపోలేదు. ఇప్పటికైనా పాలకులు కళ్లుతెరవాలి. యువజనుల్లో ఆత్మవిశ్వాసం పెంచాలి. ఇందుకు ముఖ్యంగాప్రభుత్వవైఖరిలో మార్పురావాలి. ఉద్యోగాల భర్తీకి సంబంధించి నిర్దిష్టమైన కాలపరిమితిలో పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి. యువజన సంక్షేమ కార్యక్రమాలు త్రికరణశుద్ధిగా వ్యవహరించాలి.

విజ్ఞానం సాధించువారు ధన్యులు. బంగారాన్ని సంపాదించడం కంటే విజ్ఞానం సంపాదించడం మంచిది.



రవీంద్రనాథ్ ఠాగూర్

రాపిడి లేనిదే రత్నం ప్రకాశించదు. అలాగే కష్టాలను తట్టుకోలేని మానవుడు ఏ నాటికీ పరిపూర్ణత పొందలేడు.



చార్లెస్ డీగాల్

# రసాయనిక ఎరువుల్లేని వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి

పులి రాజు

వ్యవసాయంలో విషపూరితమైన క్రిమిసంహారక మందులను అధికంగా ఉపయోగించడం వల్ల ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య సమస్యలపై తీవ్రమైన ఆరోపణలు పెరిగాయి. ప్రపంచ ఆరోగ్యసంస్థ అంచనా ప్రకారం ప్రపంచవ్యాప్తంగా పురుగుమందుల వాడకంవల్ల మూడు మిలియన్ల మంది ప్రజలను ప్రభావితం చేస్తుంది. సంవత్సరానికి 20వేల మంది మరణిస్తున్నారని అంచనా వేసింది. సంతాన ఉత్పత్తి కూడా తగ్గుతుంది. ఈ పురుగుల మందు వలన ప్రజల ఆరోగ్యం, భూమి, పర్యావరణం దెబ్బతింటున్నాయి. ప్రపంచంలో పురుగుల మందుల ఉత్పత్తుల్లో అమెరికా, జపాన్, చైనా, భారతదేశం నాలుగో స్థానంలో ఉన్నాయి. పురుగల మందుల ఉత్పత్తుల్లో భవిష్యత్తులో భారతదేశం 'ద గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్'గా తయారయ్యే అవకాశంఉంది. ప్రభుత్వం భారతదేశం ప్రతి సంవత్సరం సుమారు 54,140 మెట్రిక్ టన్నుల పెస్టిసైడ్స్‌ను ఉపయోగిస్తున్నాం. మొదటిస్థానంలో మహారాష్ట్ర 13,175 మెట్రిక్ టన్స్, రెండోస్థానంలో పంజాబ్ 11,688 మెట్రిక్ టన్నుల పురుగుల మందులను ఉపయోగిస్తున్నారు. దేశంలో పెస్టిసైడ్స్ మూలంగా ప్రతి సంవత్సరం 42వేల కోట్లరూపాయల టర్నోవర్ అవుతున్నట్లు అంచనా. వ్యవసాయ ఉత్పత్తులను పెంచి, పంటలను కాపాడే లక్ష్యంతో వ్యవసాయంలో పురుగుల మందులు కీలకపాత్ర పోషిస్తున్నాయి. భారతదేశంలో ప్రభుత్వ ఆమోదం పొందిన 318 పురుగుమందుల కంపెనీలు ఉన్నాయి. ప్రపంచంలో ఒక హెక్టార్‌కు సగటున 500 గ్రాముల పురుగుల మందులు ఉపయోగిస్తున్నారు. భారతదేశంలో ఒక హెక్టారుకు 381 గ్రాముల పురుగల మందులు వాడుతున్నాం. ప్రపంచ సగటుకంటే తక్కువ. ముఖ్యంగా కూరగాయల సాగు దాదాపు 13-14శాతం వరకు పురుగుమందులువాడతారు. మిరప, బెండకాయలో హెక్టారుకు 5.13 గ్రాముల పురుగుల మందును వాడుతున్నారు. దేశంలో రైతులు ఎక్కువగా నిరక్షరాస్యులు కావడంతో పురుగుల మందుల వాడకం దుకాణం యాజమానిపై ఆధారపడి వాడుతున్నారు. ఏ రోగానికి ఏ



మందుకొట్టాలో ఎంత మోతాదులో కొట్టాలో కూడా రైతులకు పెద్ద అవగాహనలేదు. పురుగుల బారిటనుండి పంటను రక్షించుకొని ఎక్కువ దిగుబడి రావాలని రైతులు పురుగుల మందు ఉపయోగిస్తున్నారు. విచక్షణారహిత వినియోగం పర్యావరణానికి హాని కలిగించడమే కాకుండా మానవులకు ఆరోగ్యానికికూడా హానికరం. హరిత విప్లవం ప్రారంభం అధిక దిగుబడినిచ్చే విత్తనాల అభివృద్ధి కోసం వ్యవసాయ రసాయనాల విస్తృత వినియోగం. తత్ఫలితంగా దేశం ఆహారఉత్పత్తిలో స్వయం సమృద్ధిని సాధించింది. దేశంలో 234 పురుగుమందులలో 24 రకాల పెస్టిసైడ్స్ కేన్సర్ కారకాలుగా గుర్తించబడ్డాయి. కూరగాయలు, పండ్లలో క్రిమిసంహారక మందులను నిరంతరం ఉపయోగించడం వల్ల మానవ శరీరంలో ఈ పురుగుల మందుల రసాయనాలు పేరుకుపోయి, ఫలితంగా కేన్సర్ వంటి వ్యాధులు వస్తున్నాయి. దేశంలో ప్రజలు వారి ఆహారం ద్వారా ప్రతిరోజూ 0.5మిల్లీ గ్రాముల క్రిమిసంహారకాలను తీసుకుంటున్నారని 'నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కేన్సర్ ప్రీవెన్షన్ అండ్ రీసెర్చ్ సెంటర్' వెల్లడించింది. రాజీవ్‌గాంధీ కేన్సర్ ఇన్‌స్టిట్యూట్, పరిశోధనా కేంద్రం భారతదేశంలో కేన్సర్‌కు మొదటి కారణం పొగాకు, రెండవ కారణం పురుగుల మందుల వాడకం అని ధ్రువీకరించింది. పురుగులమందులు, రసాయనిక ఎరువుల ఉపయోగంతో మెదడు, కాలేయ, చర్మం పునరుత్పత్తిని, పక్షుల జనాభా తగ్గడానికి దారితీస్తుంది. పక్షుల, జంతువుల మరణాలపై ప్రభావం చూపుతుంది. పురుగుల మందులు, రసాయనిక ఎరువులు వాడకం వల్ల భూమిలో రోజురోజుకు వానపాముల సంఖ్య తగ్గిపోవడంతో పంటల ఉత్పత్తి తగ్గుతుంది. క్రిమిసంహారకాలను, రసాయన ఎరువులను పొలాలకి ప్రయోగించినప్పుడు అది మొదట మట్టినికలుషితం చేస్తుంది. తర్వాత భూగర్భజలాలను కలుషితం చేస్తాయి. తాగే నీటిపైన ప్రభావంతో పుట్టే పిల్లలు వివిధ రకాల అంగవైకల్యంతో పుడతారు. నరాల సంబంధమైన వ్యాధులు కాలేయవ్యాధులు, కంటి సమస్యలు లాంటి అనేకరకాలైన వ్యాధులు వస్తాయి. కాబట్టి రైతులు అవసరం మేరకే పురుగుల మందులను, రసాయనిక ఎరువులను వాడాలి. పురుగుల మందులను రసాయనిక ఎరువుల ఉపయోగాన్ని దానివల్ల వచ్చే నష్టాలను రైతులకు ప్రభుత్వాలు వివరించాలి. పురుగుల మందుల, రసాయనిక ఎరువుల కంపెనీలపైన ప్రభుత్వ నియంత్రణ ఉండాలి. ●

# ప్రజావాక్కు



## ప్రతిభ చాటితే ప్రభుత్వ ఉద్యోగం

**ఎట్టకేలకు** ఎన్నికలఏడాదిలో ఎపిప్రభుత్వం డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈనోటిఫికేషన్ ద్వారా 6100 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయనున్నారు. వీటిలో 2280ఎస్జీటి, 2299స్కూల్ అసిస్టెంట్, 1264 టిజిటి, 215 పిజిటి, 42 ప్రిన్సిపల్ పోస్టులు ఉన్నాయి. మార్చి 15నుంచి 30వరకు నియామక పరీక్షలు నిర్వహించనున్నారు. బిఈడి చేసిన వారికి కూడా ఎస్జీటి పోస్టులకు అవకాశం కల్పించారు. ఎడ్యుకేషన్‌లో డిప్లమా, బ్యాచిలర్ డిగ్రీ చదివి ఏళ్ల తరబడి ప్రైవేట్ సంస్థలలో పనిచేస్తున్న వారికి ఈ నోటిఫికేషన్ ఉపయోగకరం. పదవి విరమణ వయస్సు 62ఏళ్లు కాబట్టి అభ్యర్థుల గరిష్ట వయోపరిమితి 50 ఏళ్లకు పెంచి ఉండాల్సింది. పోటీ తీవ్రంగా ఉన్నందున కష్టపడి చదివితే ప్రభుత్వ ఉద్యోగాన్ని పొంది తమ కలలను నిజం చేసుకోవచ్చు. అప్రెంటిస్ విధానాన్ని తెరపైకి తేవడం బాధాకరం.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## అదనపు విద్యార్హతలు పరిగణనలోకి తీసుకోవాలి

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం త్వరలో నియమించబోయే లెక్చరర్, గురుకుల టీచర్, ఇతర నియామకాలలో నిర్ణయించిన విద్యార్హతలతోపాటుగా డిగ్రీ, పోస్టు గ్రాడ్యుయేషన్, పిహెచ్‌డి ఉపాధ్యాయ శిక్షణ, బిఇడి, ఎపిసెట్ వంటి ఉన్నత విద్య అర్హతతోపాటుగా, నిరుద్యోగుల ఎంప్లాయిమెంట్ సీనియారిటీ, వయోపరిమితి, ఎస్సీ, ఎస్టీ, బిసి వికలాంగుల రిజర్వేషన్ విధానంలో రాష్ట్రప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలి.

-రాపాక రవీందర్, జనగాం

## ప్రశ్నార్థకంగా మహిళల భద్రత

ఈమధ్యకాలంలో కేంద్ర, రాష్ట్రవ్యాప్తంగా మహిళలపై, చిన్నారులపై జరుగుతున్న అఘాయిత్యాలు, అత్యాచారాలు ఈ ప్రజాస్వామ్యానికే మాయని మచ్చగా నిలుస్తున్నాయి. ఒకవిధంగా చెప్పాలంటే ఇటీవల కాలంలో మహిళలపై జరుగుతున్న అమానుష దుర్ఘటనలు, లైంగిక వేధింపులు చూస్తుంటే కేంద్ర, రాష్ట్రవ్యాప్తంగా మహిళల భద్రత ఇక ప్రశ్నార్థకమేనా అనే అనుమానం పెను భూతమవుతుంది. ప్రతి ఒక్కరు మహిళలపై జరుగుతున్న అమానుష అత్యాచారాలు, లైంగిక దాడులను నియంత్రించే విషయంలో తమవంతుగా భాగస్వాములై మహిళల మానప్రాణాలకు రక్షణగా నిలవాలి.

-బి.మధు, నంద్యాలజిల్లా

## సభా కాలాన్ని వృధా చేయకండి

ఇప్పుడు వేతకాల్సింది తప్పులు కాదు, చేయాల్సింది విమర్శలుకాదు. తెలంగాణ ప్రజలు ఆ సోయితో కాంగ్రెస్‌ని గెలిపించలేదు. మీరు మీకున్న ప్లానింగ్ ప్రాసెస్‌ని ముందు ఉంచండి అంతే కాని మీరు తప్పు చేశారు అంటే మీరు తప్పు చేశారు అని వాదులాడుకోవడానికి శాసనసభను వేదికగా చేసుకోవడం విచారకరం. గ్రావీటి ద్వారా కృష్ణనీళ్లు నల్గొండ మహబూబ్ నగర్‌కి ఎలా అందించొచ్చు ఆలోచించండి. తెలంగాణకు చిన్న నీటి వనరులు పుష్కలంగా ఉన్నాయి. వాటిని ఏ విధంగా వాడుకలోకి తీసుకొని రావొచ్చు ఆలోచన చేయండి. అంతేకాని వాదులాడుకోవడం వల్లవచ్చే ఉపయోగం ఏమి లేదు. ఇవ్వాలా నీటి వనరులు తెలంగాణకి అందకపోతే ఎలా వరి ఇంత విస్తృతంగా పండేదికాదు. విద్యాసాగర్ రావు గారి కృషి ఫలితంగా గోదావరి బేసిన్‌లో రావలసిన 79 శాతం వాటాను తెలంగాణ ఇవ్వాలా వాడుకుంటుంది. అదే బచావత్ ఆర్డర్ ప్రకారం 68 శాతంవాటా సాధించాలిసరే. కనీసంలో కనీసం 50 శాతం నీళ్లు అయినా సాధించాలి.

-భారత అవినాష్, హనుమకొండ

## నిరాటంకంగా కొనసాగించాలి

విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పుకు నాంది పలికే దిశగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులందరికీ ఉదయం అల్పాహారం అందించే పథకాన్ని గత ప్రభుత్వం ప్రారంభించింది. గ్రామాల్లో ఉంటున్న తల్లిదండ్రులకు పిల్లలకు ఉదయాన్నే వంటచేసి పెట్టే తీరిక ఉండదు. కావున పాఠశాలల్లో పొద్దున్నే అల్పాహారం పెట్టడం వల్ల మధ్యాహ్నం భోజనం పెట్టడం వల్ల విద్యార్థులు ఆకలి బాధ లేకుండా ఉంటారు. కనుక ఈ పథకాన్ని ఇలాగే కొనసాగించాలి.

-కె.నారాయణ రావు, నల్గొండజిల్లా

## శబ్దకాలుష్యాన్ని నివారించాలి


మనిషి జీవన విధానానికి ఆటంకం, ప్రమాదం, ప్రాణాంతకం కలిగిస్తున్న వాటిలో శబ్దకాలుష్యం చాలా తీవ్రమైనది. తట్టుకోలేనంత శబ్దధ్వని మనిషికి, పక్షులకు, జంతువులకు ప్రాణాంతకమైంది. ఒక వైపు ప్రకృతిసృష్టించే ఉరుములు, పిడుగుల శబ్దాలతోపాటు అనేక దేశాలు ప్రయోగిస్తున్న అణుబాంబులు, ఫ్యాక్టరీలో ఉత్పత్తి తయారీలో వినిపించే ఘోరమైన శబ్దాలు ఇవన్నీ కాకుండా మనిషి రోడ్డు మీద ప్రయాణించాలంటే వాహనాల సైలెన్సర్లరోద, ఎయిర్ హారన్ కొట్టకూడదనే నిబంధన ఉన్నా ఎవరూ పట్టించుకోవడం లేదు.

-జి. వేణుగోపాల్, హైదరాబాద్

# ఓట్లలూటీతో ప్రజాస్వామ్యం ఖూనీ

జె.జె.సి.పి. బాబూరావు

అతిపెద్ద ప్రజాస్వామ్యదేశంగా వర్ధిల్లుతున్న భారతదేశంలో నేడు నోట్లు, ఓట్లు, సీట్లు అనే ధోరణిలో ఎన్నికలు నిర్వహించబడుతున్న తరుణంలో నేడు ఏ ఎన్నికలు కూడా న్యాయంగా జరుగుతున్న దాఖలాలు కనిపించడం లేదు అనే విమర్శలు సర్వసాధారణంగా వెల్లువెత్తుతూనే ఉన్నాయి. సాధారణంగా ఎన్నికల్లో అభ్యర్థులు ఓట్ల కోసం ఓటర్లను అనేక విపరీత అంశాలతో ప్రభావితం చేస్తూ ప్రజాస్వామిక హననానికి పాల్పడుతున్నారు అనే విమర్శలు అనేకంగా వెలుగుచుస్తూనే ఉన్నాయి. ఎన్నికల అపహాస్య ప్రక్రియలో భాగంగా తాజాగా మరో కొత్త తరహాలో చండిగఢ్ మేయర్ ఎన్నికల అనంతరం ప్రిసైడింగ్ అధికారి బ్యాలెట్ పత్రాలను తారుమారు చేసి కెమెరాలకు అడ్డంగా దొరికిపోవడాన్ని గమనించవచ్చు. ఎన్నికల విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన ఒక ప్రిసైడింగ్ అధికారి తానే స్వయంగా బ్యాలెట్ పత్రాలను తారుమారు చేసి విరుద్ధ ఫలితాలను ప్రకటిస్తే ఇక ఆ ఎన్నికల ఫలితాలు బూటకం అని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు. చండీఘడ్ మేయర్ ఎన్నికల్లో బిజెపి నుంచి మనోజ్ సోంకర్, ప్రతిపక్షాల కూటమి అభ్యర్థిగా కుల్దీప్ సింగ్ పోటీ చేశారు. ఈ ఎన్నికలో సంఖ్యాపరంగా చూసుకుంటే ఆప్-కాంగ్రెస్ అభ్యర్థి విజయం సాధించాల్సి ఉన్ననూ అలా జరగలేదు. ఓటు వేసిన ఆప్ -కాంగ్రెస్ పార్టీలకు చెందిన ఎనిమిది మంది కౌన్సిలర్ల బ్యాలెట్ పత్రాలను ప్రిసైడింగ్ అధికారి తారుమారు చేసి వాటిని చెల్లవని ప్రకటించి తద్వారా ప్రత్యర్థి పార్టీ అయిన బిజెపి పార్టీ అభ్యర్థి విజయం సాధించినట్లుగా ప్రకటించడం వివాదానికి దారితీసిన విషయాన్ని స్పష్టంగా గమనించవచ్చు. మొత్తం 36 మంది సభ్యులు గల చండీగఢ్ కార్పొరేషన్ కౌన్సిల్‌కి ఎన్నికలు జరగగా చండీగఢ్ మేయర్ ఎన్నికల లెక్కింపు జరిపిన రిటర్నింగ్ ఆఫీసర్ ఆప్-కాంగ్రెస్ కూటమి 20 ఓట్లు సాధించగా వాటిలో 8 ఓట్లు అస్పష్టంగా ఉన్నాయి అని పేర్కొని దరిమిలా ఆ ఓట్లు చెల్లవు అని ప్రకటించి అప్రజాస్వామికంగా వ్యవహరించిన తీరు ఏమాత్రం సహేతుకం కాదు. తత్ఫలితంగా ఆ బలాబలాలు తారుమారు కావడం అప్రజాస్వామ్యానికి నిదర్శనంగా నిలుస్తుంది. అంతిమంగా అలా చెల్లిన ఓట్లలో ఆప్ అభ్యర్థికి 12, బిజెపి అభ్యర్థికి 16 ఓట్లు వచ్చాయి అని నిర్ధారించి 16 ఓట్లతో బిజెపి



అభ్యర్థి మనోజ్ సోంకర్ గెలిచినట్లుగా రిటర్నింగ్ అధికారి ప్రకటించడం వివాదానికి ఆజ్యం పోసింది. ఓట్ల లెక్కింపు సజావుగా జరిగి ఉంటే కాంగ్రెస్ పార్టీ మద్దతు కలిగిన ఆప్ అభ్యర్థి సునాయసంగా గెలిచి ఉండేవారు. కాని ఫలితాలు తారుమారు అయ్యాయి. ఎన్నికల ఓట్ల లెక్కింపు తీరును సవాల్ చేస్తూ ఆప్ కౌన్సిల్ కుల్దీప్ ఎన్నికపై స్టే ఇవ్వాలని ముందుగా హైకోర్టును ఆశ్రయించగా హైకోర్టు నిరాకరించడంతో ఆయన సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయడం గమనార్హం. ఈ పిటిషన్‌పై సిజెఐ, జస్టిస్ చంద్రచూడ్, జస్టిస్ పార్థీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం విచారణ జరిపి మేయర్ ఎన్నికలను నిర్వహించిన రిటర్నింగ్ అధికారి పనితీరును తప్పుపడుతూ అంతిమంగా ప్రజాస్వామ్యం ఖూనీ అయినది' అని ఘాటు వ్యాఖ్యలు చేయడాన్ని ప్రత్యేకంగా గమనించవచ్చు. రిటర్నింగ్ అధికారి వ్యవహరించాల్సిన తీరు ఇదేనా? ఎన్నికలను నిర్వహించాల్సిన తీరు ఇలాగేనా? అని ఆ రిటర్నింగ్ అధికారిపై సుప్రీంకోర్టు ధర్మాసనం తీవ్రస్థాయిలో ఘాటు వ్యాఖ్యలు చేయడాన్ని ప్రజలు, ప్రజాస్వామికవాదులు స్వాగతించడాన్ని ప్రత్యేకంగా గమనించవచ్చు. బ్యాలట్ పత్రం మీద ఓటరు వేసిన గుర్తును స్వయంగా రిటర్నింగ్ అధికారి చేతితో చెరిపేసి ఫలితాన్ని తారుమారు చేసిన దృశ్యాన్ని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం వీడియోలో చూసి తీవ్ర అసహనాన్ని వ్యక్తీకరించడాన్ని గమనించవచ్చు. ఓట్లను చెరిపేయడానికి వీలులేని విధంగా బ్యాలట్ పేపర్‌లను రూపొందించే విధంగా ఎన్నికల కమిషన్ తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని ఈ ఘటన సూచిస్తుంది అని నిస్సందేహంగా చెప్పవచ్చు. ఎన్నికల నిర్వహణ, కౌంటింగ్ సమయంలో ప్రిసైడింగ్ అధికారి వ్యవహరించిన తీరును ధర్మాసనం తీవ్రంగా తప్పుపట్టడాన్ని చాలా స్పష్టంగా గమనించవచ్చు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారు. ఇది ప్రజాస్వామ్యం హత్యే. ఆయనపై విచారణ జరపాలి అని సుప్రీంకోర్టు ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేయడాన్ని ప్రజలు ప్రజాస్వామికవాదులు హర్షించడం ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. బ్యాలెట్ పేపర్లు, వీడియోలతో సహా ఈ ఎన్నికకు సంబంధించిన అన్ని రికార్డులనూ భద్రపర్చాలని, వాటన్నింటినీ పంజాబ్, హర్యానా హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌కు అందచేయాలి అని ధర్మాసనం ఆదేశించడాన్ని ప్రత్యేకంగా గమనించవచ్చు. ఏదిఏమైనా ఎన్నికల కమిషన్ ఇలాంటి ప్రజాస్వామ్యహత్యా ఘటనలు పునరావృతం కాకుండా కఠిన మార్గదర్శకాలు అమలు పరుస్తూ సజావుగా ఎన్నికలప్రక్రియని నిర్వహించే దిశగా ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# పాక్‌లో నవాజ్ పార్టీ.. పిపిపి సంకీర్ణ సర్కార్
## ప్రధానిగా తెరపైకి బెనజీర్ భుట్టో తనయుడు



**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 13:** ఇటీవల జరిగిన పాకిస్తాన్ సార్వత్రిక ఎన్నికల్లో ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ దక్కలేదు. మొత్తం 265 స్థానాలకు జరిగిన ఎన్నికల్లో మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ సారథ్యంలోని పాకిస్తాన్ తెహ్రీక్ ఇ ఇన్సాఫ్ పార్టీ నుంచి పోటీ చేసిన స్వతంత్రులు 101 చోట్ల విజయం సాధించారు. తర్వాత నవాజ్ షరీఫ్ పార్టీ పాకిస్థాన్ ముస్లిం లీగ్ ఎన్ 75 చోట్ల, పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ 54 సీట్లలో గెలుపొందాయి. ఎవరికీ పూర్తిస్థాయి సంఖ్యాబలం లేకపోవడంతో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు ప్రయత్నాలు ఊపందుకున్నాయి. సైన్యం ఆశీస్సులు పుష్కలంగా ఉన్న నవాజ్ షరీఫ్ పాకిస్తాన్ పగ్గాలు చేపట్టేందుకు దాదాపు రంగం సిద్ధమైంది. షరీఫ్ నేతృత్వంలోని పిఎంఎల్ఎన్, బిలావల్ భుట్టో జర్దారీ నాయకత్వంలోని పిపిపిలు సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటుకు సూత్రప్రాయంగా అంగీకరించాయి. అయితే, అధికార పంపకంపై కొన్ని కీలక ప్రతిపాదనలు ముందు కొచ్చినట్లు సమాచారం. తమ అధ్యక్షుడు బిలావల్ భుట్టో జర్దారీకి ప్రధాని పదవి కావాలని పిపిపి గట్టిగా పట్టుబడినట్లు తెలుస్తోంది. దీంతో ప్రధాని పదవిని పిఎంఎల్ ఎన్ మూడేళ్లు, పిపిపి రెండేళ్లు పంచుకోవాలన్న ప్రతిపాదనపైనా కసరత్తు జరుగుతోందని బిలావల్ వర్గాలు చెబుతున్నాయి. అలాగే, ప్రావిన్సుల్లోనూ ఈ రెండు పార్టీల సంకీర్ణ ప్రభుత్వాలను ఏర్పాటు చేయడానికి చర్చలు జరుగుతున్నాయి. అక్కడ కూడా ముఖ్యమంత్రి పదవి కూడా ఫిఫ్టీ ఫిఫ్టీ విధానానికి పట్టుబడుతున్నారు. గతంలో 2013 ఎన్నికలప్పుడు బలూచిస్థాన్ ప్రావిన్సుల్లో పిఎంఎల్ఎన్, నేషనల్ పార్టీలు సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటుచేయగా సిఎం పదవిని చెరో రెండున్నరేళ్లు దక్కింది.

# కర్ణాటకలో మారనున్న సమీకరణాలు
# ఎన్నికల బరిలోకి రాజ్‌కుమార్ ఫ్యామిలీ!



**బెంగళూరు, ఫిబ్రవరి 13:** మాజీ ముఖ్యమంత్రి కుటుంబంలోని ముగ్గురి మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో శివమొగ్గ లోక్‌సభ నియోజకవర్గం సీటు పంపిణీ విషయంలో ఏ విషయం కొలిక్కిరాలేదు. మాజీ ముఖ్యమంత్రి బంగారప్ప కుమార్తె, కన్నడ కంఠీరవుడు డాక్టర్ రాజ్‌కుమార్ ఇంటి పెద్ద కోడలు. హ్యాట్రిక్ హీరో డాక్టర్ శివరాజ్‌కుమార్ భార్య గీతా శివరాజ్‌కుమార్ ఈసారి ఎలాగైనా లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసి గెలవాలనే పట్టుదలతో ఉన్నారని వెలుగు చూసింది. కర్ణాటకలోని 28 లోక్‌సభ నియోజకవర్గాల్లో అత్యధిక స్థానాలను కైవసం చేసుకోవాలని కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్లాన్ చేసింది. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో చేసిన తప్పుతో అధికారానికి దూరం అయిన బిజెపి ఎలాగైనా లోక్‌సభ ఎన్నికల్లో మళ్లీ పుంజుకోవాలని ప్రయత్నాలు చేస్తోంది. శివమొగ్గతో పాటు చాలా నియోజవర్గాల్లో ఇన్‌చార్జి మంత్రులు పోటీకి దిగే అవకాశం ఉందని కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు నాయకులు చెబుతున్నారు. శివమొగ్గ నుంచి కర్ణాటక మాజీ సిఎం బంగారప్ప కుమారుడు, ప్రస్తుత మంత్రి మధు బంగారప్ప బరిలోకి దిగుతారని వెలుగు చూడటం ఉత్కంఠగా మారింది. మరోవైపు మంత్రి మధు బంగారప్ప సోదరి, హ్యాట్రిక్ హీరో శివకుమార్ భార్య గీతా శివకుమార్ కూడా శివమొగలో పోటీ చేయడానికి ప్రయత్నిస్తున్నారని మీడియాలో ప్రచారం సాగుతోంది. శివమొగ్గ సీటు గీతా శివరాజ్ కుమార్‌కు ఇచ్చి ఉత్తర కన్నడ లోక్‌సభ నియోజకవర్గం నుంచి ఆమె సోదరుడు కుమార్ బంగారప్ప లేదా ఆర్ దేశ్ పాండేకి ఇవ్వాలని సిద్ధరామయ్య, డికెశివకుమార్ ఆలోచిస్తున్నారని తెలిసింది. కుమార్ బంగారప్ప శివమొగ్గ లోక్‌సభ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తారని జోరుగా ప్రచారం జరుగుతోంది. కుమార్ బంగారప్పను రంగంలోకి దించి ఈడిగ కులం ఓట్లు రాబట్టి బిజెపికి మాస్టర్ స్ట్రోక్ ఇచ్చేందుకు కాంగ్రెస్ సిద్ధమైందని తెలిసింది. మరోవైపు ఉత్తర కన్నడలో గీతా శివరాజ్‌కుమార్, శివమొగ్గలో కుమార్ బంగారప్ప పోటీ చేస్తారని ప్రచారం జరుగుతోంది. కుటుంబ కలహాలు సద్దుమణిగేలా సిఎం సిద్ధరామయ్య, డికె శివకుమార్ బంగారప్ప ఫ్యామిలీ విషయంలో చర్చలు జరుపుతారని తెలిసింది. ఇదే విషయం ఆలోచించి దక్షిణ కన్నడ లోక్‌సభ ఎన్నికల ఇన్‌ఛార్జ్ మంత్రిగా మధు బంగప్పను నియమించినట్లు సమాచారం. ఉత్తర కన్నడ, దక్షిణ కన్నడ ఎన్నికల ప్రచారంలో మధుబంగప్ప చురుకుగా పాల్గొంటున్నారు. శివమొగ్గలో కుమార్ బంగారప్పను తీసుకురావాలని కాంగ్రెస్ హైకమాండ్ మాస్టర్‌ప్లాన్ వేసింది. గతంలో కుమార్ బంగారప్ప కాంగ్రెస్‌లో చేరేందుకు మొగ్గు చూపారు. అదే సమయంలో కుమార్ బంగారప్ప కాంగ్రెస్‌లో చేరడానికి ఆయన సొంత సోదరుడు, ప్రస్తుత మంత్రి మధుబంగప్ప అడ్డు పడుతున్నారని, అందుకే సిద్ధరామయ్య సందిగ్ధంలో పడ్డారని ప్రచారం జరిగింది.



# సినీనటి జయప్రదను వెంటనే అరెస్ట్ చేయండి
## ప్రజాప్రతినిధుల కోర్టు ఆదేశాలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి13:** సినీనటి, మాజీ ఎంపి జయప్రదను సమస్యలు చుట్టుముట్టాయి. ఆమెను వెంటనే అరెస్ట్ చేయాలని ప్రజాప్రతినిధుల కోర్టు పోలీసులను ఆదేశించింది. వివరాల్లోకి వెళ్తే 2019 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి ఎంపి అభ్యర్థిగా యూపిలోని రాంపూర్ నుంచి జయప్రద పోటీ చేశారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారంటూ ఆ సమయంలో ఆమెపై అక్కడ కేసులు నమోదయ్యాయి. ఈ కేసులకు సంబంధించిన విచారణ ప్రజాప్రతినిధుల కోర్టులో జరిగింది. అయితే కోర్టుకు హాజరు కావాలంటూ ఎన్నిసార్లు నోటీసులు జారీ చేసినా ఆమె స్పందించలేదు. దీంతో గతంలో ఒకసారి ఆమెకు నాన్‌బెయిలబుల్ వారెంట్‌ను జారీ చేయాలని కోర్టు ఆదేశించింది. ఇప్పటి వరకు ఏడు సార్లు వారెంట్ జారీ చేసిన పోలీసులు ఆమెను అరెస్ట్ చేయలేదని ప్రభుత్వ న్యాయవాది వాదించారు. ఈ క్రమంలోనే ఆమెను వెంటనే అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచాలని రాంపూర్ ఎస్పీని కోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను ఫిబ్రవరి 27కి వాయిదా వేసింది.

# కోటాలో మరో విద్యార్థి బలన్మరణం..



## యేడాదిలో నాలుగో ఘటన

**కోటా, ఫిబ్రవరి 13:** రాజస్థాన్‌లోని కోటాలో విద్యార్థుల వరుస ఆత్మహత్యలు కలవరపెడుతున్నాయి. ఐఐటి జెఇఇకి సిద్ధమవుతోన్న మరో విద్యార్థి బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఆత్మహత్యల కట్టడికి చర్యలు చేపడుతున్నప్పటికీ, ఈ యేడాదిలో ఇది నాలుగో మరణం కావడం ఆందోళన కలిగిస్తోంది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, ఝూర్ఖండ్‌కు చెందిన శుభ్ చౌధరీ, గత రెండేళ్లుగా ఐఐటి జెఇఇకి సిద్ధమవుతున్నాడు. సోమవారం జెఇఇ మెయిన్ ఫలితాలు వెల్లడయ్యాయి. ఈ పరీక్షలో తన అంచనాకు తగ్గట్టుగా మార్కులు సాధించలేక పోయాడు. ఫలితాలు చూసుకున్న తర్వాత గదికి వచ్చేశాడు. మంగళవారం ఉదయం సీలింగ్‌కు ఉరేసుకుని వేలాడుతున్న అతడి మృతదేహాన్ని గుర్తించారు. పోలీసులు శుభ్ కుటుంబానికి సమాచారం ఇచ్చారు. శవపరీక్ష తర్వాత పూర్తి వివరాలు తెలుస్తాయని వెల్లడించారు. వివిధ పోటీపరీక్షల కోచింగ్ సెంటర్లకు ప్రసిద్ధి చెందిన 'కోటా'లో ఇతర రాష్ట్రాల నుంచి ఎంతో మంది విద్యార్థులు వచ్చి శిక్షణ పొందుతారు. ఒత్తిడితోనే ఇలా బలవన్మరణానికి పాల్పడుతున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. ఈఆత్మహత్యలు తగ్గించేందుకు రాజస్థాన్ ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటోంది. కోటాలోని విద్యార్థుల కోసం హెల్ప్‌లైన్ నంబర్లు అందుబాటులో ఉంచింది.

# లోక్‌సభలో ఐదేళ్లలో ఒక్కసారి కూడా మాట్లాడని 9మంది ఎంపిలు
## వారిలో ఆరుగురు బిజెపి సభ్యులే!



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** మరికొన్ని రోజుల్లో దేశంలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. ఇటీవలే పార్లమెంట్ సమావేశాలు ముగియగా.. కేంద్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. దీంతో ఈ ఐదేళ్ల కాలానికి లోక్‌సభ సమావేశాలు ముగిశాయి. 17వ లోక్‌సభ చివరిగా మొన్నటికే వాయిదా పడింది. ఈ క్రమంలోనే లోక్‌సభ సెక్రటేరియట్ కొన్ని ఆసక్తికర అంశాలను వెల్లడించింది. ఈ 17వ లోక్‌సభకు ఎన్నికైన వారిలో 9 మంది ఎంపిలు. ఈ ఐదేళ్ల కాలంలో ఒక్కసారి కూడా సభలో మాట్లాడలేదని పేర్కొంది. ఆ 9 మంది ఎంపిలు ఎలాంటి చర్చలో పాల్గొనలేదని తెలిపింది. 17వ లోక్‌సభ సమావేశాలు ఈ నెల 10న నిరవధికంగా వాయిదా పడ్డాయి. అంటే మళ్లీ లోక్‌సభకు ఎన్నికలు జరిగి కొత్త ఎంపిలు ఎన్నిక అయిన తర్వాత 18వ లోక్‌సభ కొలువుదీరనుంది. ఎన్నికలకు కొన్ని రోజుల సమయం ఉన్నా.. పార్లమెంట్ సమావేశాలు మాత్రం ముగిశాయి. అయితే గత ఐదేళ్ల కాలంలో లోక్‌సభలో 9 మంది ఎంపిలు ఒక్కసారి కూడా నోరు విప్పలేదని తాజాగా లోక్‌సభ సచివాలయం తెలిపింది. ఇక ఆ తొమ్మిది మంది ఎంపిల్లో బాలీవుడ్ స్టార్లు సన్నీ డియోల్, శత్రుఘ్నసిన్హా ఉన్నారు. సన్నీడి యోల్ తొలిసారిగా గురుదాస్‌పూర్ నుంచి ఎన్నికయ్యారు. అయితే గత ఐదేళ్లలో సన్నీడియోల్ కొన్ని సందర్భాల్లో లిఖితపూర్వక సమాధానాలు ఇవ్వగా.. ఇక శత్రుఘ్నసిన్హా మాత్రం ఆ మాత్రం కూడా చేయలేదని లోక్‌సభ సెక్రటేరియట్ వెల్లడించింది.

2019లో 17వ లోక్‌సభ కొలువుదీరగా.. తొలి సమావేశాలు జూన్ 17న ప్రారంభమయ్యాయి. లోక్‌సభలో ఉన్న మొత్తం 543 ఎంపిలలో ఈ 5 యేళ్ల కాలంలో ఎటువంటి చర్చలో పాల్గొనని వారి సంఖ్య 9మంది కాగా.. అందులో ఆరుగురు ఎంపిలు బిజెపికి చెందినవారే కావడం గమనార్హం. మిగిలిన వారిలో ఇద్దరు తృణమూల్ కాంగ్రెస్, మరొకరు బిఎస్పీ ఎంపి ఉన్నారు. తృణమూల్ కాంగ్రెస్‌పార్టీ నుంచి శత్రుఘ్న సిన్హాతోపాటు దిబ్యేందు అధికారి.. బిఎస్పీ నుంచి ఎంపి అతుల్‌కుమార్ సింగ్ లోక్‌సభ ఐదేళ్ల కాలంలో మాట్లాడలేదు. ఇక బిజెపి నుంచి సన్నీడియోల్‌పాటు రమేశ్ చందప్ప జిగజినాడి, బిఎన్ బచేగౌడ, ప్రధాన్ బారువా, అనంత్ కుమార్ హెగ్డే, వి శ్రీనివాస్ ప్రసాద్ ఉన్నారు.

2022 ఏప్రిల్ 16వ తేదీన జరిగిన లోక్‌సభ ఉపఎన్నికల్లో టిఎంసి తరఫున పోటీ చేసిన శత్రుఘ్నసిన్హా విజయం సాధించి లోక్‌సభలో అడుగుపెట్టారు. లోక్‌సభలో జరిగేప్రశ్నో త్తరాలు, జీరో అవర్‌లో సన్నీడియోల్ ఒక్కసారి కూడా పాల్గొనకపోవడం గమనార్హం. అయితే సభలో మాట్లాడాలని స్పీకర్ ఓంబిర్లా రెండుసార్లు సన్నీ డియోల్‌ను కోరినా ఆయన నోరు విప్పలేదని తెలుస్తోంది.



# బిజెపిలో చేరిన అశోక్ చవాన్..

**ముంబై, ఫిబ్రవరి 13:** సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మహారాష్ట్రలో సీనియర్ నేతలు కాంగ్రెస్ పార్టీని వీడుతున్నారు. ఇటీవల హస్తం పార్టీలో ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసిన మాజీ ముఖ్యమంత్రి అశోక్ చవాన్ బిజెపిలో చేరారు. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా ప్రకటించారు. రాజ్యసభ ఎన్నికలకు బుధవారం నామినేషన్ వేయనున్నారు. చవాన్ విలేకరులతో మాట్లాడుతూ, ఈ రోజు నా జీవితంలో కొత్త రాజకీయ ప్రయాణానికి నాంది. బిజెపిలో చేరడం నా స్వతంత్ర నిర్ణయం అని అన్నారు. చవాన్ 2014-2019లో రాష్ట్ర కాంగ్రెస్ చీఫ్‌గా బాధ్యతలు నిర్వహించారు. అభ్యర్థుల ఎంపిక విషయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నానా పటోలేతో ఉన్న విభేదాలే ఆయన రాజీనామాకు దారితీసి ఉండొచ్చని వార్తలు వచ్చాయి. కాగా కొద్దికాలంగా మహారాష్ట్రలోని కాంగ్రెస్ నాయకులు ఆ పార్టీకి గుడ్‌బై చెబుతున్నారు. సీనియర్ నాయకుడు, కేంద్ర మాజీ మంత్రి మిలింద్ దేవ్‌రా ఇటీవల కాంగ్రెస్‌కు వీడ్కోలు పలికి ఏక్‌నాథ్ శిందే శివసేలో చేరారు. ఆ తర్వాత 48యేళ్లుగా పార్టీలో ఉన్న బాబా సిద్ధిక్ కాంగ్రెస్ నుంచి అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్‌సిపిలో చేరిన విషయం విదితమే. బిజెపి ముంబయి కార్యాలయంలో పార్టీ అధినేతలు, డిప్యూటిసిఎం దేవేంద్ర ఫడ్నవిస్‌ల సమక్షంలో పార్టీ సభ్యత్వం స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇకనేటినుంచి తాను తన జీవితంలో కొత్తకెరీర్‌ను ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ పార్టీని విమర్శించడం కానీ, పార్టీపరంగా ఎవ్వరినీ విమర్శించని అశోక్‌చవాన్ హుందాగా వ్యవహరించారు. అయితే బిజెపి ఆయనకు రాజ్యసభ సభ్యత్వం హామీ ఇవ్వడం వల్లనే ఆయన పార్టీకి రాజీనామాచేసి బిజెపిలో చేరినట్లు కాంగ్రెస్ వర్గాలు ఆరోపిస్తున్నాయి.

# ఎన్నికల కమిషనర్ల నియామక చట్టంపై స్టేకు సుప్రీం నిరాకరణ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** కేంద్ర ఎన్నికల సంఘంలో కమిషనర్లు, ముఖ్య ఎన్నికల కమిషనర్ నియామకాలకు సంబంధించి కేంద్రంతెచ్చినచట్టంపై స్టే విధించేందుకు సుప్రీం బెంచ్ నిరాకరించింది. ఇదే అంశంపై దాఖలయిన ఈ కేసును పెండింగ్ కేసుల జాబితాలో ఉంచాలని సూచించింది. ఈ పిటిషన్లన్నింటినీ ఏప్రిల్‌నెలలోనే విచారణ చేస్తామని, సార్వత్రిక ఎన్నికలకు ముందు మాత్రమే వీలువుతుందని కోర్టు సూచించింది. అయితే ఇందుకు సంబంధించి వివరణ ఇవ్వాలని కేంద్రానికి సుప్రీం నోటీసులు జారీచేసింది. ప్రజాస్వామ్య సంస్కరణల సంఘం ఇందుకు సంబంధించి ఒక కొత్తపిటిషన్‌ను దాఖలుచేసింది. ఈకేసును ఎడిఆర్ తరపున వాదిస్తున్న ప్రశాంత్ భూషణ్ ఈపిటిషన్‌పై వాదనలు వినిపిస్తూ చట్టాన్ని రద్దుచేయాల్సిన అవసరం ఉందని, ఎందుకంటే ఎన్నికల కమిషనర్లలో ఒకరయిన అనూప్‌చంద్రపాండే బుధవారం రిటైర్ అవుతున్నారని చెప్పారు. ఇక కొత్తచట్టం ప్రకారం చూస్తే ముగ్గురుసభ్యుల కమిటీ సిఫారసుతోనే నియామకాలుజరుగుతాయని ఉందని చెప్పారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని మినహాయించి ఈసారి ప్రధానినరేంద్రమోడీ, కేంద్ర మంత్రివర్గంనుంచి ఒకరు అని ఉన్నారు. మూడో వ్యక్తిగా చీఫ్‌జస్టిస్‌ను ఈసారి కమిటీలో చేర్చకపోవడం ఏమిటని అన్నారు. సుప్రీంబెంచ్‌పై ఇద్దరు న్యాయమూర్తులు జస్టిస్ సంజీవ్‌ఖన్నా, జస్టిస్ దీపాంకర్ గుప్తాలుమాట్లాడుతూ రాజ్యాంగ విలువలపై చర్చలు అనవసరం అన్నారు. మేం తాత్కాలిక ఊరటను ఇవ్వలేమని, రాజ్యాంగ విలువలు, కాలపరిమితికి సంబంధించి ఎప్పుడూ అనవసరంగా భావించకూడదని తాత్కాలిక ఉపశమనం కల్పించేందుకు అవసరమయిన పారామీటర్లు ఏమిటన్నది మాకు తెలుసునని బెంచ్ న్యాయవాది ప్రశాంత్‌భూషణ్‌కు వివరించింది. గతనెలలో కూడా కోర్టు ఈ చట్టాన్ని రద్దుచేసేందుకు నిరాకరించింది. కాంగ్రెస్ నాయకుడు జయాఠాకూర్ దాఖలుచేసిన ఈ పిటిషన్‌ను ఇప్పటికే పరీక్షించామని, కేంద్రానికి నోటీసులు,ఎన్నికల సంఘానికి కూడా నోటీసులు పంపించామని జడ్జిలువివరించారు. ఈచట్టంద్వారా ప్రధాని నరేంద్రమోడీ, అధికారంలో ఉన్న బిజెపికి ఎన్నికల సంఘం కమిషనర్లనియామకంపై పట్టు మరింతపెరుగుతుందని, నిష్పాక్షిక నియామకాలు అంటూ ఉండవని జయాఠాకూర్ వాదించారు. ఇకపై మోడీయే ఎన్నికల కమిషన్‌ను పర్యవేక్షించేవిధంగా తయారవుతుందన్నారు. గత ఏడాది మార్చిలో జరిగిన విచారణలో కోర్టుకూడా మూడో వ్యక్తిగా సుప్రీంప్రధాన న్యాయమూరినత ఉంటారని అన్నారు. అయితే వివాదాస్పదంగా ఈ నిర్ణయాన్ని తిప్పికొడుతూ ప్రభుత్వం బిల్లును పాస్‌చేసింది. చీఫ్‌జస్టిస్ స్థానంలో కేంద్ర కేబినెట్‌నుంచి ఒకరిని నియమించింది. ఈ బిల్లును లోక్‌సభలో గత ఏడాది డిసెంబరులోనే ఆమోదించారు. అయితే విపక్షం మాత్రం ఈ బిల్లుపట్ల తీవ్ర వ్యతిరేకత వ్యక్తంచేస్తూ ఈ బిల్లు వల్ల ఎన్నికల సంఘం స్వతంత్రప్రతిపత్తిని హరించినట్లవుతుందని వాదించింది.



# ఉక్రెయిన్‌పై తొలిసారి జిర్కాన్ క్షిపణిని ప్రయోగించిన రష్యా..



**మాస్కో, ఫిబ్రవరి 13:** రష్యా తన అమ్ములపొదిలోని అత్యాధునిక అస్త్రాన్ని ఉక్రెయిన్‌పై ప్రయోగించింది. ఈ విషయాన్ని మాస్కో బహిర్గతం చేయకపోయినా, కీవ్ ఫోరెన్సిక్ పరిశోధనా సంస్థ బృందం గుర్తించింది. ఫిబ్రవరి 7వ తేదీన కీవ్‌పై జరిగిన ఒక దాడిలో జిర్కాన్ హైపర్‌సోనిక్ క్రూజ్ క్షిపణిని వాడినట్లు ఆ బృందం వెల్లడించింది. 'సేకరించిన శకలాలు, విడిభాగాల ముక్కలు, దాడి జరిగిన తీరు ఆధారంగా ఇది ఏమిటో గుర్తించాము. యుద్ధంలో తొలిసారి రష్యా జిర్కాన్‌ను ప్రయోగించింది' అని ఆ సంస్థ ప్రకటించింది. కాకపోతే దీనిని ఎక్కడి నుంచి ప్రయోగించారనే విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. ఇప్పటికే మాస్కో నుంచి నిత్యం జరుగుతున్న దాడులతో కీవ్ గగనతల రక్షణ వ్యవస్థ పూర్తిగా అలసిపోయింది. తాజాగా రష్యా జిర్కాన్ క్షిపణుల వినియోగం ప్రారంభించడంతో ఉక్రెయిన్ సమస్యలు మరింత పెరిగినట్లయింది. ఒక్కసారి ఈ క్షిపణి గాల్లోకి ఎగరడం మొదలుపెడితే దానిని ప్రపంచంలోని ఏ అత్యున్నత గగనతల రక్షణ వ్యవస్థ అడ్డుకోలేదు. అమెరికాకు చెందిన మిసైల్ డిఫెన్స్ అడ్వొకసి అలయన్స్ అంచనా ప్రకారం ఈ క్షిపణి గంటకు 9,900 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించగలదు. వారు చెప్పిన సమాచారం నిజమైతే, ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన క్షిపణి జిర్కాన్. దానిని అడ్డుకోవడం అసాధ్యం. ఈ క్షిపణి ప్రయాణించే సమయంలో వేగానికి చుట్టూ ప్లాస్మా మేఘంతో వలయం ఏర్పడుతుంది. గగనతల రక్షణ వ్యవస్థల నుంచి వచ్చే రాడార్ సంకేతాలను అది తనలో కలిపేసుకొని ప్రతిఫలించనివ్వదు. దీంతో ఈ క్షిపణిని గుర్తించలేం అని ఆ సంస్థ తన వెబ్‌సైట్‌లో పేర్కొంది. అమెరికాకు చెందిన ఏజిస్ క్షిపణి రక్షణ వ్యవస్థకు శత్రు అస్త్రాలను నేలకూల్చడానికి 8-10 సెకన్ల సమయంల అవసరం. ఇంత స్వల్ప వ్యవధిలో జిర్కాన్ 20 కిలోమీటర్లు ప్రయాణిస్తుంది. అందువల్ల ఏజిస్ క్షిపణికి కూడా అది అందదని రష్యా నిపుణులు చెబుతున్నారు. గతేడాది జనవరిలో జరిగిన ఓ కార్యక్రమంలో రష్యా అధ్యక్షుడు పుతిన్ మాట్లాడుతూ తమ దేశాన్ని విదేశీ శక్తుల నుంచి కాపాడడానికి జిర్కాన్ ఓ నమ్మదగిన ఆయుధమన్నారు.

# శ్రీలంక, మారిషస్‌లో భారత్ యుపిఐ సేవలు
## మూడు దేశాల ప్రధానులచే ప్రారంభం



**అబుదాబి, ఫిబ్రవరి 13:** యుపిఐ సేవలు శ్రీలంక, మారిషస్ దేశాల్లో ప్రారంభమయ్యాయి. భారత, శ్రీలంక, మారిషస్ ప్రధానులు నరేంద్రమోడీ, రణిల్ విక్రమసింఘే, ప్రవింద్ జుగ్నాథ్ విడియో కాన్ఫరెన్స్ ద్వారా డిజిటల్ చెల్లింపులను ప్రారంభించారు. గత యేడాది జులైలో శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘే భారత పర్యటన సందర్భంగా శ్రీలంకలో యుపిఐ సేవలకు సంబంధించి ఒప్పందంపై సంతకం చేసిన విషయం విదితమే. ఈ క్రమంలో రెండు దేశాల్లో యుపిఐ సేవలను ప్రారంభించిన తర్వాత ప్రధాని మోడీ మాట్లాడుతూ హిందూ మహాసముద్ర ప్రాంతంలోని మూడు దేశాలకు ఇది ప్రత్యేకమైన రోజు అని పేర్కొన్నారు. నేడు మనం మన చారిత్రక సంబంధాలను ఆధునిక డిజిటల్ మార్గంలో అనుసంధానిస్తున్నామని.. ప్రజలకిచ్చిన అభివృద్ధి వాగ్దానాలకు ఇదే నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఫిన్‌టెక్ కనెక్టివిటీ క్రాస్ బోర్డర్ లావాదేవీల్లో సహాయం చేయడమే కాకుండా సరిహద్దుల మధ్య సంబంధాలను బలోపేతం చేస్తుందన్నారు. డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ భారతదేశంలో పెద్దమార్పును తీసుకువచ్చిందని, పల్లెల్లో చిన్న వ్యాపారులు సైతం డిజిటల్ చెల్లింపులు చేస్తున్నారని, ఇందులో సౌలభ్యంతోపాటు వేగం కూడా ఉంటుందన్నారు. 'నైబర్‌హుడ్ ఫస్ట్' అనేది భారత దేశ విధానమన్నారు. మారిషస్‌లో యుపిఐ సేవల ప్రారంభంపై ఆ దేశ ప్రధాని ప్రవింద్ జుగ్నాథ్ హర్షం వ్యక్తం చేశారు. రూపేకార్డ్‌ను జాతీయ చెల్లింపుల స్విచ్‌తో కోబ్రాండ్ చేసినట్లు పేర్కొన్నారు. మారిషస్‌లో దేశీయ కార్డ్‌గా పరిగణించబడుతుందన్నారు. భారత్-మారిషస్ సాంస్కృతిక, వాణిజ్యంతో సంబంధాలను పంచుకుంటున్నామన్నారు. ఇది శతాబ్దాలుగా ఉందని.. దాన్ని కొత్త దిశలో తీసుకెళ్తున్నామన్నారు. శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘే మాట్లాడుతూ రామమందిరం ప్రారంభోత్సవం సందర్భంగా ప్రధానికి అభినందనలు తెలిపారు. యుపిఐ సేవల ప్రారంభంతో రెండు దేశాల మధ్య సాంస్కృతిక, ఆర్థిక సంబంధాలను ప్రతిబింబిస్తున్నారు.

# దేశంలో కరోనా తాజా కేసులు-123, మరో నలుగురు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఫిబ్రవరి13:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 123 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా నలుగురు మృతి.

దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,27,348కు చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,93, 006మంది కోలుకోగా 876 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,466కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,75,567 కి చేరగా,80,26,759 మంది వరకు కోలుకున్నారు.1,48,589 మంది ప్రాణాలు కోల్పోయారు.

కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,17,544కి చేరింది.అందులో 68,45,427 మంది కోలుకున్నారు. 72,102మంది మరణించారు.

# అమెరికా అధ్యక్ష బాధ్యతలకు సిద్ధమే: కమలా హారిస్



**వాషింగ్టన్, ఫిబ్రవరి 13:** అమెరికా అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించడానికి తాను సిద్ధమేనని ఉపాధ్యక్షురాలు కమలాహారిస్ అన్నారు. ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయం వెల్లడించారు. అధ్యక్షుడు జో బైడెన్ జ్ఞాపకశక్తి, వయసుపై తీవ్ర విమర్శలు వస్తోన్న వేళ, ఆమె స్పందన ఆసక్తికరంగా మారింది. అమెరికా అధ్యక్షుడిగా ఉన్న వ్యక్తి ఏదైనా అనూహ్య పరిస్థితిలో ఆ పదవి నుంచి దిగిపోవాల్సి వస్తే, ఉపాధ్యక్ష పదవిలో ఉన్నవారు ఆ బాధ్యత చేపడతారు. అలా చూస్తే, హారిస్‌కే ఆ బాధ్యతలు దక్కుతాయి. అయితే ఆ బాధ్యతలు చేపట్టే విషయంలో ఆమె సామర్థ్యంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ అనుమానాలను తోసిపుచ్చుతూ, 'నేను అధ్యక్ష బాధ్యతలు చేపట్టడానికి సిద్ధంగా ఉన్నాను. అందులో ఎలాంటి సందేహం లేదు. నన్ను గమనించిన ప్రతి ఒక్కరికీ నా సామర్థ్యం గురించి తెలుసు' అని బదులిచ్చారు. వయసురీత్యా వచేనచ ఇబ్బందుల వల్ల బైడెన్ జ్ఞాపకశక్తిలో అనేక లోపాలను గుర్తించినట్లు ఇటీవల ఒక నివేదిక పేర్కొంది. దానికి రెండు రోజుల ముందు హారిస్ ఇంటర్వ్యూ జరిగింది. 81యేళ్ల వయసున్న బైడెన్ జ్ఞాపకశక్తి చాలా తక్కువగా ఉందని ఆ నివేదిక పేర్కొంది. జీవితంలోని కీలక సంఘటనలను కూడా ఆయన జ్ఞాపకం తెచ్చుకోలేక పోయారని తెలిపింది. కుమారుడి మరణం విషయమూ గుర్తులేదని ఆ నివేదిక పేర్కొంది. బైడెన్‌ను ప్రత్యేకంగా ఇంటర్వ్యూ చేసిన డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ స్పెషల్ కౌన్సిల్ రాబర్ట్ హుర్ ఈ నివేదికను రూపొందించారు. దీనిని వైట్‌హౌస్ తీవ్రంగా ఖండించింది. అలాగే హారిస్ కూడా బైడెన్‌ను ప్రత్యేకంగా ఇంటర్వ్యూ చేసిన డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ స్పెషల్ కౌన్సిల్ రాబర్ట్ హుర్ ఈ నివేదికను రూపొందించారు. దీనిని వైట్ హౌస్ తీవ్రంగా ఖండించింది. అలాగే హారిస్ కూడా బైడెన్‌కు మద్దతుగా స్పందించారు. ఎన్నికలు సమీపిస్తోన్న వేళ వెలువడిన ఈ నివేదిక రాజకీయ ప్రేరేపితమని తోసిపుచ్చారు.



తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త




# అభివృద్ధి సంక్షేమాలే మా అజెండా

**: మంత్రి విశ్వరూప్**

**అల్లవరం, ఫిబ్రవరి 13 (ప్రభాతవార్త) :**

ఏ రాష్ట్రంలో జరగని విధంగా రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా కృషిచేస్తూ రాష్ట్రాన్ని అన్ని విధాల ప్రగతి పథంలో నడిపిస్తున్నారని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ పేర్కొన్నారు. మండల పరిధిలోని అల్లవరం, కోడురుపాడు గ్రామాల్లోని అమలాపురం ఎంపీ చింతా అనురాధతో కలసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు నిర్వహించారు. తొలుత మండల పరిధిలో మొల్లేటివారిపాలెంలో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణ పనులకు శంకుస్థాపన భూమిపూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మండల కేంద్రం అల్ల వరంలో ఎంపీ లాడ్స్ నిధులు రూ.15 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన సిసి రోడ్లను మంత్రి ప్రారంభించారు. అనంతరం కోడూరుపాడు గ్రామంలో కోడూరుపాడు నుండి రామారావుపేట వరకు ఏపీఆర్ఆర్పి నిధులు రూ.69 లక్షలతో నిర్మించిన బీటీ రోడ్డును కోడూరుపాడు వద్ద వారు ప్రారంభించారు. కోడూరుపాడు ఆకులవారివీధిలో నిర్మించనున్న ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. పెద్దగరువులో సీసీ రోడ్డును వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన ప్రతి హామీలను 98 శాతం నెరవేర్చినట్లు తెలిపారు సంక్షేమ పథకాలను వివక్షతకు లంచాలకు అతీతంగా నిష్పక్షపాతంగా అందించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి తనయుడిగా అభివృద్ధికి పట్టం కట్టారని మంత్రి తెలిపారు. స్థానిక పార్లమెంట్ సభ్యురాలు చింతా అనురాధ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ జరగని విధంగా అభివృద్ధి కార్యక్రమాలు జగన్మోహన్ రెడ్డి హయాంలో జరుగుతూ అభివృద్ధికి చిరునామాగా గ్రామాలు నిలుస్తున్నాయన్నారు. తమ ప్రభుత్వం పేద ప్రజల అభ్యున్నతికి పెద్దపీట వేసిందని వారి సంక్షేమం కోసం పలు పథకాలు ప్రవేశపెట్టి పేదల జీవితాలలో వెలుగులు నింపుతోందన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ దంగేటి దోలమణి రుద్ర, మండలాధ్యక్షుడు శేషారావు, జెడ్పీటీసీ గౌతమిమహేష్, సర్పంచి బొమ్మిబాలవేణి, నడింపల్లి సుబ్రహ్మణ్యరాజు, ఎంపీటీసీ సభ్యులు నిశ్చనకోళ్ల మౌనికవరలక్ష్మి, గుబ్బల రంగనాధస్వామి ఎంపీడీవో కృష్ణమోహన్, తహాసిల్దార్ పి.సునీల్ కుమార్, కొనుకు బాపూజితోపాటు స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.



# కోనసీమ రైల్వేకు రాష్ట్రం నిధులు

**: ఎంపీ చింతా అనురాధ**

**అల్లవరం, ఫిబ్రవరి 13 (ప్రభాతవార్త) :**

కోనసీమ వాసుల చిరకాల స్వప్నమైన కోనసీమ రైల్వే ప్రోజెక్టులో కీలకమైన భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ.50 కోట్లు విడుదల చేసింది. కోటిపల్లి – నరసాపురం రైల్వే లైన్ ఏర్పాటుకు అనుకూలంగా రాష్ట్ర ప్రభుత్వ వాటాగా భూసేకరణ కోసం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రూ.50 కోట్ల నిధులను మంజూరు చేశారని ఎంపీ చింతా అనురాధ తెలిపారు. రైల్వే లైన్ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తుందని ఎంపీ తెలిపారు. వైయస్సార్సీపీ ప్రభుత్వ పాలనలో రైల్వే ప్రాజెక్ట్ వేగవంతంగా జరిగిందన్నారు. గత ప్రభుత్వాలు జీవోలకే పరిమితమై కనీసం ఒక్క రూపాయి కూడా మంజూరు చేసిన దాఖలాలు లేవని విమర్శించారు. అయితే ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నేతృత్వంలో తమ ప్రభుత్వం కేంద్రం నుండి అధిక మొత్తంలో కోనసీమ రైల్వే ప్రోజెక్టుకు నిధులు సాధించటంతోపాటు రాష్ట్ర ప్రభుత్వ వాటాగా భూసేకరణ చేస్తామని గతంలో ఇచ్చిన మాట ప్రకారం భూసేకరణకు తాజాగా నిధులు విడుదల చేసినట్లు ఎంపీ తెలిపారు. ఇప్పటికే కోనసీమ రైల్వే ప్రోజెక్టులోని కీలకమైన మూడు గోదావరి నదీపాయలపై వంతెనల పిల్లర్లు పూర్తి అయ్యే దశలో ఉన్నాయని తెలిపారు. మూడు వంతెనలు పూర్తి అయితే రైల్వే ప్రోజెక్టులో చాలా కీలకదశను దాటినట్లేనని ఎంపీ అభిప్రాయపడ్డారు. కోనసీమ రైల్వే లైను వల్ల ఈ ప్రాంతం శరవేగంగా అభివృద్ధిచెందటంతోపాటు ఇక్కడి ఉత్పత్తులను ఇతర ప్రాంతాలకు తరలించుకునేందుకు రైతులు, స్థానిక వ్యాపారులకు వీలుకలుగుతుందన్నారు. కీలకమైన కొబ్బరి ఆక్వా, వ్యవసాయ రంగంతోపాటు చమురు సంస్థల కార్యకలాపాలకు కార్గో సర్వీసులకు ఈ రైల్వే ప్రోజెక్టు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుందన్నారు. భూసేకరణ కొరకు రాష్ట్ర ప్రభుత్వ విడుదల చేసిన రూ.50 కోట్లతో రైల్వే ప్రాజెక్ట్ నిర్మాణానికి ఎలాంటి అడ్డంకులు లేవని, ఇక నుండి ప్రాజెక్ట్ పరుగులు తీస్తుందని ఎంపీ అనురాధ హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటికే కోటిపల్లి – నరసాపురం రైల్వే లైన్ నిర్మాణానికి కేంద్రం నుండి రూ. 1409 కోట్లు సాధించిన ఘనత వైయస్ఆర్సీపీ ప్రభుత్వానిదేనని ఎంపీ పేర్కొన్నారు. ఇటీవల ప్రకటించిన కేంద్ర బడ్జెట్లో కోటిపల్లి – నరసాపురం రైల్వే లైన్ కు రూ.300 కోట్లు. కాకినాడ నుండి కోటిపల్లి వరకు రైల్వే ట్రాక్ మరమ్మతులకు రూ.10 కోట్లు, మంజూరుచేసిందని ఇక అమలాపురం రూరల్ భట్నవిల్లి నుండి చించినాడ వరకు భూసేకరణ నిమిత్తం సీఎం జగన్మోహన్ రెడ్డి 50 కోట్లు కేటాయించడం హర్షనీయమని ఎంపీ ఆనందం వ్యక్తం చేశారు. రైల్వే ప్రోజెక్టుకు భూసేకరణకు కోసం నిధులు విడుదల చేసిన జగన్మోహనరెడ్డిని కోనసీమ వాసులు మరువరని ఆమె అభిప్రాయపడ్డారు.



# ఇర్రిపాకలో జ్యోతిర్లింగాల ప్రతిష్టకు సర్వం సిద్ధం

**శ్రీ స్వామి పరిపూర్ణానంద చేతుల మీదుగా 14 న ప్రతిష్ట**

**జగ్గంపేట/గండేపల్లి ఫిబ్రవరి 13 (ప్రభాతవార్త):**

జగ్గంపేట మండలం ఇర్రిపాక శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి దేవస్థానం వద్ద మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కుటుంబం ఏర్పాటు చేయనున్న ద్వాదశ జ్యోతిర్లింగాల ప్రతిష్ట మహోత్సవం 14వ తేదీ బుధవారం 10:58 నిమిషాలకు కాకినాడ శ్రీపీఠం పీఠాధిపతులు స్వామి పరిపూర్ణానంద స్వామి చేతుల మీదుగా జరుగుతుంది. 13వ తేదీ మంగళవారం ఆదివాస కార్యక్రమంలో భాగంగా ఉదయం గోపూజ, మండప పూజలు మధ్యాహ్నం హెూమం, దాన్యాధివాసం, పుష్పాదివాసం, శయాదివాసం వంటి పూజలు పూర్తి చేశారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ దేశంలోని 12 ద్వాదశ జ్యోతిర్లింగాలను ఇర్రిపాకలో ప్రతిష్టిస్తున్నామని కావున భక్తులందరూ ఉదయం ఎనిమిది గంటలకు ఇర్రిపాక చేరుకోవాలని లేదంటే ట్రాఫిక్ లో చిక్కుకుపోయి ముహూర్తం టైం కు చేరుకోలేదని గమనించుకోగలరని అన్నారు. ఈ మహత్తర కార్యక్రమంలో యావన్మంది భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి ఆ పరమశివుని కృపకు పాత్రులవుతారని కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జ్యోతుల మణి, జ్యోతుల లక్ష్మీదేవి, జ్యోతుల అనీష్ నెహ్రూ, అడబాల భాస్కరరావు, కొత్త కొండబాబు, కందుల బాబ్జి, కంటే సురేంద్ర, కర్రీ రామచంద్ర రెడ్డి, యర్రం శెట్టి బాబ్జి, కంచి కృష్ణ, కురుకూరి శ్రీనివాస్, పాబోలు స్వామి, కింగం రామకృష్ణ, మారిశెట్టి గంగ, తదితరులు పాల్గొన్నారు.



**జేఈఈ మెయిన్స్ ఫలితాలలో**

# ఆదిత్య చారిత్రాత్మక విజయం

**99 పర్సంటైల్ పైన సాధించిన 62 మంది విద్యార్థులు**


**-ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి**

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 13 (ప్రభాతవార్త):**







జేఈఈ మెయిన్స్ ఫలితాలలో ఆల్ ఇండియా బెస్ట్ పర్సంటైల్ తో ఆదిత్య జాతీయస్థాయి ఫలితాలలో సుస్థిర స్థానం కొనసాగిస్తుందని చైర్మన్ ఎన్ శేషారెడ్డి తెలిపారు. ఈ విజయం మా పటిష్టమైన అకాడమిక్ ప్రోగ్రామ్స్ కి నిలువుటద్దం వంటిదని అన్నారు. ఈ సందర్భంగా అత్యుత్తమ పర్సంటైల్ సాధించిన విద్యార్థులను అభినందించారు. సెక్రటరీ ఎన్ కృష్ణ దీపక్ రెడ్డి మాట్లాడుతూ బి రఘురామ సహన 99.95, జి జగదీష్ వెంకట సీతారాం 99.95, ఏ హెచ్ సత్య నిహాంత 99.94 ,ఏ చరణ్ ఉమేష్ 99.94 పర్సంటైల్ ను సాధించారని 62 మంది విద్యార్థులు 99.0 పర్సంటైల్ పైన సాధించి జేఈఈ మెయిన్స్ లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచారని తెలిపారు. ఈ సందర్భంగా అత్యుత్తమ పర్సంటైల్ సాధించిన విద్యార్థులను అభినందించారు ఈ సందర్భంగా జేఈఈ మెయిన్స్ లో అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను అందుకు కృషి చేసిన ఆధ్యాపకులను అభినందించారు. మా మీద విశ్వాసంతో పిల్లలను మా వద్ద చేర్పించిన తల్లిదండ్రులు ఆశలు సఫలీకృతం చేయగలిగామని వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆదిత్య విద్యా సంస్థల హాస్టల్ డైరెక్టర్ ఎన్ లక్ష్మీరాజ్యం, ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎన్ శృతి, డైరెక్టర్ ఎన్ సుగుణ, కోఆర్డినేటర్ కె లక్ష్మి కుమార్, అకడమిక్ డైరెక్టర్ ఎన్.వి రాఘవరెడ్డి ,ఎస్ పి గంగిరెడ్డి ప్రిన్సిపల్స్ జె మెయిన, పి సత్యనారాయణ రెడ్డి, ఐఐటీ క్యాంపస్ వైస్ ప్రిన్సిపాల్ ఎం ఫణీంద్ర ,ఆదిత్య నిర్వహణలో ఇతర కేంద్రాలలో గల కళాశాలల ప్రిన్సిపాల్ అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఉత్తమ శిక్షణ అందించిన అధ్యాపక వర్గాన్ని అభినందించారు.

# జేఇఇ మెయిన్స్ ఫలితాల్లో తిరుమల విద్యార్థుల ప్రభంజనం

**-తిరుమల విద్యాసంస్థల ఛైర్మన్ నున్న తిరుమల రావు**

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 13 (ప్రభాతవార్త):**

కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా జనవరి నెలలో నిర్వహించిన జేఈఈ మెయిన్స్ ఫలితాలలో రాజమహేంద్రవరం లోని తిరుమల ఐఐటి అండ్ మెడికల్ అకాడమీ విద్యార్థులు ఆల్ ఇండియా అత్యుత్తమ ఫలితాలు సాధించారని తిరుమల విద్యాసంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు తెలిపారు. ముగ్గురు విద్యార్థులు యు.సుదీర్,ఎన్. యశ్వంత్,యమ్. జి వి మహేష్ 99.99 పర్సంటైల్ సాధించారని,ఆర్.పవిత్ర 99.96,బి.సాయి నరీన్ 99.96,యమ్.వినేష్ కుమార్ 99.93,యం.ఆర్.ఎస్.వి.యస్ శ్రీ మణికంఠ 99.93,బి నవదీప్ పవన్99.92,జి.ఎన్.దుర్గాసాయి 99.92,కె.సిద్దార్ధ్ 99.90,ఎన్.హార్దక్ 99.90 పర్సంటైల్ సాధించారని తెలిపారు. 99.90 పర్సంటైల్ పైన 11 మంది, 99.0 పర్సంటైల్ పైన 120 మంది,98 పర్సంటైల్ పైన 217 మంది, 95



పర్సంటైల్ పైన 463 మంది, 90 పర్సంటైల్ పైన 756 మంది సాధించారని ఆయన తెలిపారు.సుమారు 650 మంది పైన విద్యార్థులు తమ పర్సంటైల్ స్కోరు లతో ఎన్ఐటి మరియు ఐఐటి లలో సీట్లు సాధించగలరని తిరుమల రావు తెలిపారు. అత్యుత్తమ స్కోర్లను సాధించిన విద్యార్థులను అకడమిక్ డైరెక్టర్ జి సతీష్ బాబు, ప్రిన్సిపాల్ వి.శ్రీహరి లతో కలిసి ఆయన అభినందించారు.



# కొపనాతి కృష్ణమ్మ వారసులకు ప్రాధాన్యత కల్పించాలి..

**అమలాపురం,పిబ్రవరి13,ప్రభాతవార్త**

అంతర్వేది లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ వ్యవస్థాపకులు కొపనాతి కృషమ్మ కుటుంబ సభ్యులు కు తగిన ప్రాధాన్యత ఇవ్వకుండా తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆయన వారసులు,అమలాపురం తాలూకా అగ్ని కుల క్షత్రియ సంక్షేమ సంఘం నాయకులు డిమాండ్ చేశారు.అంతర్వేది రథయాత్రలో ప్రాధాన్యం కల్పించాలంటూ సంఘ అధ్యక్షులు కొల్లు బాబ్జి అధ్యక్షతన అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం లోని తాలూకా అగ్నికుల క్షత్రియ సంక్షేమ సంఘ భవనంలో మంగళవారం విలేఖర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కొపనాతి కృషమ్మ కుటుంబ వారసుడు కొపనాతి శ్రీనివాస వర్మ మాట్లాడుతూ అంతర్వేది దేవస్థానం నిర్మాత అయినటువంటి కొపనాతి కృష్ణమ్మ కుటుంబ సభ్యులకు తగిన అంతర్వేది దేవస్థానంలో తగిన ప్రాధాన్యత లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక ఎంపీటీసీ కి ఇచ్చే విలువ కూడా ఆయిన వారసులకు ఇవ్వడం లేదన్నారు. అంతర్వేది ఉత్సవాల్లో తమకు సరైన ప్రాధాన్యత ఇచ్చి కల్యాణ మహెూత్సవాల్లో ప్రత్యేక స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు.కృష్ణమ్మ కు సమర్పించే గజమాల కృష్ణమ్మ జన్మ స్థానం ఆయిన ఓడలరేవు గ్రామం నుంచి ఈనెల 19న ప్రారంభం అవుతుందని ఈగజమాల యాత్ర లో కులాలకుఅతీతంగా హిందువు లంతా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. అంతర్వేది తీర్థయాత్రకు సంబంధించి హిందూ భక్తు లందరూ కులాలతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.అంతర్వేది రథం తగల బెడితే ఇప్పటివరకు దోషులను అరెస్టు చేయకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రముఖ న్యాయవాది కొల్లు త్రినాథ వర్మ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అగ్నికుల క్షత్రియులు అందరూ కోరుకునేది ఓడలరేవు నుండి పట్టు వస్త్రాలు సమర్పణ చేయించాలని, కొపనాతి కృషమ్మ వారసుడు శ్రీనివాస్ వర్మ ను చైర్మన్ చేయాలని ఎప్పటినుంచో పోరాటం చేస్తున్నామని కచ్చితంగా చైర్మన్ చేసి తీరాలని కోరారు.అదేవిధంగా అగ్నికుల క్షత్రియులకు ప్రత్యేక గ్యాలరీ ఇప్పించాలని,దక్షిణ ద్వారం తెరిపించి అగ్నికుల క్షత్రియులకు దర్శనం ఇప్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అగ్నికుల క్షత్రియ నాయకులు కొపనాటి వెంకట రాజు,కోలా తాతారావు,దర్మాడి వీర్రాజు,కొల్లు నాగేశ్వర రావు,కొప్పాడి దుర్గా రావు, కొల్లు నాగేశ్వర రావు, పంతాడి సత్యనారాయణ,అర్ధాడి అచ్చియ్యగారి శ్రీను,కొల్లు వీర వెంకట సత్యనారాయణ,మల్లాడి నాగేశ్వర రావు,కొల్లు మురళీ కృష్ణం రాజు,కొప్పాడి వెర్రియ్య,బీ ఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.



# చదువే వజ్రాయుధం

## మాజీ ఇన్ కంట్యాక్స్ కమీషనర్ మూర్తి

**అల్లవరం, ఫిబ్రవరి 13 (ప్రభాతవార్త) :**

చదువే వజ్రాయుధమని చదువుద్వారానే అభివృద్ధి సాధ్యమన్నారు మాజీ ఇన్ కంట్యాక్స్ అధికారి టి.ఎస్.ఎన్.మూర్తి పేర్కొన్నారు. తన స్వగ్రామమైన గోడిలో ఆయన పర్యటించారు. గోడి గురుకుల మహిళా పాఠశాలకు ఆయన ఇన్వెట్టర్ ను బహుకరించారు. నిన్న సర్వస్వతి ముత్యాలు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గోడి గురుకుల పాఠశాల విద్యార్ధులకు పరీక్షల పట్ల భయాన్ని పోగొట్టేందుకు విద్యార్ధులును చైతన్య పరిచే కార్యక్రమంలో పాల్గొని విద్యార్ధులకు పరీక్షలకు అవసరమైన పరీక్షాప్యాడ్ లు, పెన్నులను అందించారు. ఈ సందర్భంలోనే విద్యార్ధులు రాత్రివేళల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోతుండటంతో తాము ఇబ్బందులు పడుతన్నామని ఇన్వెట్టర్ అందివ్వాల్సిందిగా కోరారు. దీనికి స్పందించిన ఆయన వెనువెంటనే మంగళవారం గురుకుల పాఠశాలకు రూ.30వేలు విలువైన ఇన్వెట్టర్ ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్ధులు భయంలేకుండా పరీక్షలు రాయాలని, విద్యద్వారానే అభివృద్ధి సాధ్యమని విద్యార్థి దశలో చక్కగా చదువుకుని ప్రయోజకులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమలాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ గునిశెట్టి చినబాబు, వైసీపీ ఎస్.సి. సెల్ రాష్ట్ర నాయకుడు నాతి శ్రీనివాస్, తాళ్ల సాంబమూర్తి, బొంతు శ్రీను, బళ్ల కమలతేజ, గురుకుల పాఠాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# మహిళాభివృద్ధికి 'ఆసరా' తోడ్పాటు..

## వైసిపి నియోజకవర్గ ఇన్చార్జి వేణుగోపాలరావు.

**అంబాజీపేట,ఫిబ్రవరి 13, ప్రభాతవార్త...**

మహిళాభివృద్ధికి 'ఆసరా'ఎంతో ఉపయోగపడుతుందని, వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నాయకుడి హోదాలో చేపట్టిన పాదయాత్రలో డ్వాక్రా మహిళలకు ఇచ్చిన రుణమాఫీ హామీని పూర్తిస్థాయిలో అమలు చేసి చూపించారని పి. గన్నవరం నియోజవర్గ వైసిపి ఇన్చార్జి విప్పర్తి వేణుగోపాలరావు అన్నారు. డ్వాక్రా మహిళలకు వైయస్సార్ ఆసరా నాలుగో విడత రుణమాఫీ చెక్కు పంపిణీ కార్యక్రమంను అంబాజీపేట వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో మంగళవారం నిర్వహించారు. ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన చెక్కు పంపిణీ కార్యక్రమాన్ని వైయస్ఆర్సీపీ కార్యక్రమంగా నిర్వహించడంతో కొంతమంది డ్వాక్రా మహిళల అసహనం వ్యక్తం చేశారు.అందివచ్చిన అవకాశాన్ని వదులుకోకూడదన్నట్లు మైకు పట్టుకున్న ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరిస్తూ ఎన్నికల ప్రచారంలా నిర్వహించారు.ప్రభుత్వ కార్యక్రమం అయినప్పటికీ వైయస్సార్ క్రాంతి పథకం ఏపిఎం గంగాధర్ మినహా సభా వేదికపై ఏ ఒక్క అధికారి కనిపించలేదు.ఆసరా చెక్కు పంపిణీ కార్యక్రమానికి వస్తేనే రుణమాఫీ వస్తుందని, లేకుంటే రుణమాఫీని అందకుండా చేస్తామని డ్వాక్రా యానిమేటర్లు డ్వాక్రా మహిళలను బెదిరించి సమావేశానికి బలవంతంగా తీసుకొచ్చినట్లు కొంతమంది డ్వాక్రా మహిళలు చెప్పారు. చెక్కు పంపిణీ కార్యక్రమం జరుగుతుండగా కొంతమంది డ్వాక్రా మహిళలు సమావేశం నుండి వైదొలిగారు. డ్వాక్రా మహిళలను ఆపేందుకు డ్వాక్రా యానిమేటర్లు ఎన్ని ప్రయత్నాలు చేసినా విఫలమయ్యాయి. దీంతో ఉన్నపాటి కొద్దిమంది డ్వాక్రా మహిళలతో పాటు 16 గ్రామాల నుండి వచ్చిన వైసీపీ శ్రేణులతో కార్యక్రమాన్ని ముగించారు. 1,287 డ్వాక్రా గ్రూపులకు రూ.9.70 కోట్ల రుణమాఫీ చెక్కును విప్పర్తి వేణుగోపాలరావు డ్వాక్రా మహిళలకు అందజేశారు.మండలంలోని 1,287 గ్రూపులకు చెందిన 12,647 మంది డ్వాక్రా మహిళలకు రూ.9,70,56,178 లు రుణమాఫీ మంజూరు అయిందని వైఎస్ఆర్ క్రాంతి పథకం ఏపిఎం గంగాధర్ చెప్పారు. మండలంలోని 1,287 డ్వాక్రా గ్రూపులకు నాలుగు విడతలలో రూ.38.80 కోట్లు విడుదలయ్యాయని గంగాధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బూడిద వరలక్ష్మి, వైస్ ఎంపీపీ సూదాబత్తుల లక్ష్మీ భార్గవి, ఏఎంసీ ఛైర్మన్ వేటుకూరి వెంకటరాజు,వైస్ ఛైర్మన్ నాగవరపు నాగరాజు,వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ ఎంఎం శెట్టి , ఎంపిటిసిల సమాఖ్య అధ్యక్షుడు ముతాబత్తుల ప్రశాంత్, సొసైటీ అధ్యక్షుడు దొమ్మేటి సత్యమోహన్,నందుల ఆదినారాయణ,నాగాబత్తుల సత్యానందరావు, ఎంపీటీసీలు విత్తనాల దుర్గ భవాని, మట్టా పార్వతి, కుసుమ వెంకటేష్, వైసీపీ మండల శాఖ అధ్యక్షులు విత్తనాల శేఖర్,నాయకులు కొర్లపాటి కోటబాబు,మైలా ఆనందరావు,ఉందుర్తి నాగబాబు,రాయుడు కృష్ణ మహేష్, సూదాబత్తుల రాము, దేవరపల్లి చిన బాలయోగి, కడలి సత్యనారాయణ, పితాని వీరాస్వామి, నీతిపూడి వెంకటరమణ,వాకపల్లి శ్రీనివాసరావు, మట్టపర్తి హరి, గంటి శ్రీను, బొర్రా రమేష్, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# యానాం మాస్టర్ ప్లాన్ పై సమావేశం

## పుదుచ్చేరి నుండి యానాం వచ్చిన చీఫ్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్

**యానం ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:**




యానం నియోజకవర్గం యానాంలో సమగ్ర మాస్టర్ ప్లాన్ ను పుదుచ్చేరి ప్రభుత్వం తయారుచేస్తున్న నేపధ్యంలో మంగళవారం టౌన్ ప్లానింగ్ కార్యాలయంలో పరిపాలన అధికారి మునిస్వామి అధ్యక్షతన ప్రజాభిప్రాయ సేకరణ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్ ఇప్పటికే విడుదల చేయడంతో పాటు ప్రజాభిప్రాయ సేకరణ తదితర అంశాలును చర్చించారు. దానికి అనుగుణంగా డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్లో చేపట్టాల్సిన మార్పులు గూర్చి సమీక్షించారు. ఈ కార్యక్రమంలో పుదుచ్చేరి నుంచి వచ్చిన ప్రధాన టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ కందర్ సెల్వన్, సీనియర్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ విద్యానెహ్రు, జూనియర్ టౌన్లోనింగ్ ఆఫీసర్ ఏ ఇలంగో, యానం టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ నాయక్, మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ కే రామకృష్ణ, అగ్రికల్చర్ ఏవో జోగిరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఓఎన్జిసి ఇడి రత్నేష్ కుమార్ తో ఎమ్మెల్యే గొల్లపల్లి సమావేశం

**యానం ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానాంలోని మత్స్యకారులకు చెల్లించాల్సిన ఒఎన్ జిసి నష్టపరిహారం సొమ్ము సోమవారం పుదుచ్చేరి ప్రభుత్వ ఖాతాకు జమ చేస్తున్నట్లు చెప్పిన నేపధ్యంలో మంగళవారం ఒఎన్ జిసి ఈడి రత్నేష్ కుమార్ తో ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్అశోక్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా పరిహారం సొమ్మును ప్రభుత్వఖాతాకు జమచేయడం జరుగుతుందని అదేవిధంగా ప్రభుత్వం ఇచ్చిన లబ్దిదారులు మొత్తం 5,462 మందికిగాను ఎలాంటి అనుమతులు రాలేదని రత్నేష్ కుమార్ తెలిపారు. అయితే ప్రభుత్వంకు ఇచ్చిన లబ్దిదారులు జాబితాలో ఎటువంటి లోపాలు లేవని అందరికి ఇవ్వాలని ఎమ్మెల్యే గొల్లపల్లి కోరారు. ప్రభుత్వానికి పనులకు సంబంధించి పూర్తి నివేదికను అందించినట్లు తెలిపారు. లబ్దిదారులైన మత్స్యకారులందరికీ నష్టపరిహారం వారి బ్యాంకు ఖాతాల్లో జమఅవుతుందని దీనిపై ఎవరూ ఆందోళన చెందాల్సి అవసరం లేదన్నారు.



# అదృశ్యం అయిన గురుకుల విద్యార్ధుల ఆచూకీ లభ్యం

**అల్లవరం, ఫిబ్రవరి 13 (ప్రభాతవార్త) :**

అల్లవరం మండలం గోడి గురుకుల పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్ధులు పాఠశాల నుండి కనిపించకుండా వెళ్ళిపోయిన ఘటనలో ఒక్కరోజులోనే పోలీసులు కేసును చేదించగలిగారు. వసతి గృహం నుండి అదృశ్యమైన విద్యార్ధులు ఇద్దరిని కాకినాడలో గుర్తించారు. కొమరగిరిపట్నం గ్రామానికి చెందిన మెల్లం నాగేంద్రబాబు కాట్రేనికోన మండలానికి చెందిన గుత్రాల టోనీ బాబులను కాకినాడలో గుర్తించి అల్లవరం తీసుకువచ్చారు. గోడి గురుకుల పాఠశాల నుండి విద్యార్ధులు అదృశ్యమైన ఘటనపై పాఠశాల హాస్టల్ ప్రిన్సిపాల్ నక్క శ్రీనివాస్ అల్లవరం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. అమలాపురం డిఎస్పీ పర్యవేక్షణలో అమలాపురం రూరల్ సిఐ వీరబాబు ఆధ్వర్యంలో దర్యాప్తులో భాగంగా కాకినాడ బస్టాండ్లో ఉన్నట్లు సమాచారం రావటంతో అక్కడికి వెళ్లి వారిని సురక్షకంగా అల్లవరం పోలీస్ స్టేషన్ తీసుకుని వచ్చి వారి తల్లితండ్రుల సమక్షంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కు అప్పగించారు. ఈ కేసులో తప్పిపోయిన ఇద్దరు బాలురు ఆచూకీ గురించి తెలుసుకొని చేదించిన అమలాపురం రూరల్ సి.ఐ వీరబాబును అల్లవరం పోలీసులను జిల్లా ఎస్.పి. శ్రీధర్ అభినందించారు.



# జనసేనకు ఓటెయ్యండి... ఓటేయించండి...

## మనం ఎన్నుకునే నాయకుడు మన అభివృద్ధికి పాటుపడాలి..

## పిఠాపురం జనసేన ఇన్చార్జ్ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్

**పిఠాపురం, ఫిబ్రవరి 13' ప్రభాతవార్త :**



విద్యావంతులైనవారు చక్కటి ఆలోచనతో విద్యా,ఉపాధి,ఉద్యోగ అవకాశాలు కల్పించే జనసేన పార్టీకి రానున్న ఎన్నికలలో ఓటేయండి... బంధువులతో ఓటు వేయించండని పిఠాపురం జనసేన పార్టీ ఇంచార్జ్ తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్ పేర్కొన్నారు. పిఠాపురం నియోజకవర్గంలో జాబ్ మేళాలు నిర్వహించి యువతకు ఉద్యోగాలు, ఉపాధి కల్పిస్తామని పిఠాపురం జనసేన పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ అన్నారు. శనివారం పిఠాపురంలో జనసేన పార్టీ నిర్వహించిన మెగా జాబ్ మేళాలో ఎంపికైన యువతకు మంగళవారం పిఠాపురంలోని జనసేన పార్టీ కార్యాలయంలో వివిధ కంపెనీల నియామక పత్రాలను అందించారు. ఉదయ్ శ్రీనివాస్ కాసేపు ఎంపికైన అభ్యర్థుల యోగక్షేమాలను, కుటుంబాల పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన వారితో మాట్లాడుతూ మనం ఎన్నుకున్న నాయకులు మన అభివృద్ధిని భవిష్యత్తుకు మంచి మార్గాన్ని చూపేవారు అయ్యుండాలి తప్ప నట్టేట ముంచేవారిని ఎన్నుకోకూడదన్నారు. నాడు చేసిన తప్పిదాలను రానున్న ఎన్నికలలో చేయకూడదని, గతంలో ఎన్నికైన పాలకులు పిఠాపురం నియోజకవర్గాన్ని పట్టించుకోలేదన్నారు. అభివృద్ధికి సరైన ప్రణాళికలు లేక, మంచి పాలన అందించే నాయకుల్ని ఎన్నుకోక నిరుద్యోగం పెరగడం, ఉపాధి తగ్గిపోవడంతో యువత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అలాగే పెరిగిన ధరలకు అనుగుణంగా కుటుంబ యాజమాని ఆదాయం పెరగడంలేదన్నారు. పిఠాపురం నియోజకవర్గం పరిధిలో ప్రత్యేక ఆర్థిక మండలి (సెజ్) ఉన్నా ఇక్కడ పాలకుల నిర్లక్ష్యం వల్ల సుమారు 18 ఏళ్ల నుండి పరిశ్రమలు రాలేదని, దీనికి కారణం ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం వహించడమేనన్నారు. అక్కడ రైతుల వద్ద 9000 ఎకరాలు భూములను నియోజవర్గ అవసరాలకు కోసం, పరిశ్రమల స్థాపనకు సేకరించిన భూమిలో పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని చెప్పి చేయాలేదన్నారు. యువత తమ ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకోవాలని, సరైన వ్యక్తిని, పార్టీని ఎన్నుకోవాలని సూచించారు. వైకాపా పాలనలో 13 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని విశాఖపట్టణంలో పెద్ద ఎత్తున పారిశ్రామిక సదస్సును నిర్వహించారు. రాష్ట్రానికి వచ్చాయని చెప్పిన పరిశ్రమలు ఏమయ్యాయో కూడా తెలియని పరిస్థితిలో వైసీపీ ప్రభుత్వం ఉందన్నారు. రాష్ట్రంలో ప్రజలు అనేక సమస్యలతో బాధపడుతుంటే వాటిని సీఎం జగన్ పట్టించుకోకుండా ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని చేపట్టడం విచిత్రంగా ఉందన్నారు. రాష్ట్రంలో ఉపాధి కరువై యువత పెడదోవ పడుతున్నారని జనసేన పార్టీ ఇంచార్జ్ ఉదయ్ శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికలలో జనసేన- టీడీపీ ప్రభుత్వాన్ని గెలిపిస్తే రాష్ట్రంలో ప్రజలకు ఉపాధి, యువతకు ఉద్యోగాలు లభిస్థాయని శ్రీనివాస్ చెప్పారు. రాష్ట్రంలో ప్రభుత్వం ప్రజలపై ఆర్థిక భారాలను మోపి వారిని మరింత పేదరికంలోకి నెడుతుందన్నారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాల మేరకు జాబ్ మేళాలో నిర్వహించడం జరుగుతుందని, ప్రజల ఆశీస్సులు మెండుగా ఉంటే అధికారంలోకి వచ్చాక మరిన్ని జాబ్ మేళా నిర్వహించే యువతకు ఉద్యోగా ఉపాధిలు కల్పిస్తామన్నారు. అనంతరం ఎంపికైన 700 అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య ఫార్మసీ ఎన్.ఎస్.ఎస్.ఆధ్వర్యంలో వైద్య శిబిరం

**గండేపల్లి ఫిబ్రవరి 13 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండలం ఆదిత్య ఫార్మసీ కళాశాలలో విద్యార్థులు సిబ్బంది కోసం అపోలో షైన్ ఫౌండేషన్తో కలిసి ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఇందులో కంటి వైద్య నిపుణులు, దంతవైద్యులు విద్యార్థులను, సిబ్బందిని పరీక్షించి తగు సూచనలు సూచించారు.14 వ తేదీన గుండె పరీక్ష, సాధారణ ఆరోగ్య పరీక్షల ఆరోగ్య శిబిరం జరుగుతుందని ప్రిన్సిపాల్ డా.డి.సతీస్కుమార్ తెలియజేసారు. కార్యక్రమంలో అపోలో షైన్ ఫౌండేషన్ వైద్యులు, నర్సులు, ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ పరిణయశ్రీ, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.




# రోగనివారణ నిపుణులు యష్ శేఖర్ స్వస్థత శిబిరం

**అమలాపురం,పిబ్రవరి13,ప్రభాతవార్త**

రంగాపురం విశ్వ వేద గాయత్రి శక్తి పీఠంలో హిమాలయ యోగి, అంతర్జాతీయ యోగా మాష్టర్, వైదిక జ్యోతిష్య శాస్త్రవేత్త, రోగనివారణ నిపుణులు యష్ శేఖర్ రోగనివారణ స్వస్థత శిబిరంలో పాల్గొని ప్రసంగించారు. స్వస్థత కొరకు దీర్ఘకాలిక రోగులు వివిధ ప్రాంతాల నుండి విచ్చేసి యష్ ను దర్శించుకున్నారు.ఈ సందర్భంగా దక్షిణాది రాష్ట్రాల యష్ ప్రతినిధి విశ్వనాథరాజు మాట్లాడుతూ పరమగురువుల అనుగ్రహముతో ఎంతోమందికి స్వస్థత చేకూర్చారని ఆయన తెలిపారు. మంచు గడ్డ కట్టే స్థితిలో,నీటి అడుగు భాగంలో సాధన చేయగలరని, యాష్ ప్రపంచం వ్యాప్తంగా పర్యటిస్తూ దేశవిదేశాలలో వివిధ రంగాలకు చెందిన అనేకమంది ప్రముఖులను కలిసారని ఆయన వివరించారు. 14 వతేదీ అమలాపురం గాయత్రి మందిరంలో ఉదయం 11 గంటలకు,15 వతేదీ ఆదిశేష నిలయంలో జరిగే కార్యక్రమాలలో పాల్గొంటారు.



# టిడిపిలో భారీగా చేరికలు

**పిఠాపురం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :**

పిఠాపురం పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఆదర్శ ఆటో యూనియన్ సభ్యులు ప్రెసిడెంట్ రాజు ఆధ్వర్యంలో మిత్రబృందం మాజీ ఎమ్మెల్యే అధ్యక్షతన సుమారు 70మంది తెలుగుదేశం పార్టీ చేసే కార్యక్రమాలు, సూపర్ సిక్స్ పథకాలు మెచ్చి పార్టీలోకి చేరారు. పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పిఠాపురం మండలం పి.రాయవరంలో బాబు శ్యూరిటి భవిష్యత్ గ్యారంటీ, మన వర్మ మన ఇంటికి కార్యక్రమం దిగ్గజంగా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాయవరం ఎస్సీ పేట ఉబా సతీష్ ఆధ్వర్యంలో ఎస్సీలు 80 మంది యువకులు వైఎస్ఆర్సిపి నుంచి తెలుగుదేశం పార్టీలో జాయిన్ అయ్యారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు వర్మ మాట్లాడుతూ రైతులందరూ ఇబ్బందికర పరిస్థితిలు ఎదుర్కొంటున్నారని దాల్వా పంటలకు నీరు లేక ఎండిపోతున్నాయన్నారు. చుక్క నీరు కూడా రావట్లేదని రైతులు ఆందోళన చెందుతున్నారని పరిస్థితిని ఇరిగేషన్ అధికారులకు కలెక్టర్ దృష్టిలో కూడా పెట్టడం జరిగిందన్నారు. పి.రాయవరం, రాపర్తి, దొంతమూరు, వెల్దుర్తి, భోగాపురం, పత్తిపాడు, రమణక్కపేట, గొల్లప్రోలు, ఏపీ మల్లవరం, ఎ కే మల్లవరం, పిఠాపురం మండలంలో చాలా గ్రామాల రైతుల పంట పొలాలకు నీరు లేక ఎండిపోయి పరిస్థితిలో ఉన్నాయన్నారు. అదేవిధంగా ఏలేరు నుంచి నీరు రోజుకి 1500 క్యూసెక్కులు చొప్పున విడుదల చేయకుంటే కోట్లాది రూపాయలు రైతులు నష్టపోవడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా ప్రభుత్వం నిరంధక పాడైన ప్రతి ఎకరానికి 30,000 రూపాయలు చొప్పునా నష్టపారం ఇవ్వవలసిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. అంతేకాకుండా రాబోయే రోజుల్లో రాయవరం చెరువుని మినీ రిజర్వాయర్ గా చేసి రాయవరం, రాపర్తి, ప్రత్తిపాడు, భోగాపురం, తిమ్మాపురం గ్రామాలకు ఇబ్బందులు లేకుండా నీటిని అందిస్తామని, రెండు పంటలు పుష్కలంగా పండించేలా కార్యచరణ వేస్తామన్నారు . అదేవిధంగా ఎస్సీ పేట, ఓసి పేట ఏరియాలలో డ్రైనేజీలన్ని కూడా పూర్తి చేస్తామన్నారు. ప్రతి రైతుకి రెండు పంటలు పండించేలా, పేదవాడికి అండగా ఉంటామన్నారు. రానున్న రోజుల్లో తెలుగుదేశం జనసేన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేద్దామని, చంద్రబాబునాయడు ముఖ్యమంత్రి చేయాలని పిఠాపురం నియోజకవర్గం నుండి తనను ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సకుమళ్ళ గంగాధర్ రావు, రాయవరం గ్రామ నాయకులు బెజవాడ సురేష్, సీకోలు చిట్టిబాబు, మాదేపల్లి వెంకటరమణ, మరియు నాయకులు మాజీ జడ్పీటీసీ బర్ల అప్పారావు, ఎలుబండి రాజారావు, సకుమళ్ళ నాగబాబు, మలిరెడ్డి వెంకటరమణ, పిల్లా సురేష్, కోల చిన్న, రాజు, ఎలుబండి బాబులు, కందా శేషగిరి, అడ్డగార్ల శివ, రామిరెడ్డి అప్పన్న, విశ్వనాధుల వీరబాబు, రాయుడు గనేశ్వర రావు, గట్టి శ్రినువాస్, అంబటి మూర్తి, మహేంద్రాడ సత్యనారాయ, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# జెఈఈ మెయిన్ లో 99.96 పర్సంటైల్ సాధించిన విధ్యార్థి

**యు.కొత్తపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :**



వాకతిప్ప కు చెందిన దారబాల సత్యనారాయణ వాణిజ్య పన్నుల శాఖ అధికారి కుమారుడు సోహాన్ మహేంద్ర మంగళవారం విడుదలైన జెఈఈ మెయిన్ లో 99. 96 పర్సంటైల్ సాధించినట్లు తెలిపారు. జాతీయ స్థాయి ఇంజనీరింగ్ కాలేజీలో ప్రవేశానికి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన 2024 జెఈఈ మెయిన్ పరిక్ష కు ఇంటర్ చదువుతున్న సోహాన్ ప్రతిభ కనబరిచాడు. 10వ తరగతి పరిక్షా ఫలితాల్లో కూడా 586 మార్కులు సాధించాడు. దీంతో వాకతిప్ప లో బంధువుల ఆనందానికి అవధులు లేవు. కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు సోహాన్ మహేంద్రను ప్రత్యేకంగా అభినందించారు. ఐఐటి ముంబై లో కంప్యూటర్ సైన్స్ చదవడం తన లక్ష్యంగా చదివినట్లు తెలిపాడు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అందించిన ప్రోత్సాహం తోనే మంచి పర్సంటైల్ సాధించినట్లు తెలిపాడు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# బాల్య వివాహ రహిత సమాజానికై కృషి చేయాలి

## సిడిపిఓ టి డిఆర్ పద్మావతి

**శంకవరం ఫిబ్రవరి 13 ప్రభాతవార్త**

బాల్య వివాహ రహిత సమాజాన్ని కై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని శంకవరం ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ టి డిఆర్ పద్మావతి కోరారు. జిల్లా కలెక్టర్ వారి అదేశాను సారం జిల్లా స్త్రీ మరియు శిశు అభివృద్ధి సంస్థ మరియు డి ఆర్ డి ఎ సంయుక్తంగా మండ లాలల్లో గల వివో ఎస్ ,వి ఏ ఎస్ లకు బాల్య వివాహాలు నిర్మూలనా చట్టం మరియు బాల బాలికలు యొక్క హక్కులు చట్టాలపై విస్తృత అవగాహన కల్పించుటకు మంగళవారం మండల పరిషత్తు కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రొటెక్షన్ ఆఫీసర్ కె .శ్రీనివాసరావు మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం చట్ట రీత్యా నేరం అని అలా చేసిన వారికి లక్ష రూపాయలు జరిమానా మరియు 2 సంవత్సరాలు జైలు శిక్ష విధించ బడునన జీవో ఎంఎస్ నెంబర్.31 ప్రకారం మండల స్థాయి, గ్రామ స్థాయి ల్లో బాల్య వివాహనిర్మూలనా అధికారులను నియమించడం జరిగినదని ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు అయితే వారికీ తెలియ జేయాలని లేక 1098 చైల్డ్ లైన్ టోల్ ఫ్రీ నంబర్కి ఫోన్ చేసి చెప్పాలని తెలియ జేయడం జరిగినది. అదేవిధంగా బాల్య వివాహాలు వలన బాలికలు వివిధ రకాల ఆరోగ్య, శారీరక, మానసిక ఇబ్బందులకు గురి అవ్వడం జరుగుతుంది అని తెలియజేయడం అయినది, అదేవిధంగా అదేవిధంగా సమాజం లో పిల్లలు లేని తల్లిదండ్రులు పిల్లలను దత్తత తీసుకో వాలి అనుకుంటే స్త్రి శిశు సంక్షేమ శాఖ వారి ద్వారా నిర్వహించ బడుచున్న శిశు గృహ నందు సంప్రదించాలి అని తెలియ జేయడం జరిగినది తదుపరి చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ బి.శ్రీనివాస రావు మాట్లాడుతూ సమాజంలో బాల బాలికలు ఎదుర్కుంటున్న సమస్యలు గురించి వాటికి గల చట్టాలు గురించి బాలికల విషయంలో సురక్షిత స్పర్శ మరియు అసురక్షితం స్పర్శ గురించి, వేధింపులకు గురిఅయిన బాలిక యొక్క లక్షణాలు ఏవిధంగా ఉంటాయి వారిని ఏ విధంగా గుర్తించాలి అనే విషయాలు తెలపడం జరిగినది. పద్మావతి మాట్లాడుతూ ఇప్పటికే గ్రామాల్లో అన్నవరం దేవస్థానం పై పురోహితులకు బాలివాహాలపై సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించడం జరిగిందని, బాల్య వివాహాల నిర్మూలనకు అందరూ కృషి చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం.అల్లూరి వెంకట రమణ , ఐసీడీఎస్ ప్రాజెక్టు సూపర్వైజర్ అరుణశ్రీ , రజిని మరియు జాన్సి ఇతర సిబ్బంది పాల్గొన్నారు



# రహదారి భద్రతకు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

## జిల్లా ఎస్పీ శ్రీధర్

**అమలాపురం టౌన్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త.**

రహదారి భద్రతకు నిబంధనలు తప్పని సరిగా పాటించాలని జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ ఎస్. శ్రీధర్ ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం జాతీయ భద్రత మాసోత్సవాలలో భాగంగా స్థానిక నల్ల వంతెన వద్ద నుండి గడియారపు స్తంభం వరకు వాకాన్ ర్యాలీ నిర్వహించి రోడ్డు భద్రత నినాదాలు చేస్తూ అవగాహన పెంపొందించారు. ఈ ర్యాలీని ముందుగా నల్ల వంతెన వద్ద జిల్లా ఎస్పీ ఎస్ శ్రీధర్ ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎస్పీ శ్రీధర్ మాట్లాడుతూ రహదారి భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించి ప్రాణాలను కాపాడుకునే దిశగా ఈ ఉత్సవాలు నిర్వహించడం జరుగు తో%శీ%దన్నారు.రోడ్డుకు కుడి వైపున నడవాలని,రోడ్డు దాటేందుకు పాదచారుల క్రాసింగ్ లైన్ల మీదనే రోడ్డు దాటాలన్నారు.రోడ్డు దాటి ముందు రెండు వైపులా వాహన రాకపోకలను పరిశీలన చేసుకుని రాకపోకలు లేని సందర్భంలోనే రోడ్డు దాటాలన్నారు.రోడ్లపై ఆటలు ఆడవద్దని,నిద్ర వచ్చినట్టు అనిపిం చినా లేదా అలసటగా అనిపించినా డ్రైవింగ్ ఆపివేయాలన్నారు. డ్రైవింగ్ చేసేటప్పుడు మొబైల్ ఫోన్ వాడరాదని సూచించారు.అధిక వేగం నివారించాలన్నారు.డ్రైవింగ్ చేసేటప్పుడు మద్యం సేవించ రాదన్నారు. ద్విచక్ర వాహనంపై పయనించేవారు హెల్మెట్, నాలుగు చక్రాల వాహనంలో పయనించేవారు సీట్ బెల్టులు తప్పని సరిగా ధరించాలన్నారు. జిల్లా రవాణా అధికారి డి అశోక్ ప్రతాప్ రావు మాట్లాడుతూ సుమారు వెయ్యి మంది విద్యార్థిని విద్యార్థులు ఆటో డ్రైవర్లతో ఈ ర్యాలీ నిర్వహించి రహదారి భద్రత పై నినాదాలు చేస్తూ గడియారపు స్థానం వరకు నిర్వహించడం జరిగిందన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ ఓవర్ లోడింగ్ తదితర అంశాలపై అవగాహన పెంపొందిస్తూ ఈ ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు ప్రధానోపాధ్యాయులు స్థానిక ప్రజాప్రతినిధులు వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.




# అంతర్యుద్ధం

# టీడీపీ జనసేన మధ్య రగడ







**అమలాపురం,ఫిబ్రవరి13,ప్రభాతవార్త.**

మా పార్టీలు రెండూ మిత్రపక్షమే. ఇదిపైకి చెప్పే మాటలు. అంతర్గతంగా ఒకరికి ఒకరు శత్రుత్వంతో రగిలిపోతున్నారు. దీంతో ఇరువురి మధ్య అంతర్యుద్ధంకి దారితీస్తుంది.ఇది అమలాపురం టిడిపి,జనసేన పార్టీల మధ్యన ప్రస్తుత పరిస్థితి. కడుపులో కత్తులతో కౌగలించు కుంటున్నారు. టికెట్ కోసం ఎవరికి వారు ఎత్తులు పన్నుతున్నారు. రిజర్వుడు నియోజకవర్గం అమలాపురం అసెంబ్లీ, పార్లమెంటు ఒకదానికొకటి ముడిపడి ఉన్నాయి.పార్లమెంటుకు టిడిపి అసెంబ్లీకి జనసేనకు పోటీ చేసే అవకాశం ఉందని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. జనసేన, టిడిపిల అధినేతల్లిద్దరూ సమన్వయం గురించి పదేపదే వల్లి వేస్తున్న క్రియాశీలకంగా అది ఇక్కడ ఆచరణ సాధ్యం కావడం లేదు. దీంతో ఇరుపక్షాల మధ్య రచ్చకు దారితీస్తుంది.

అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి టిడిపి తరఫున మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, జనసేన నుంచి శెట్టిబత్తుల రాజబాబు ఇన్చార్జిలుగా నియోజవర్గంలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఈ రెండు పార్టీల్లో వర్గాలుగా అసంతృప్తి నేతలు గ్రూపులు కట్టి వారికి వ్యతిరేకంగా అభ్యర్థులను తెరమీదకు తీసుకువస్తున్నారు. అలాగే ఇరు పార్టీల నుండి ఆశావహులు ఎవరికి వారు ప్రయత్నాలు సాగిస్తున్నారు. గత ఎన్నికల్లో అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గం నుంచి జనసేన తరపున పోటీ చేసిన డిఎంఆర్ శేఖర్ ను అభ్యర్థిగా ప్రకటించాలని శెట్టిబత్తుల రాజబాబు వ్యతిరేక వర్గం పట్టుబ డుతోంది.ఈ వర్గం నేతలు కొందరు ఇటీవల పార్టీ అధినాయకత్వం వద్ద తమ వాదనను వినిపించి వచ్చారు.30 మందిని కలుపు లేని వారు నియోజవర్గ ప్రజలను ఏ విధంగా కలుపుతారని తమ వాదనలను వినిపించారు. అలాగే టిడిపిలో పార్లమెంటు టికెట్ రేసులోనున్న పాము సత్య శ్రీ కూడా అధిష్టానం పై ఒత్తిడి చేస్తున్నారు. ఆర్థికంగా తమ సత్తాను చాటుకుంటామని మాజీ ఎంపీ బుచ్చి మహేశ్వరావు కుమార్తె అయిన సత్య శ్రీ అధిష్టానానికి తెలియజేశారు. దీంతో ఇప్పటివరకు పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జిగా ఉన్న గంటి హరీష్ మాధుర్ ని అసెంబ్లీకి దింపాలని అయితాబత్తుల ఆనందరావు వ్యతిరేక వర్గం టిడిపి అధినాయకత్వం వద్ద వ్యక్తం చేసినట్టు తెలిసింది.అలాగే పార్టీలో నెలకొన్న విభేదాలను దృష్టిలో పెట్టుకుని అమలాపురం అసెంబ్లీని జనసేనకు కేటాయించేందుకు టిడిపిలోని ఆవర్గం పట్టుబడు తున్నట్లు తెలుస్తోంది.ఈ పరిస్థితుల నేపథ్యంలో అటు తెలుగుదేశం ఇటు జనసేన తామే ఈ సీటునుంచి పోటీ చేయాలని యోచన చేస్తున్నారు. విభేదాలు అధిగమించేందుకు వర్గాలుగా ఉన్న నేతలు తమతమ వ్యూహాల కు పదును పెట్టారు.మహా సంకల్ప యాత్ర పేరుతో జనసేన ఇంచార్జ్ శెట్టిబత్తుల రాజబాబు దూసుకుపోతున్నారు.ఇందుకు ప్రతిగా కాబోయే ఎమ్మెల్యే, మంత్రి అంటూ టిడిపి ఇన్చార్జ్ అయితాబత్తుల ఆనందరావు వర్గం మరో ముందడుగు వేసి ప్రచారం చేపట్టింది.ఇలా ఇరుపార్టీలలోను సోషల్ మీడియా వేదికగా గ్రూపుల్లో విస్తృత ప్రచారం చేసుకుంటూ ఎవరికి వారు కడుపులో కత్తులు పెట్టుకుని పైకి మాత్రం మిత్రులుగా చెలిమినవ్వు ను ప్రదర్శిస్తున్నారు.అయితే ఈ పరిస్థితులను గమనించిన పరిశీలకులు మాత్రం ఇరువురిలో ఎవరికి వారే ప్రత్యర్థిగా శత్రుత్వం తో రగిలిపోతున్నారని అందుకు వారు సాగిస్తున్న ప్రచారమే ఉదాహరణగా చెబుతున్నారు. రానున్న ఎన్నికల్లో ఎవరుపోటీ లోనున్నా ఇది ప్రభావం చూపుతోందని అభిప్రాయ పడుతున్నారు.

# నాడు -నేడు లో పాఠశాలల రూపు రేఖలు సమూల మార్పు.

## - రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి.

**ఆత్రేయపురం, ఫిబ్రవరి 13( ప్రభాతవార్త )**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా నాడు -నేడు పథకం ద్వారా సమూల మార్పులు చేసి ఎంతగానో అభివృద్ధి చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్, పియుసి చైర్మన్, కొత్తపేట ఎమ్మెల్యే చి ర్ల జగ్గిరెడ్డి తెలిపారు. ఆయన ఆత్రేయపురం మండలం ఉచ్చిలి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1 కోటి34 లక్షల60 వేల రూపాయలు నాబార్డ్ నిధులతో నిర్మించిన నూతన భవనాలను ప్రారంభించారు. ఆయన ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ 17 లక్షల 86 వేల రూపాయలతో పాత భవనాలను ఆధునికరించి, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా కార్పొరేట్ పాఠశాలల స్థాయికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఈ ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు విశేష ప్రాధాన్యత నిచ్చినందున ప్రజలు ఆశీర్వదించి తిరిగి ప్రభుత్వాన్ని గెలిపించాల్సిందిగా కోరారు. మండల పరిషత్ అధ్యక్షులు కుండ అన్నపూర్ణ , జడ్పిటిసి సభ్యులు బోనం సాయిబాబు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు పి బంగార్రాజు, వైయస్ఆర్సీపీ నాయకులు కనుమూరి శ్రీను రాజు, శ్రీనివాస్, పద్మరాజు, ఇందుకూరి కృష్ణంరాజు, గాదిరాజు రామకృష్ణరాజు పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు మహిళలు ప్రజలు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే కన్నబాబు రు. 15 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం

## : రూరల్ మండలం లో మౌలిక సదుపాయాల కల్పన ప్రభుత్వ లక్ష్యం

**కాకినాడ రూరల్, ఫిబ్రవరి 13 (ప్రభాతవార్త):**



రూరల్ మండలం సూర్యరావు పేట, పరకాలువ, పండూరు గ్రామాలలో రూ 15 కోట్ల అభివృద్ధి పనులకు మంగళవారం స్థానిక శాసనసభ్యులు కురసాల కన్నబాబు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కన్నబాబు మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతి గ్రామంలో తాగునీరు సమస్య తలెత్తకుండా మంచినీటి ట్యాంకులను నిర్మించి ఇంటింటికి కుళాయి ద్వారా త్రాగునీరు అందించడం జరుగుతుందన్నారు. పండూరు, సూర్యాపేట గ్రామంలో సిసి రోడ్లు, డ్రైన్లు, కమ్యూనిటీ హాల్, లైబ్రరీ భవనం, స్మశానం అభివృద్ధి, నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఒక్క రూరల్ నియోజకవర్గం లో నవరత్న పథకాలలో బాగంగా సుమారు 32 వేల ఇళ్ల పట్టాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు నురుకుర్తి రామకృష్ణ, ఎంపీపీ గోపిశెట్టి పద్మజా బాబ్జి, ఎంపిటిసి నందిపాటి శ్రీను, సూర్యారావుపేట సర్పంచ్ సురాడ చిన్ని,వైసీపీ నాయకులు వలవల వెంకటేశ్వరరావు, సత్తిబాబు, ఆదినారాయణ, రమణ ,సురాడా రాజు, కొప్పిశెట్టి గణేష్ వైసిపి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# బిసిలకు అధికారం జగన్ తోనే సాధ్యం

## - చంద్రబాబు హయాంలోనే శెట్టిబలిజలకు అన్యాయం

## - మీడియా సమావేశంలో మంత్రి వేణు వ్యాఖ్యలు

**ఉమ్మడితూర్పుగోదావరిజిల్లా బ్యూరో ఫిబ్రవరి 13,ప్రభాతవార్త**

బిసిలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పిస్తున్న జగన్ సమున్నత ఆశయానికి, బిసిలను మోసం చేసే చంద్రబాబు అత్యాశకు మధ్య పోటీ జరగబోతోందని రాష్ట్ర సమాచార పౌరసంబంధాల , బిసి సంక్షేమ శాఖల మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ అన్నారు. ఇలాంటి పోటీలో చంద్రబాబుని నమ్మితే బిసిలు మోసపోవడం తప్ప జరిగేదేమీ ఉండదని ఆయన అన్నారు. స్థానిక శ్రీనివాస నగర్ లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఉదయం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిసిలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పిస్తూ అసెంబ్లీ, పార్లమెంట్ మెట్లు ఎక్కించిన ఘనత జగన్ దేనని పేర్కొన్నారు. ఏ వర్గాలు రాజకీయాలకు దూరంగా ఉన్నారో గుర్తించి, అలాంటి సామాజిక వర్గాలకు రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తూ, స్థానిక సంస్థలలోనే కాకుండా, 56కార్పొరేషన్లు ఏర్పాటుచేసి, పదవులు ఇవ్వడంతో పాటు, చట్టసభల్లో కూడా సముచిత ప్రాధాన్యం బిసిలకు కల్పించిన ఘనత ముఖ్యమంత్రి జగన్ కి దక్కుతుందన్నారు. మంజునాథ కమిషన్ వేసినపుడు బిసిల తరపున శెట్టిబలిజ సామాజిక వర్గం పెద్దన్న పాత్ర పోషించిందని మంత్రి వేణు గుర్తుచేసారు. రామచంద్రపురం అసెంబ్లీ స్థానంతో పాటు రాజమండ్రి రూరల్ అసెంబ్లీ స్థానం, రాజమండ్రి పార్లమెంట్, నరసాపురం పార్లమెంట్ స్థానాలను బిసి వర్గానికి చెందిన శెట్టిబలిజలకు జగన్ కేటాయించారని ఆయన చెప్పారు. అలాగే రాజమండ్రి అసెంబ్లీ స్థానాన్ని గౌడ , రాష్ట్రంలో మిగిలిన చోట్ల మత్స్యకారులు, యాదవులకు సీట్లు ఇచ్చారని ఆయన అన్నారు. శెట్టిబలిజలకు జగన్ అన్యాయం చేసారని తన మీడియాలో చంద్రబాబు రాయిస్తూ బురద జల్లుతున్నారని ఆయన వాపోయారు. రాయలసీమలో బలిజలు ఓసి వర్గంలోకి వస్తారని, ఈ విషయం పక్కన పెట్టి జగన్ పై బురద జల్లేవిధంగా తప్పుడు రాతలు రాయిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. గతంలో కాకినాడ పర్యటనకు వచ్చిన చంద్రబాబుని శెట్టిబలిజ సామాజిక వర్గానికి చెందిన నాయకులు తమకు రెండు సీట్లు కేటాయించాలని అడిగితే, సీట్లు ఇస్తే గెలవగలరా అంటూ గెలిచేసిన విషయం ఎవరూ పేర్చిపోలేదని మంత్రి వేణు గుర్తుచేశారు. అదే జగన్ అయితే రెండు పార్లమెంట్ సీట్లు, మూడు అసెంబ్లీ సీట్లు, రెండు ఎమ్మెల్సీ స్థానాలు ఇచ్చారని ఆయన చెప్పారు. బిసిలకు అధికారం ఇవ్వడానికి ఎవరు చొరవ చూపిస్తున్నారో అర్ధం చేసుకోవాలన్నారు. ఏ ఆశయంతోనైతే ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ పెట్టారో ఆ ఆశయాన్ని చంద్రబాబు తుంగలో తొక్కారని మంత్రి వేణు విమర్శించారు. తాను ముఖ్యమంత్రి అవ్వడం కోసం, తన కుమారుడికి సీఎం పదవి కట్టబెట్టడానికి రాష్ట్ర ప్రజల జీవితాలను చంద్రబాబు తాకట్టు పెడుతున్నాడని ఆయన ధ్వజమెత్తారు. బిసి సామాజిక వర్గాలకు వెన్నెముకగా సీఎం జగన్ నిలుస్తున్నారని ఆయన చెబుతూ బిసిల ఆత్మగౌరవాన్ని చంద్రబాబు దగ్గర తాకట్టు పెట్టాల్సిన అవసరం లేదన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే స్ఫూర్తితో ముఖ్యమంత్రి జగన్ ఒక ఐ ఏ ఎస్ అధికారితో కమిటీ వేసి, సామాజిక న్యాయ శిల్పాన్ని 19వ తేదీన ప్రారంభించి, కులగణనకు శ్రీకారం చుట్టారని మంత్రి వేణు చెప్పారు. ఇప్పటికే 85శాతం కులగణన పూర్తయిందని ఆయన చెబుతూ బలహీన వర్గాల భావజాలాన్ని ఎరిగిన ప్రభుత్వంగా జగన్ సర్కార్ నిలిచిందన్నారు. తాను బిసి మంత్రిగా ఉండగా కులగణన జరగడం తన సుకృతమన్నారు. డా వైఎస్ రాజశేఖర రెడ్డి ప్రవేశపెట్టిన ఫీజు రీ ఇంబర్స్ మెంట్ తో ఎంతోమంది బిసిలు ఉన్నత చదువులు చదువుకుని అభివృద్ధి సాధించారని, అలాగే ఆరోగ్యశ్రీ పథకంతో పేదల ఆరోగ్యానికి భద్రత, భరోసా కల్పించారని ఆయన గుర్తుచేశారు. ఇలాంటి పథకాలను కొనసాగించి, ప్రజలకు మేలు చేయడానికి వైస్సార్ సిపి పుట్టిందని, అందుకే అదే స్ఫూర్తితో పనిచేస్తోందని మంత్రి వేణు చెప్పారు. డా వైఎస్ తర్వాత అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఫీజు రీ ఇంబర్స్ మెంట్ ని 35వేల రూపాయలకు పరిమితం చేయడం ద్వారా బిసిలకు తీరని అన్యాయం చేసారని ఆయన విమర్శించారు. ఇప్పుడు మరోసారి మోసం చేయడానికి చంద్రబాబు ఎత్తుగడ వేస్తున్నారని అయితే బిసిలెవరూ చంద్రబాబుని నమ్మడానికి సిద్ధంగా లేరని ఆయన అన్నారు.



# కొనసాగుతున్న న్యాయవాదుల ఆందోళన

**పిఠాపురం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :**

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయాలని కోరుతూ న్యాయవాదులు ఆందోళన సాగుతున్నాయి. మంగళవారం పిఠాపురం కోర్టు బయట చేపట్టిన శిబిరం వద్ద న్యాయవాదులు ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ ల్యాండ్ సైట్లింగ్ యాక్ట్ వెంటనే రద్దు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి నశించాలని, ప్రజల ఆస్తి హక్కుకు రక్షణ కల్పించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు



# 'సూపర్ సిక్స్' పథకాలతో ఎన్నో ప్రయోజనాలు..

## కస్టర్- 8 ఇంచార్జి వెంకట సుబ్బారావు...

**అంబాజీపేట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త..**

తెలుగుదేశం పార్టీ ఇటీవల ప్రవేశపెట్టిన 'సూపర్ సిక్స్' పథకాలతో ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయని క్లస్టర్-8 ఇన్చార్జి నాగాబత్తుల వెంకట సుబ్బారావు అన్నారు. మండలంలోని గంగలకుర్రు, గ్రామంలోయూనిట్ ఇన్చార్జి దూనబోయిన బాబి ఆధ్వర్యంలో 134,135 ల బూత్ కన్వీనర్స్ కాగితాపల్లి సాయిరాం, జొన్నాడ విజయ్ కుమార్ ల ఆధ్వర్యంలో. బాబు షూరిటీ- భవిష్యత్తు గ్యారంటీ.. కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ గ్యారెంటీ బాండ్లను రాబోయే ఎన్నికల్లో టిడిపి, జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థిని గెలిపించేందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గూడాల ఫణి,గ్రామ శాఖ అధ్యక్ష, కార్యదర్శులు యర్రంశెట్టి వీరభద్రరావు, కమిడి వీర వెంకట సత్యనారాయణ, అధికారపు బాబ్జి తదితరులు పాల్గొన్నారు.



# కార్తికేయ హాస్పిటల్ ఉచిత మెగా వైద్య శిబిరం

**గండేపల్లి ఫిబ్రవరి 13 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండలం నీలాద్రి రావు పేట గ్రామ సమీపంలో జగ్గంపేట శివారు కార్తికేయ హాస్పిటల్ సీఈవో కూళ్ళ వెంకటరమణ ఆధ్వర్యంలో డాక్టర్ కూళ్ళ అవినాష్ అధ్యక్షతన ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ మెగా క్యాంపులో ఉచిత ఓపి, బీపీ, షుగర్, ఈసీజీ పరీక్షలు చేసి, స్త్రీ ప్రసూతి విభాగము, జనరల్ మెడిసిన్, థైరాయిడ్, జ్వరం, డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా, కిడ్నీ, లివర్, ఎముకలు, కీళ్ళ వైద్య విభాగం, గుండె నరాల బలహీనత సంబంధిత వ్యాధులకు ఈ వైద్య శిబిరం నందు రోగులను పరీక్షించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట నియోజకవర్గంలో వివిధ గ్రామాల నుంచి సుమారు 200 మంది ప్రజలు వచ్చి పరీక్షలు చేయించుకుని ఉచితంగా మందులు తీసుకుని ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకున్నారని సిఇఒ వెంకట రమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆశా రమ్య, డాక్టర్ శరత్ రెడ్డి, హాస్పిటల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# తహసీల్దార్ గా ఎం. వెంకటరామయ్య బాధ్యతలు స్వీకారం.

**ఆత్రేయపురం, ఫిబ్రవరి 13( ప్రభాతవార్త )**

ఆత్రేయపురం మండలం తాసిల్దార్ గా ఎం.వెంకట్రామయ్య మంగళవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈయన విజయవాడ అర్బన్ నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చి, విధులకు హాజరుఅయ్యారు. గతంలో ఇక్కడ పనిచేసిన డివిఎన్ఎల్ అనిల్ కుమార్ రామచంద్రపురం ఆర్డీవో కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా బదిలీ అయ్యారు.



# మహిళా సాధికారతే ధ్యేయంగా పనిచేద్దాం

## : ఎంపీడీవో

**అల్లవరం, ఫిబ్రవరి 13 (ప్రభాతవార్త) :**

జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని ఎంపీడీవో బి కృష్ణ మోహన్ అధ్యక్షతన మండలంలోని అన్ని శాఖల మహిళా ఉద్యోగినిలతో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సదస్సులో ఎంపీడీవో మాట్లాడుతూ మహిళల ఆర్థిక, సామాజిక, రాజకీయ సాధికారత ద్వారా దేశం అభివృద్ధి పథంలో నడిపేందుకు అందరు కృషి చేయాలన్నారు. సరోజినీ నాయుడు జన్మదినోత్సవాన్ని జాతీయ మహిళా దినోత్సవంగా నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. అల్లవరం మండలం కుల గణన, ఆరోగ్యశ్రీ కార్డ్స్ పంపిణీ ఇతర అంశాలలో ఉమ్మడి జిల్లాలో ప్రథమ స్థానం సాధించడంలో మహిళా ఉద్యోగినులు పాత్ర ఉందన్నారు. మహిళాదినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి, చిరుకానుకలు ఉద్యోగినులుకు పంపిణీ చేశారు. మహిళా ఉద్యోగులు మాట్లాడుతూ తాము ఉద్యోగంలో చేరిన తర్వాత ఇలా జాతీయ మహిళా దినోత్సవం మొదటసారి నిర్వహించారని ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తోపాటు ఆఫీస్ సిబ్బంది రమణమ్మ, సుబ్బ లక్ష్మి, ఉద్యోగినులు అలేఖ్య, ప్రవల్లిక, కరుణామయి, మేఘన, లలితా తదితరులు పాల్గొన్నారు.



# శృంగాధారలో బిజెపి పల్లెకు పోదాం

**శంఖవరం ఫిబ్రవరి 13 ప్రభాతవార్త**

మండలంలోనిగిరిజన గ్రామాల్లో బిజెపి పల్లెకి పోదాం కార్యక్రమం నిర్వహించారు. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదేశాలు మేరకు బిజెపి నాయకులు అదట్రా వెంకన్న దొర ఆధ్వర్యంలో పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు . శంఖవరం మండలం వేలంగి శివారు గ్రామం శృంగాధారలో పర్యటించడం జరిగినది ఈ కార్యక్రమంలో భాగంగా నరేంద్ర మోడీ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లటం అలాగే స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా వెంకన్న దొర మాట్లాడుతూ వేలంగి గ్రామంలో ఎస్ టి సర్టిఫికెట్ లు విషయంలో గిరిజనులుఇబ్బందులకు గురి అవుతున్నామని తెలిపారని, నిజానికి సమస్య పై పలుమార్లు అధికారుల దృష్టి కి తీసుకెళ్లడం జరిగిందని, గత పాలకులు ప్రస్తుత పాలకులు ఈ విషయంలో స్వార్థ ప్రయోజనాల కోసం తాడువాయి వెలంగి లో ఉన్న వాల్మీకి లకు అన్యాయం చేస్తున్నారని , ఈ సమస్యను పార్టీ అధిష్టానం దృష్టికి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.



# ప్రగతి లో జాతీయ మహిళా దినోత్సవం

**గండేపల్లి ఫిబ్రవరి 13 (ప్రభాతవార్త):**

ప్రగతి ఇంజినీరింగ్ కళాశాలలో జాతీయ మహిళా దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఉమెన్ ఎంపవర్మెంట్, గ్రీవెన్స్ సెల్ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు వివిధ కార్యకలాపాలను నిర్వహించడం ద్వారా ఈ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ పరుచూరి కృష్ణారావు విద్యార్థినిలకు, మహిళా ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. డైరెక్టర్ యం.వి. హరనాథ్ బాబు, ఉపాధ్యక్షుడు యం. సతీష్, ప్రిన్సిపల్ డాక్టర్ కె. సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి. నరేష్ ఈ కార్యక్రమానికి విచ్చేశారు. సరోజినీ నాయుడు-నైటింగేల్ ఆఫ్ ఇండియా అనే అంశంపై వ్యాస రచన సైన్స్ అండ్ టెక్నాలజీలో మహిళల కీలక పాత్ర అంశంపై వక్తృత్వ పోటీని నిర్వహించి. ప్రతిభను గుర్తించి అర్హులైన వారికి సర్టిఫికెట్లు ప్రదానం చేయడంతో ఉత్సాహంగా వేడుకలు ముగిశాయి. ఈ వేడుకను జరుపుకోవడంలో ఈ.సీ.ఈ ప్రొఫెసర్ ఉమెన్ ఎంపవర్మెంట్ గ్రీవెన్స్ సెల్ కన్వీనర్ డాక్టర్ వి. శైలజ, యం. మాధవి తదితరులు పాల్గొన్నారు.



# వాగ్దేవి విద్యార్థులు కరాటేలో అదరహో !

**అమలాపురం టౌన్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త.**

పవర్ కిక్ షోటోకాన్ కరాటే డు అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక అమలాపురం, దుడ్డువారి అగ్రహారం, షాదీఖానా ఫంక్షన్ హాలులో నాల్గవ ఏపి స్టేట్ ఇంటర్నేషనల్ చాంఫియన్ షిప్ - 2024 అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించారు. ఈ పోటీలలో వివిధ పాఠశాలల నుండి సుమారు వెయ్యిమందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలలో పాల్గొన్న మొదటి సంవత్సరమే మంచి నైపుణ్యాన్ని ప్రదర్శించి, 23 మంది బంగారు పతకాలను, 12 మంది రజత పతకాలను, మరో ఇద్దరు కాంస్య పతకాలను మెట్ల రమణబాబు గారి చేతుల మీదుగా తీసుకొని, వాగ్దేవి పాఠశాల పేరు ప్రఖ్యాతలను దశదిశలా వ్యాపింపజేశారు. పిల్లలకు ఇచ్చిన ప్రోత్సాహాన్ని, విద్యార్థులు కనబరచిన ప్రతిభను గుర్తించి, అసోసియేషన్వారు పాఠశాలకు రాష్ట్ర స్థాయిలో మూడవ స్థానాన్ని ప్రకటించారు. పాఠశాల ప్రాంగణంలో ఏర్పరచిన సమావేశంలో చక్కటి ప్రతిభను కనబరచి మంచి ఫలితాలను సాధించిన విద్యార్థులను డైరక్టర్ పరసా భరత్గారు అభినందించి, పిల్లలకు శిక్షణను ఇచ్చిన డి. సాయిబాబు గారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా? శ్రీరామచంద్రమూర్తి, ప్రధానోపాధ్యాయులు పి. సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు పాల్గొని బహుమతులను పొందిన విద్యార్థులను అభినందించారు.



# రైతులకు అండగా బీజేపీ ప్రభుత్వం...

## పాలూరిజి

**కొత్తపేట ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**

రైతులకు కేంద్ర బీజేపీ ప్రభుత్వం అండగా నిలుస్తోందని రాష్ట్ర కార్య సభ్యులు పాలూరి సత్యానందం పేర్కొన్నారు. మంగళవారం నుండి 21 వరకు ఈ కేవైసీ నమోదు కార్యక్రమాన్ని నియోజకవర్గంలో నిర్వహిస్తున్నారని అన్నారు. దీన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. రైతులకు సాయం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం 2019 నుంచి పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకాన్ని అమలు చేస్తోందన్నారు. ఈ పథకం కింద నెలలకు రూ.2 వేల చొప్పున సంవత్సరానికి రూ.6 వేలను అన్నదాతల ఖాతాల్లో జమ చేస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే ఈ పథకం కింద 15 విడతలుగా రైతు ఖాతాల్లో రూ.30 వేలు జమ చేశారని చెప్పారు. త్వరలో 16 విడత డబ్బులు కూడా రానున్నాయని పేర్కొన్నారు. ఈ పథకంలో అనర్హులు ఎక్కువగా లబ్ధి పొందుతున్నారని గుర్తించిన ప్రభుత్వం ప్రతి రైతు ఈకేవైసీ చేసుకోవాలని కోరిందన్నారు. దీంతో అధికారులు గ్రామాల్లోకి వెళ్లాలని కేంద్రం ఆదేశించిందన్నారు. ఈ కేవైసీ చేసేందుకు ఫిబ్రవరి 12 నుంచి 21 వరకు గ్రామాల్లో అధికారులు క్యాంపులు నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఈకేవైసీ ప్రక్రియ పూర్తి చేయనున్నారని వెల్లడించారు. ఇప్పటికీ కూడా ఈ కేవైసీ చేసుకోకుండా ఉన్న రైతులు గ్రామాల్లోకి అధికారులు వచ్చినప్పుడు ఈ కేవైసీ పూర్తి చేసుకోవాలని కోరారు. ఈకేవైసీ చేసుకోకుంటే డబ్బులు జమ కావని అర్హులైన రైతులందరూ ఈకెవైసీ పూర్తిచేసుకొని కేంద్రప్రభుత్వం ఇచ్చే పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# కరప లో వికసిత భారత్ సంకల్పయాత్ర

## :పాల్గొన్నబిజెపి నేతలు

**కాకినాడ రూరల్,కరప ఫిబ్రవరి 13 (ప్రభాత వార్త):**

పేద ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడాలనే లక్ష్యంతోనే కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కో కన్వీనర్ ఘంటసాల గోవిందరాజు పేర్కొన్నారు. కరప మండలం గొర్రిపూడి గ్రామంలో మంగళవారం వికసిత సంకల్ప యాత్ర లో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి భారతీయ జనతా పార్టీ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించి ప్రజలకు అవగాహన కోసం గోడపత్రికలను క్యాలెండర్లను ప్రజలకు పంపిణీ చేశారు. కేంద్ర ప్రభుత్వం పేదల జీవన ప్రమాణాలు పెంచేందుకు ఎన్నో పథకాలు అమలు చేస్తుందన్నారు. వీటిపై సరైన అవగాహన లేకపోవడం వల్ల ప్రజలు సద్వినియోగం చేసుకోలేకపోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోరుబాట కో కన్వీనర్ పుట్ట గాంధీ, జిల్లా కార్యదర్శి కాళ్ల ధనరాజ్, పైడా రవీంద్ర, కోశాధికారి చోడిశెట్టి రమేష్ బాబు, జిల్లా మీడియా ఇన్చార్జి తుమ్మలపల్లి నారాయణరావు, కర్రీ సత్యనారాయణ, కరప మండల సెక్రెటరీ పద్మ, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు నాగ శివ, దుర్గాప్రసాద్, యేసు తదితరులు పాల్గొన్నారు.



# అపరాల సాగులో రైతులు అప్రమత్తంగా ఉండాలి

## వ్యవసాయ అధికారి పి గాంధీ

**శంఖవరం ఫిబ్రవరి 13 ప్రభాత వార్త**

అపరాల సాగులో రైతుల అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ అధికారి పి గాంధీ సూచించారు. వేళంగి,శ్రుంగధారలో మినుము,పెసర పంటలను రైతులుతో పరిశీలించి పల్లాకు తెగులు, బూడిద తెగులు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గూర్చి వివరించారు. పళ్ళాకు తెగులు నివారణకు పొలంలో కలుపు లేకుండా చూసి,తెగులు సోకిన మొక్కలను పీకి నాశనం చేయాలి. తెళ్ళదోమ నివారణకు ట్రైజోఫాస్ 1.5మి.లీ లేదా అసిటామిప్రిడ్ 0.2గ్రా.లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలి. బూడిద తెగులు నివారణకు కార్బండజిం 1గ్రా.లేదా హెక్సాకొనజోల్ 2మీ. లీ. లీటర్ నీటిలో కలిపి 10 రోజుల వ్యవధిలో రెండు సార్లు మందులు మార్చి పిచికారీ చేయాలి. అనంతరం పంట నమోదు, ఈకేవైసీ ప్రక్రియను పరిశీలించి ఈ నెల 15లోగా పూర్తి చేయాలి అని తెలిపారు .సిబ్బంది మణికంఠ,తాతాజీ,వాలంటీర్లు,రైతులు,మహిళలు పాల్గొన్నారు.



# విద్యా వైజ్ఞానిక ప్రదర్శనకు ఏర్పాట్లు..

## డిఇఓ కమలకుమారి

**అమలాపురం,ఫిబ్రవరి13,ప్రభాతవార్త.**

ఈనెల 14వ తేదీ బుధవారం జిల్లాస్థాయి లో నిర్వహించనున్న విద్యా వైజ్ఞానిక ఇన్స్పైర్ ప్రదర్శనకు సకల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎం కమల కుమారి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక జిల్లా ప్రజా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల అమలాపురం నందు జరగబోయే ఇన్స్పైర్ జిల్లా స్థాయి విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనకు జిల్లాలో వివిధ పాఠశాలల నుండి విచ్చేసే విద్యార్థినీ విద్యార్థులకు అవసరమైన సదుపాయాల కోసం కల్పించిన ఏర్పాట్లను పర్యవేక్షించ డం జరిగిందన్నారు. జిల్లా సైన్స్ అధికారి జివిఎస్ సుబ్రహ్మణ్యం ను విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనకు విచ్చే స్తున్నటువంటి విద్యార్థినీ విద్యార్థులకు ఏవిధమై నటువంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా పూర్తి పర్యవేక్షణ చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష అసిస్టెంట్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఏ మధుసూదన్రావు,జిల్లా సైన్స్ అధికారి జి వి ఎస్ సుబ్రహ్మణ్యం, జిల్లా కామన్ ఎగ్జామినేషన్ బోర్డు సెక్రటరీ హనుమంతరావు,స్థానిక ప్రధానోపా ధ్యాయులు రాజరాజేశ్వరి,విత్తనాల శ్రీనివాస్, కామేశ్వరరావు,మండల విద్యాశాఖ అధికారి జి సూర్య ప్రకాశం పాల్గొన్నారు






# ఉత్తరాంధ్రలో విప్లవం మొదలైంది

## పాలకొండ శంఖారావం సభలో యువనేత నారా లోకేష్



మంగళవారం పాతపట్నంలో జరిగిన శంఖారావం సభలో పాల్గొన్న లోకేష్ తదితర నేతలు

**పాలకొండ (శ్రీకాకుళం జిల్లా), ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:** ఉత్తరాంధ్ర ఊపే వేరు. ఉత్తరాంధ్ర అంటేనే విప్లవం. ఆ విప్లవం మొదలైందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ అన్నారు. మంగళవారం పాలకొండలో జరిగిన శంఖారావం సభలో ఆయన మాట్లాడుతూ మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు నడిచిన పుణ్యభూమి. ఇలాంటి ప్రాంతానికి రావడం నా అదృష్టంగా భావిస్తున్నాను. ఎన్నికలకు రెండు నెలల ముందు డిఎస్సీ నోటిఫికేషన్ పేరుతో డ్రామా ఆడుతున్నారు. ఎన్నికలకు కనీసం నాలుగు నెలల ముందు కూడా గ్రూప్ 2 విడుదల చేయలేదు. కేవలం రెండు నెలల ముందు విడుదల చేస్తున్నారు. లక్షలు పెట్టి కోచింగ్‌లు తీసుకుంటే కేవలం 800 గ్రూప్ 2 పోస్టులు మాత్రమే భర్తీ చేస్తున్నారు. జగన్ మీ బిడ్డనంటూ ప్రజల భూములు లాక్కునే ప్రయత్నం చేస్తున్నారు. సర్వే రాళ్లపై జగన్‌రెడ్డి బొమ్మ వేసుకుంటున్నారు. చంద్రబాబు జైలులో ఉంటే ఆయన చేసిన మంచి పనులు రోజుకొకటి బయటకు వచ్చాయి. జగన్ లోపలుంటే ఆయన చేసిన కుంభకోణాలు బయటకొచ్చాయి. జగన్‌రెడ్డిని తల్లి, చెల్లే నమ్మడం లేదు. జనం ఎలా నమ్మాలి? ఎన్నికల అవసరం తీరాక తల్లి చెల్లిని మెడ పట్టుకుని బయటకు గెంటేశారు. అన్న క్యాంటీన్లు, పెళ్లి కానుకలు, పండుగ కానుకలు, పెన్షన్లు కట్ చేశారు. 100 సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి అన్నారు. ప్రజలకు భరోసా కల్పించేందుకు చంద్రబాబు నాయుడు, పవన్ సూపర్ 6 పథకాలను ప్రకటించారని అన్నారు. యువతకు ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. ఉద్యోగం వచ్చే వరకు 3వేల రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తాం. స్కూల్‌కు వెళ్లే ప్రతి విద్యార్థికి 15వేలు ఇస్తాం, ప్రతి రైతుకు అండగా నిలబడేందుకు ఏడాదికి 20 వేలు ఆర్థిక సాయం చేస్తాం. ప్రతి ఇంటికి ఉచితంగా 3 సిలెండర్లు ఇస్తాం. విశాఖ రైల్వే జోన్‌కు భూములు కేటాయించలేదు. పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తామని చెప్పి మాట తప్పారు. వంశధార, తోటపల్లి, నాగావళి ప్రాజెక్టులకు ఒక్క తట్ట మట్టి వేయలేదు. 2014లో టీడీపీ గెలవకపోయినా పాలకొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశాం. రూ.192 కోట్లతో తోటపల్లి ఆధునీకరణ పనులు చేశాం. 2019లో వైకాపాను గెలిపించారు. కళావతిని రెండుసార్లు గెలిపించారు. మీ జీవితాల్లో ఏమైనా మార్పు వచ్చిందా? అని ప్రశ్నించారు.

**పాతపట్నంలో...:** ఉత్తరాంధ్రను వైసీపీ నేతలు వైవీ సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి పందికొక్కుల్లా మెక్కేస్తున్నారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ మండిపడ్డారు. రెండు మాసాల్లో టీడీపీ-జనసేన ప్రభుత్వం వస్తుందని వారు తిన్నదంతా కక్కిస్తామని హెచ్చరించారు. శంఖారావం కార్యక్రమంలో భాగంగా మంగళవారం పాతపట్నం నియోజకవర్గంలో జరిగిన భారీ సభలో ఆయన ప్రసంగించారు. జగన్‌రెడ్డి పనైపోయిందని, ఈ మాట వారి సొంత పార్టీ ఎంపీలే చెబుతున్నారని అన్నారు. అధికారంలోకి వస్తే వారంలోగా సిపిఎస్ రద్దు చేస్తానని జగన్ మాటిచ్చారని నాలుగేళ్ల పది మాసాలైంది. ఉద్యోగులు కూడా వైసీపీకి బైబై అనేస్తున్నారు. జగన్ అన్నం తినడం మానేసి ఇసుకను తినడమే పనిగా పెట్టుకున్నారని, రోజుకు 3 కోట్లు రూపాయలు, ఏడాదికి రూ.1080 కోట్లు ఐదేళ్లలో 5400 కోట్లు రూపాయలు దోచేస్తున్నారు. మరో రెండు మాసాలు ఓపిక పట్టండి టీడీపీ జనసేన ప్రభుత్వం వచ్చాక ఇసుక ధరలు తగ్గిస్తామని అన్నారు. అన్న క్యాంటీన్లు, ప్రమాదబీమా కట్. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కట్. 6 లక్షల మందికి పింఛను కట్, డ్రిప్ ఇరిగేషన్ కట్. ఇలా వంద సంక్షేమ కార్యక్రమాలను రద్దు చేశారు. చట్టాలను ఉల్లంఘించిన వారి పేర్లను రెడ్‌బుక్‌లో రాసాం. దీనిపై కేసు కూడా పెట్టారు. మాతాత, మా నాన్నలా మంచి పేరు వస్తుందో లేదో నాకు తెలియదు. చెడ్డ పేరైతే తీసుకురాను. టీడీపీ జనసేన అధికారంలోకి వస్తే ఇప్పుడున్న సంక్షేమ పథకాలు ఆపేస్తారని వలంటీర్ల ద్వారా తప్పుడు ప్రచారం చేస్తున్నారు. సంక్షేమ పథకాలు ఆపేది లేదు. ఆ తప్పుడు ప్రచారం నమ్మవద్దని తెలిపారు.

# వాగ్దానాలు విస్మరించి రైతులను సిఎం జగన్ అవమానించారు : పురందేశ్వరి



కిసాన్ మోర్చా సభలో మాట్లాడుతున్న పురందేశ్వరి

**విజయవాడ ఫిబ్రవరి 13 ప్రభాతవార్త ప్రతినిధి :** ముఖ్యమంత్రి జగన్ నిజంగా రైతుల పక్షపాతి అయితే వారంతా ఎందుకింత నైరాశ్యంలో ఉన్నారని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ప్రశ్నించారు. తమ ఎన్నికల మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంగా ప్రచారం చేసుకుంటోన్న సీఎం రైతులకు ఇచ్చిన వాగ్దానాలను విస్మరించి అవమానించిన మాట వాస్తవం కాదా? అంటూ సీఎం జగన్‌ను ప్రశ్నించారు. రైతులకు ఆయన ఎంతో నష్టం కలిగించారన్నారు. ప్రతి ఒక్కరి తలపై రూ.2.5 లక్షల అప్పు ఉంచాన్నారు. విజయవాడలో భారతీయ జనతా పార్టీ కిసాన్‌మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు గర్జన సభలో ఆమె ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. విత్తనం నుంచి మార్కెటింగ్ వరకు రైతులను ముందుండి నడిపిస్తామని జగన్ అధికారంలోకి రాకముందు చేసిన ప్రసంగాలకు వాస్తవాలకు మధ్య తీవ్రమైన వ్యత్యాసం ఉంది. ఆత్మహత్యల్లో రాష్ట్రం దేశంలోనే మూడో స్థానంలో నిలవడం అత్యంత ఆవేదన కలిగిస్తోంది. ప్రకృతి వైపరీత్యాల సమయంలో నష్టపోయిన వ్యవసాయదారులను ఆదుకోలేదు. ధరల స్థిరీకరణ, విపత్తుల నిధులు ఏమయ్యాయి? నీటిపారుదల ప్రాజెక్టులపై రాష్ట్ర ప్రభుత్వానికి శ్రద్ధ లేదు. అన్నమయ్య ప్రాజెక్టు నిర్వాసితులకు నేటికీ న్యాయం చేయలేకపోయారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకం కింద విడుదల చేస్తోన్న నిధులత కనీసం సాగునీటి కాలువ మరమ్మతులు కూడా చేయించలేని దయనీయ పరిస్థితిలో పాలన సాగిస్తున్నారు. తనకున్న అలవాటు ప్రకారం బటన్ నొక్కి చివరికి రైతులకు కేంద్రం ఇస్తోన్న నిధులను కూడా లాగేసుకుంటున్నారు. అని మండిపడ్డారు. రాష్ట్రంలో జగన్ మోహన్‌రెడ్డి రైతులను కూడా అరెస్టు చేస్తూ దుర్మార్గ పాలన సాగిస్తున్నారని భాజపా జాతీయ కార్యదర్శి వై సత్యకుమార్ ధ్వజమెత్తారు. వ్యవసాయ రుణాలు సక్రమంగా ఇవ్వడంలేదని, యాంత్రీకరణ అటకెకినకంచారని, ప్రకృతి, వైపరీత్యాల సమయంలో ముందస్తు జాగ్రత్తలను సూచించే వాతావరణ కూడా రాష్ట్రంలో లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఏడు సాగునీటి ప్రాజెక్టులను ప్రాధాన్య క్రమంలో తీసుకొని వాటి పూర్తికి సహకరిస్తామని ముందుకొచ్చినా సమగ్ర ప్రాజెక్టు నివేదిక పంపించే తీరిక కూడా జగన్ సర్కార్‌కు లేదని విమర్శించారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి కాకుండానే జాతికి అంకితం చేస్తున్నట్లు తన సొంత పత్రికల్లో ప్రకటనలు వేసుకోవడం సిగ్గుచేటన్నారు. పోలవరం ప్రాజెక్టు కింద అంచనాలు పెంచి నిధుల కోసం కేంద్రానికి వినతులు ఇస్తున్నారని. కేంద్రం నంచి రూ.55 వేల కోట్ల నిధులు మంజూరైతే అందులో పదివేల కోట్ల రూపాయలను కాజేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. జే టాక్స్ పేరిట అందరిపై అదనపు భారం మోపుతున్నారని మాజీ మంత్రి కామినేని శ్రీనివాసరావు విమర్శించారు.

# మన ప్రభుత్వ పాఠశాలలకు అంతర్జాతీయ ఖ్యాతి

## - యుఎస్,జపాన్‌లలో మన విద్యావిధాన ప్రతిభను చాటిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు: సిఎం జగన్



**విజయవాడ ఫిబ్రవరి 13 ప్రభాతవార్త ప్రతినిధి :** మన ప్రభుత్వ పాఠశాలలకు అంతర్జాతీయ ఖ్యాతి లభిస్తోందని సీఎం జగన్ స్పష్టం చేస్తున్నారు.. విద్యారంగంలో మనం తీసుకుని వచ్చిన మార్పులను సామాన్య, మధ్యతరగతి పిల్లలు అందిపుచ్చుకుంటున్నారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నాం. మన బడి పిల్లలు అంతర్జాతీయ స్థాయి సదస్సుల్లో పాల్గొంటున్నారు. ఇది ఏపీ సీఎం జగన్ తన లేఖలు ద్వారా ప్రజలకు తెలియజేస్తున్న కీలకంశం, ఆయన అన్నట్లుగానే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మంచి ఫలితాలు సాధిస్తున్నారు. సీఎం జగన్ లేఖారూపంగా తెలుపుతున్న సమాచారం, విద్యాశాఖ, సీఎంవో వర్గాల సమాచారాన్ని అనుసరించి సరైన సదుపాయాలు కల్పిస్తే తామెంతో అద్భుతంగా రాణించగలమని రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు నిరూపిస్తున్నారు. జాతీయ స్థాయిలోనే కాదు. అంతర్జాతీయ స్థాయిలోనూ ఇప్పుడు వీరు తమ ప్రతిభను చాటుతున్నారు. నాడు నేడు పథకం కింద ప్రభుత్వ పాఠశాలలను అద్భుతంగా తీర్చిదిద్ది, విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక సౌకర్యాలను రాష్ట్ర ప్రభుత్వం కల్పించింది. దీంతో అక్కడి సైన్స్ ల్యాబ్స్ నిష్ణాతులైన ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో కేంద్ర ప్రభుత్వ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం నిర్వహించే ఇన్‌స్పైర్ పోటీల్లో వారిప్పుడు తమ సత్తా చాటుతున్నారు. 2019 నుంచి 2022 విద్యా సంవత్సరం వరకు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ఏడుగురు విద్యార్థులు తమ సైన్స్ ప్రతిభతో జపాన్ సకురా పోటీలకు ఎంపిక కాగా, వీరిలో ముగ్గురు జపాన్‌లో పర్యటించి వచ్చారు. మరో నలుగురు వచ్చే మేలో జపాన్ వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. నిజానికి 2019కొ ముందు జాతీయ స్థాయి ఇన్‌స్పైర్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ 10వ స్థానంలో ఉంటే ఇప్పుడు 3వ స్థానానికి చేరుకుంది. గతంలో రెండు మూడేళ్లకు ఒక్కరు ఈ పోటీలకు ఎంపికపడమే గగనంగా ఉండే పరిస్థితి నుంచి ఇప్పుడు ఏటా ముగ్గురు నుంచి నలుగురు ఎంపికవుతుండడం విద్యా ప్రమాణాలు సదుపాయాల పెరుగుదలకు ఉపాధ్యాయుల శిక్షణ కారణమని విద్యావేత్తలు అభినందిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న విద్యార్థుల్లో 10 మంది గత సెప్టెంబరులో అమెరికా, యూఎన్‌ఓలో ప్రసంగించారు. ఇప్పుడే అదే స్థాయిలో స్ఫూర్తిదాయకంగా విద్యార్థులు జపాన్‌కు వెళ్లి ఏపీ విద్యా ప్రగతిని చాటుతున్నారు. ఇన్నోవేషన్ ఇన్ సైన్స్ పర్స్యూట్ ఫర్ ఇన్‌స్పైర్డ్ రీసెర్చ్ (ఇన్‌స్పైర్) పేరుతో కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం సైన్స్ పోటీలను నిర్వహిస్తోంది. దీనిద్వారా పాఠశాల స్థాయిలోని విద్యార్థులు తమ దైనందని జీవితంలో చూసిన సమస్యలకు పరిష్కారాలను చూపుతూ నమూనాలను తయారుచేయలి. ఇందుకోసం ఇన్‌స్పైర్ వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకుంటే ఆకర్షణీయమైన అంశాలపై ప్రాజెక్టు చేసేందుకు అవకాశం కల్పిస్తుంది. గత నాలుగేళ్లుగా 40 వేల మందికి పైగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రాజెక్టులు నమోదుచేస్తున్నారు. వీటి నుంచి రాష్ట్రస్థాయి పోటీలకు 400 వరకు ఎంపికవుతుండగా, జాతీయ పోటీలకు 40 నుంచి 45 ప్రాజెక్టులు ఎంపికవుతున్నాయి. జాతీయ పోటీల్లో రాష్ట్రం నుంచి ఇంత పెద్దస్థాయిలో విద్యార్థుల ప్రాజెక్టులు ఎంపికవడం ఇప్పుడే జరుగుతోంది. గత ఏడాది గుంటూరు జిల్లా అత్తోట జెడ్పీ స్కూల్ విద్యార్థిని పి కీర్తి వీధుల్లో కూరగాయలు అమ్ముకునే వారికి ఉపయోగపడే వెండర్స్ ఫ్రెండ్లీ సోలార్ కార్ట్‌ను రూపొందించింది. రూ.10 వేల ఖర్చుతో తయారుచేసిన ఈ బండిపై ఆకు కూరలు వారంరోజుల పాటు తాజా ఉంటాయిజ చిత్తూరు జిల్లా ఏఎల్‌పురం జెడ్పీ స్కూల్ విద్యార్థిని కె ప్రయణ దాదాపు 15 రోజులపాటు కూరగాయలు పాడవకుండా ఫ్రెష్‌గా నిల్వచేసుకునే గార్లిక్ బ్యాగ్‌ను రూపొందించింది. వెల్లుల్లి పేస్టును గోనె సంచికి పూసి తయారుచేసిన ఈ సంచిని నిపుణులు పరిశీలించారు.

# వసంత పంచమి పర్వదినానికి సర్వం సిద్ధం



నృత్యరీతులతో అలరిస్తున్న కళాకారిణులు

**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 12, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయంలో వేంచేసి యున్న శ్రీ మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం పున:నిర్మాణం ఈనెల 14నుండి 18 వరకు నిర్వహించనున్నామని ఆలయ ఇఓ కెఎస్ రామారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ధ్వజస్థంబ ప్రతిష్ట, స్వర్ణ శిఖర ప్రాణ ప్రతిష్ట, కుంభాభిషేకం తదితర కార్యక్రమాలు జరుగుతాయన్నారు. 14వ తేదీ ఉదయం 9 గంటలకు ఈ కార్యక్రమాలు ప్రారంభమవుతాయన్నారు. మధ్యాహ్నం 3 గంటల నుండి వాస్తు మండప ఆవాహన, వాస్తు హోమము, వాస్తుపర్యగ్నికరణ, క్షేత్రపాలకయోగిని నవగ్రహ సహిత ప్రధాన మండప ఆవాహనలు, అంకురారోహణము, అగ్ని మధనము, నీరాజనం, మంత్రపుష్పము జరుగుతాయన్నారు. 15వ తేదీన శాంతిపాఠము, గణపతిపూజ, కర్మణ పుణ్యాహావచనము, మంటపపూజలు, మంటపదేవతాహోమాలు, మూలమంత్ర హోమాలు, మధ్యాహ్నం 3 గంటలకు సంభారహోమములు, అంగహోమములు, మంటపపూజలు, నీరాజనం, మంత్రపుష్పం జరుగుతాయన్నారు. 16వ తేదీన శాంతిహోమం, పుణ్యాహావచనం, మంటపహోమాలు, అంగహోమాలు, జలాధివాసం, మధ్యాహ్నం 3గంటలకు అభివాస హోమాలు, మంటపపూజలు, నీరాజనం, మంత్రపుష్పం, 17వ తేదీన శాంతిపాఠము, గణపతిపూజ, పుణ్యాహావచనం, మంటపపూజలు, మంటప హోమాలు అంగహోమము, మధ్యాహ్నం 3 గంటలకు ధాన్యాధివాసము, ఫలాధివాసము, పుష్పాదివాసము, శయ్యాదివాసము, నీరాజనం, మంత్రపుష్పము, 18వ తేదీన శాంతిపాటము, గణపతిపూజలు, కర్మణ పుణ్యహావాచనము, అధివాసహోమాలు, గర్తన్యాసము, ధాతున్యాసము, బీజన్యాసం, రత్నన్యాసము, ముహూర్త సమయానికి యంత్రస్థాపనము, విగ్రహ ప్రతిష్టాపనము, కళాన్యాసము, కళాహోమములు, పూర్ణాహుతి, అవభృతము, కళ్యాణోత్సవము, ఆశీర్వచనములు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమాల్లో భక్తులెల్లరూ పాల్గొనాలన్నారు. ఈనెల 14వ తేదీన శ్రీ పంచమి సందర్భంగా వాగ్దేవి అయిన సరస్వతి దేవి అలంకారంలో దుర్గమ్మ భక్తులను అభయ ప్రధానం చేస్తుందని ఇఓ ఒక ప్రకటనలో తెలిపారు. మూలమూర్తితో ఉత్సవ మూర్తికి కూడా శ్రీ సరస్వతి మాత అలంకారం చేస్తామన్నారు. చిన్నరాజగోపురం వద్ద శ్రీ లక్ష్మిగణపతి స్వామివారి ఆలయం వద్ద శ్రీ పంచమి సందర్భంగా సరస్వతి మంత్ర హననము నిర్వర్తిస్తామని, భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఇఓ పేర్కొన్నారు. శ్రీ పంచమి రోజున స్కూల్, కాలేజి యూనిఫాంలో వచ్చిన విద్యార్థులకు వారి గుర్తింపు కార్డును చూసి దుర్గమ్మ దర్శనం అర్జున వీధిగుండా అనుమతిస్తామన్నారు. దర్శనం అనంతరం శ్రీ లక్ష్మి గణపతి స్వామి వారి ఆలయం వద్ద శ్రీ సరస్వతి అమ్మవారి రక్షాకంకణధారణ చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు అందజేయబోయే పెన్నులను అందించే దాతలు 14వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు ఆలయ కార్యాలయం నందు సంప్రదించాలన్నారు. ఈ సందర్భంగా పెద్దసంఖ్యలో వచ్చే భక్తులకు విద్యార్థులకు సులభంగా దర్శనమయ్యేలా చేసిన ఏర్పాట్లపై పశ్చిమ ఏసిపి మురళీకృష్ణారెడ్డి, ఆలయ కార్యనిర్వహక ఇంజనీర్ కెవిఎస్ఆర్ కోటేశ్వరరావు, సిఐ ద్వారంపూడి దుర్గాశేఖర్‌రెడ్డి తో కలిసి ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు మంగళవారం సమీక్షించారు.

# వైఎస్సార్సీ అభ్యర్థుల మరో జాబితా ఖరారుకు సీఎం జగన్ కసరత్తు

## సిఎం జగన్ కార్యాలయానికి రండన్న కబురుతో కదిలివచ్చిన పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీలు

**విజయవాడ,ఫిబ్రవరి13 ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో అధికార పార్టీ ఆయా నియోజకవర్గాల్లో ఇన్‌చార్జీలు(అభ్యర్థులు) మార్పు, చేర్పులపై తీవ్రస్థాయిలో కసరత్తు చేస్తున్నారు. పార్టీకి అత్యంత విధేయులుగా ఉన్న ఎంఎల్ఏలు, మంత్రులు నియోజకవర్గంలో జనసేన- టీడీపీ కూటమి బలీయమైన ఎన్ఆర్ఐ అభ్యర్థులను బరిలో దించుతుందనే అంశంపై సీఎం జగన్ కీలకంగా దృష్టి పెట్టారు. తాను ఎప్పటికే మార్పులు చేర్పులుతో టిక్కెట్లు కేటాయించిన మంత్రులు, మంత్రి వర్గ విస్తరణ తరువాతకు పార్టీకి అత్యంత విదేయుడిగా ఉన్న కొడాలి వెంకటేశ్వరరావు(నాని), గత ఎన్నికలో 800 ఓట్ల తేదా టీడీపీ అభ్యర్థిగా గెలుపొందిన వల్లభనేని వంశీ ప్రస్తుతం వైకాంగ్రెస్‌లోనే ఉన్నారు. కొడాలి నాని, వంశీ వైకాంగ్రెస్ టీడీపీ విమర్శలు దీటుగా కౌంటర్ ఇచ్చే పరిస్థితుల్లో ఉన్నారు. ఈ ఇద్దరి నాయకులను టీడీపీ మీడియా వ్యక్తిగతంశాలపై సామాజిక మాధ్యమాల్లో ట్రోల్ చేయడంతో దాంతో టీడీపీపై తీవ్ర ఘర్షణ వైఖరిని నాలుగేళ్ళ పూర్వకంగా కొనసాగిస్తున్నారు. ఈ నాయకులు ఇప్పటి అవకాశం చిక్కితే చంద్రబాబుపై తీవ్ర పదజాలంతో తెగబడుతుంటారు, ఒక దశలో వీరికి ఒక సామాజికవర్గపరంగా హెచ్చరికలు చేసారు. చంద్రబాబు అనుచరణ గణం తమ వ్యక్తిత్వాన్ని తొలుత హననం చేసిన తరువాతనే తాము అదే స్థాయిలోనే స్పందిస్తామని కొడాలి నాని స్పష్టం చేసారు. ఈ క్రమంలో వంశీ ప్రాతినిధ్యం వహిస్తున్న గన్నవరం, నాని ప్రాతినిధ్యం వహిస్తున్న గుడివాడలో ఎన్ఆర్ ఐలను పోటీలోకి దించుకుతుంది. వారి దీటుగా నాని, వంశీ పోటీకి సిద్దంగా ఉన్నారు. సీఎం జగన్ వారినికి ఈ రెండు నియోజకవర్గాలో అనుకూల, ప్రతికూలతపై ఆరా తీసారంటున్నారు. అంతే విజయం తిరిగి వారిదేనని, ఈ విషయంలో ప్రజాభిప్రాయం ద్వారా సీఎం జగన్ సమాచారం నాని, వంశీకి తెలిపినట్లు ప్రచారం జరుగుతుంది. ఇక వైకాంగ్రెస్‌లో పలు లోక్‌సభ. అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్‌చార్జీలు మార్పు ప్రక్రియ సోమవారం కొనసాగింది. మార్పులు చేర్పులు చేయనున్న నియోజకవర్గాలకు సంబంధించి ఎమ్మెల్యేలకు తాడేపల్లి నుంచి పిలుపు వచ్చింది. పలువురు ఎంఎల్ఏలకు సీఎం జగన్ ముందస్తుగా సమాచారం ఇవ్వడంతో పాటు, వారితో అత్యంత బుజ్జగింపు వైఖరితో మాట్లాడాంటున్నారు. ఇప్పటికే 6 జాబితాలు ప్రకటించి 31 మంది సిట్టింగన ఎమ్మెల్యేలు, 8మంది ఎంపీలపై వేటు వేసిన ముఖ్యమంత్రి జగన్ మరి కొంతమందిపై వేటు వేసేందుకు సిద్ధమవుతున్నారు., కర్నూలు సిట్టింగ్ ఎంఎల్ఏను హఫీజ్‌ఖాన్ మార్చి మాజీ ఎంఎల్ఎ అభ్యర్థిత్వాన్ని పరిశీలిస్తున్నారు. కనిగిరి ఎమ్మెల్యే స్థానంలో వేరొకరిని ఇటీవల సీఎం జగన్ మార్చారు. అయితే ఆయన తనకు మరోచోటులో సీటింగ్ కేటాయించాలన్నారు. మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డి తనకుమారుడికి ఒంగోలు ఎంపీ టిక్కెట్టు ఇవ్వాలని, తాను సూచించిన వారికి ఎంఎల్ఏ ఇవ్వాలనే ప్రచారం జరుగుతుందని, అయితే ఈ అంశాన్ని ఆయన ఖండిస్తున్నారు. తాను సీఎం జగన్‌తో ఉంటానని, పార్టీ నిర్ణయాలు ప్రశ్నించనంటున్నారు. కొండెపి అభ్యర్థిగా ఆదిమూలపు సురేష్‌ను సీఎం జగన్ నిలపడంతో కొంత ఇబ్బంది పద్దా, ఇక్కడ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తానని బాలినేని అంటున్నారు. ఎర్రగొండ బాలెం, సంతనూతలపాడు నియోజకవర్గాల అభ్యర్థులను గెలిపించుకుని తీసుకుని వస్తానని బాలినేని అంటున్నట్లు సమాచారం. తాను అధిష్టానాన్ని విమర్శించినట్లు సామాజిక మాధ్యమాల్లో వస్తున్నవి నిజాలు కాదని బాలినేని స్పష్టం చేస్తున్నారు. మొత్తమ్మీద వైకాంగ్రెస్ టిక్కెట్లు రాని వారిని సీఎం జగన్ బుజ్జగిస్తున్నారు.

# విశాఖ వచ్చేదాకా హైదరాబాద్ రాజధానిగా ఉండాలి: మీడియాతో వైవి సుబ్బారెడ్డి

**విజయవాడ,ఫిబ్రవరి13,ప్రభాతవార్తప్రతినిధి:** వైసీపీ అధికారంలోకి వచ్చాక విశాఖను పరిపాలన రాజధానిగా అనుకున్నాం. కానీ దానిపై న్యాయపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం అని వైవీ సుబ్బారెడ్డి అన్నారు. విశాఖ రాజధానిపై వైసీపీ నేత వైవీ సుబ్బారెడ్డి మంగళవారం మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ,సామాజిక మాధ్యమాలు ట్రోల్స్ లో సంచలన వ్యాఖ్యలు చేశారు. విశాఖ రాజధానిగా వచ్చేంత వరకు ఏపీకి కూడా హైదరాబాద్ రాజధానిగా కొనసాగితే బాగుంటుందని అన్నారు. గత ప్రభుత్వంకూడా అమరావతిలో తాత్కాలిక రాజధానినే నిర్మించారని, రాజధాని నిర్మించే స్తోమత ప్రసుత్తం ఏపీలో లేదని అన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక విశాఖను పరిపాలన రాజధానిగా అనుకున్నాం. కానీ, దాని పై న్యాయపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం అని వైవీ సుబ్బారెడ్డి అన్నారు. న్యాయపరమైన చిక్కులు ఎప్పుడు వీడుతాయో తెలియదు.. ఎన్నికల తర్వాత జగన్ మోహన్ రెడ్డి దానిపై వివరణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. విశాఖ రాజధాని అయ్యేంత వరకు ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ కొనసాగాలని నా భావన అని సుబ్బారెడ్డి అన్నారు. ఎన్నికల ముందు నుంచే విశాఖపట్టణం రాజధానిగా పాలన చెయ్యడానికి సిద్ధం ఉన్నాం.. కానీ, ఇక్కడ ఉద్యోగులు గురించి ఆలోచించాలి. ఈరోజుకీ హైదరాబాద్ నుంచే ఉద్యోగులు వచ్చి ఇక్కడ పనిచేస్తున్నారు. మనకంటూ ఓ రాజధాని లేదు.. విశాఖ రాజధానిగా న్యాయపరమైన చిక్కులు లేకుండా పరిపాలన సాగించే వరుకు ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ ఉండాలని వైవీ సుబ్బారెడ్డి అన్నారు. గత ప్రభ్వుతం వైఫల్యం కారణంగా రాష్ట్రానికి రాజధాని లేకుండా పోయిందని విమర్శించారు. ఒక్కరోజులో విశాఖను రాజధానిగా తరలించలేము... సీఎం ఒక క్కడే ఉంటే సరిపోదు.. దానికి సంబంధించి సీఎంతో పాటు ఉద్యోగులు, అధికారులు రావాలి. వారికి సౌకర్యాలు కల్పించాలి. అందుకే ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ లో ఉండాలని కోరుతున్నాము. మళ్లీ వచ్చేది వైసీపీ ప్రభుత్వమే.. వచ్చే చట్టసభల్లో దీనిపై పోరాటం చేస్తామని వైవీ సుబ్బారెడ్డి అన్నారు. విశాఖను మజిలీ పరిపాలనా రాజధానిగా చేయాలనే ఏపీ ప్రభుత్వ ఆలోచనలకు తరచు న్యాయస్దాన పరంగా ఇబ్బందులు ప్రత్యార్ది వర్గాల నుంచి ప్రభుత్వానికి ఎదురవుతున్నాయి. అమరావతి అభివృద్దిలో ఆ ప్రాంగంలో కార్పోరేషన్, మున్సిపాలిటీ ఏర్పాటును రైతులు వ్యతిరేకిస్తున్నారు. అంతేకాకుండా అక్కడ ప్రభుత్వ భూముల్లో పేదలకు ఇళ్ళపట్టాలు ఇస్తున్నాయి. న్యాయస్దానం పరంగా ఇబ్బందులు ఎదురయ్యాయి.

# ఇక 'బిసి బంధు' బంద్!

## దరఖాస్తు చేసుకున్న 3.60 లక్షల మంది ఆందోళన

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 'బిసి బంధు' పథకాన్ని తెలంగాణ ప్రభుత్వం పక్కన పెట్టింది. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం వచ్చిన నేపథ్యంలో అందుకు అనుగుణంగా ప్రాధాన్యతల్లో మార్పులు చేస్తోంది. ఇందులో భాగంగా బిసి బంధు పథకాన్ని ప్రక్షాళన చేసి కొనసాగించాలా లేక దీన్ని రద్దుచేసి, ఆ స్థానంలో మరో కొత్త పథకం తేవాలా అనే విషయమై పరిశీలన చేస్తున్నట్లు సమాచారం. దీంతో పథకం కోసం దరఖాస్తు చేసుకుని ఎదురుచూస్తున్న 3.60 లక్షల మంది అర్హులైన లబ్ధిదారులకు నిరాశే ఎదురైంది. బిసి వర్గాల్లోని కుల, చేతి వృత్తిదారులకు యంత్ర పరికరాలు, ముడిసరుకుల కొనుగోలు నిమిత్తం పూర్తి సబ్సిడీతో లక్ష రూపాయల వరకూ ఆర్థిక సహాయం అందించే ఉద్దేశంతో గత ప్రభుత్వం ఈ బిసి బంధు పథకాన్ని అసెంబ్లీ ఎన్నికలకు ముందు అందుబాటులోకి తెచ్చింది. ఈ పథకం నిమిత్తం రాష్ట్రవ్యాప్తంగా 5,28,862 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీటిలో బిసి ఎ నుండి 2,66,000 దరఖాస్తులు, బిసి బి నుండి 1,85,136 దరఖాస్తులు, బిసి డి నుండి 65,310 దరఖాస్తులు, ఎంబిసిల నుండి 12,415 దరఖాస్తులు వచ్చాయి. ఈ దరఖాస్తుల పరిశీలన తదుపరి 4.13 లక్షల మందికి బిసి బంధు పథకానికి అర్హులుగా అధికారులు లెక్క తేల్చారు. అర్హులైన వీరందరికీ ప్రతీ నెల 15వ తేదీన ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించడంతోపాటు, ఈ పథకాన్ని నిరంతరం కొనసాగించనున్నట్లు ప్రకటించింది. ఇందులో భాగంగా తొలి విడత గత యేడాది జూలై 15న ఈ పథకాన్ని ప్రారంభించింది. ఎన్నికల ముందు వరకూ దాదాపు 40 వేల మందికి ఆర్థిక సహాయం అందించింది. ఇంకా 3.60 లక్షల మంది అర్హులకు ఈ పథకం కింద ఆర్థిక సహాయాన్ని విడుదల చేయాల్సి ఉంది. అయితే తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం దీన్ని పెండింగ్‌లో పెట్టడంతో లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# అగ్రి కార్పొరేషన్ల ఎండిలకు ఉద్వాసన?

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పాలనా పరమైన వాటిల్లో మార్పులపై ఇప్పటికే దృష్టి సారించింది. ఇందులో భాగంగా వ్యవసాయ శాఖకు సంబంధించి వివిధ కార్పొరేషన్లకు ప్రస్తుతం మేనేజింగ్ డైరక్టర్లుగా ఉన్న వారికి పదవీ గండం పొంచి ఉన్నట్లు తెలియవచ్చింది. వారితో పాటు సంబంధిత కార్పొరేషన్లకు జనరల్ మేనేజర్లను కూడా బదిలీ చేసే ఆలోచనలో రేవంతరెడ్డి సర్కార్ ఏర్పాట్లు చేస్తోంది. వ్యవసాయ శాఖలో ప్రధానంగా తెలంగాణ రాష్ట్ర మార్కెటింగ్ ఫెడరేషన్ (మార్క్‌ఫెడ్), ఆయిల్ ఫెడ్, ఆగ్రోస్, విత్తనాభివృద్ధి సంస్థ, హాకా, వేర్ హౌసింగ్ లాంటి కార్పొరేషన్లు ఉన్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, తర్వాత కూడా వీటిల్లో కొన్నింటికి ఐఏఎస్‌లు ఎండీలుగా ఉన్నారు. అయితే గత కేసీఆర్ ప్రభుత్వ హయంలో మాత్రం ఐఏఎస్‌లు కాని వారిని వివిధ కార్పొరేషన్లకు ఎండీలుగా నియమించి వారినే కొనసాగించింది. గత ప్రభుత్వ హాయంలో మార్క్‌ఫెడ్‌కు సత్యనారాయణరెడ్డిని ఎండీగా నియమించింది. అలాగే వేర్ హౌసింగ్ కార్పొరేషన్‌కు ఎండీగా జితేందర్‌రెడ్డి, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ఎండీగా కేశవులు, ఆగ్రోస్ ఎండీగా రాములు, హాకా, ఆయిల్ ఫెడ్‌కు ఎండీగా సురేందర్ ఉన్నారు. తాజాగా రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం రావడంతో ప్రస్తుతం వ్యవసాయ శాఖకు సంబంధించిన కార్పొరేషన్లలో ఎండీలుగా పని చేస్తున్న వారి గురించి సమాచారాన్ని సేకరిస్తోంది.

# నల్లా చట్టాలపై 16న నిరసనలు

## కాంగ్రెస్ సీనియర్ నేతలు జగ్గారెడ్డి, కోదండరెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** దేశంలో మోడి ప్రభుత్వం తెచ్చి నల్ల చట్టాలను నిరసిస్తూ ఈనెల 16వ తేదిన ఇందిరాపార్కు వద్ద నిరసన తెలుపాలని కాంగ్రెస్ పార్టీ పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా మంగళవారం గాంధీభవన్‌లో కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షులు కోదండరెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో పిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు అన్వేష్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోదండరెడ్డి మాట్లాడుతూ నల్ల చట్టాలను తెచ్చి రైతులను మోసం మోడి మోసం చేశారన్నారు. రైతుల ఆందోళనతో వెనక్కి తీసుకుంటున్నామని అన్నారు.

# నేడు హైదరాబాద్‌లో పోలీసు కొలువుల జాతర

15వేల మందికి నియామకపత్రాలు అందజేత

ఉదయం గం.10-30 నుంచి

రాత్రి గం. 9-00 వరకు ట్రాఫిక్ ఆంక్షలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** నగరంలోని ఎల్‌బి స్టేడియంలో బుధవారం నాడు పోలీసు కొలువులకు ఎంపికైన 15 వేల మందికి పైగా అభ్యర్థులకు సిఎం రేవంత్ రెడ్డి నియామక పత్రాలు అందజేయనున్న నేపథ్యంలో స్టేడియం పరిసరాలలో ఉదయం పదిన్నర గంటల నుంచి రాత్రి తొమ్మిది గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. సిటీ ట్రాఫిక్ చీఫ్ విశ్వప్రసాద్ ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. ఆంక్షల వివరాలు ఇలావున్నాయి. 1. పబ్లిక్ గార్డెన్స్ నుంచి బిజెఆర్ విగ్రహం చౌరస్తా వరకు వచ్చే వాహనాలను నాంపల్లి వైపు మళ్లిస్తారు. 2. బషీర్‌బాగ్ చౌరస్తా నుంచి ఏఆర్ పెట్రోల్ బంక్ మీదుగా పబ్లిక్ గార్డెన్స్ వైపు వచ్చే వాహనాలను ఆ మార్గంలో అనుమతించరు. ఈ వాహనాలను నేరుగా బిజెఆర్ చౌరస్తా మీదుగా గన్‌ఫౌండ్రివైపు మళ్లిస్తారు. 3. సుజాత హై స్కూల్ నుంచి ఖాన్ లతీఫ్ ఖాన్ వైపు వచ్చే వాహనాలను ఆ మార్గంలో అనుమతించరు. ఈ వాహనాలను సుజాత స్కూల్ జంక్షన్ నుంచి నాంపల్లి వై పు మళ్లిస్తారు. పంజాగుట్ట, ఖైరతాబాద్ చౌరస్తా, సోమాజిగూడ అవకాశాలున్నాయి.



భారతం నుంచి భాగవతం వరకు కావ్యాలన్నీ ఆ అమ్మవారిని సుత్తించాకే రచన ఆరంభించారు. నన్నయ్య నుంచి పోతన వరకు ఆ అమ్మను కీర్తించాకే కవిత్వం సాగించారు. మాటలకందని మహిమాన్విత మూర్తి



అర్థం సరస్వతీదేవిది జ్ఞానకాంతి. ఆ కాంతి ప్రసరిస్తే జన్మజన్మల అజ్ఞానం అతరిస్తుంది. మహాకవి కాళిదాసు అందుకు నిదర్శనం. తెల్లని పద్మంలో ఆసీనురాలై ఉండే వాగ్దేవి వీణ, పుస్తకం, జపమాల, అభయముద్రలను ధరించి ఉంటుంది. ఆమె అసురులను సంహరించే దేవి కాదు. అజ్ఞాన సంహారిణి. ఆ సంహరణ ఆయుధాలతో కాదు జ్ఞానకాంతితోనే సాధ్యమవుతుంది. అందుకే ఆ దేవి ఆయుధాలు ధరించదు. జ్ఞానకాంతి ఉంటే. ఏ ఆయుధాలూ అవసరం లేదని సరస్వతీదేవి స్పష్టం చేస్తుంది. స్వచ్ఛతే సరస్వతీ తత్త్వం శుద్ధ,సత్త్వ స్వభావులకు, సరళ హృదయులకు మాత్రమే జ్ఞానం ప్రాప్తిస్తుదని ఆ తల్లి ధవళవర్ణ ప్రకాశం ప్రబోధిస్తుంది. శంకరాచార్యులు, పోతన అలాంటి నిర్మలాత్ములు కనుకనే ఆ దేవి తన

# చదువుల తల్లి పుట్టినరోజు వసంత పంచమి

సరస్వతీదేవి. ఆ పరాశక్తి వాగ్దేవిగా ఆవిర్భవించిన **మాఘశుద్ధ పంచమి చదువులతల్లి జయంతి, వసంత పంచమి.** బ్రహ్మదేవునికి సృష్టి రచనకు అవసరమైన సృజనాత్మక శక్తిని ఆ అమ్మే ప్రసాదించిందని పురాణాలు చెబుతున్నాయి. వేదాలకు సైతం సరస్వతీదేవినే తల్లిగా భావిస్తారు. 'వేదమాత' అన్న పిలుపే అందుకు ఆధారం. ప్రతిభ, ప్రజ్ఞ, ధారణ,వాక్ సంపద ఆ శారదాదేవి వల్లే కలుగుతాయని శాస్త్ర వచనం. ఆమె ప్రణవ స్వరూపిణి. ఆధ్యాత్మిక, లౌకిక విద్యలకు కూడా ఆ దేవి అధిష్టాన దేవత, సంగీత సాహిత్యాలూ ఆ తల్లి ప్రసాదితాలే. అలాగే లలితాదేవి స్వరూపమైన ఆ సరస్వతి కరుణతోనే లలిత కళల్లో రాణించగలరు. జ్ఞానశక్తికి ప్రతిరూపమైన సరస్వతి మన కనుబొమ్మల మధ్య ఉంటుంది. నీటి ప్రవాహాన్ని 'సరస్' అంటారు. ప్రవహించే గుణం కలిగిన సరస్వతి తనను ఆరాధించే భక్తుల్లో జ్ఞానాన్ని ప్రవహింపచేస్తుందని ప్రగాఢ విశ్వాసం.

**ఆ తల్లి జ్ఞానకాంతి ప్రసరిస్తే...**

'సరః' అంటే కాంతి అని కూడా

కరుణాకటాక్షాలను వారిపై కురిపించింది. వేదాల విభజన, పురాణాల క్రమబద్ధీకరణ అనే మహత్కార్యాలను ఆరంభించే ముందు..వ్యాసుడు వాల్మీకిమహర్షి వద్దకు వెళ్లాడు. ఆయన ద్వారా సరస్వతీ మంత్రాన్ని పొంది, గోదావరి తీరంలో ఆ తల్లిని ఉపాసించాడు. ఆ పుణ్యక్షేత్రమే వ్యాసపురి. అదే జ్ఞానసరస్వతిగా అమ్మవారు కలువైన బాసర క్షేత్రంగా ప్రసిద్ధమైంది.

**అమ్మ వాహనం ఏం చెబుతుందంటే....**

సరస్వతీదేవి వాహనం హంస. నీరు కలిసిన పాలలో.. నీటిని విడిచి, పాలను మాత్రమే స్వీకరిస్తుంది హంస. మనం కూడా నిత్యానిత్య విచక్షణలో మెలగాలని,పాలలాంటి పారమార్థిక జ్ఞానాన్ని గ్రహించి, నీళ్లలాంటి లౌకిక విషయాలను విడనాడమని హంస ధర్మం సూచిస్తోంది. విద్యాధిదేవత సరస్వతీ దేవిని తెల్లని పూలతో పూజించటం ఆనవాయితీ వ్యాస విరచిత మహాభాంతాన్ని నన్నయ్య, శ్రీపంచమి రోజే తెలుగులో అనువదించటానికి శ్రీకారం చుట్టినట్లు చరిత్ర చెబుతోంది. సదా విద్యాబుద్ధులను సమృద్ధిగా ప్రసాదించాలని వసంత పంచమి శుభదినాన ఆ జ్ఞానసరస్వతిని ప్రార్థిద్దాం ! □

**చెలి చిట్కా**

మిరప కాయలను పొడికొట్టేటప్పుడు అందులో కొన్ని చుక్కలనూనె వేస్తే కారం ఎఱ్ఱనిరంగు వస్తుంది. □

# ప్రేమే మాకు మూలధనం

**ప్రేమలోని మాధుర్యం ప్రేమించే మనసులకే తెలుస్తుంది. అంటూ ప్రపంచ వ్యాప్తంగా ప్రేమికులు ఎంతో ఆంనదంతో ఉత్సాహంతో జరుపుకునే పండుగ ప్రేమకుల దినోత్సవం. ఇది ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 14వ తేదీన జరుపుకుంటారు.**

రోమ్ నివాసి వాలైంటైన్ జ్ఞాపక చిహ్నంగా జరుపుకునే ప్రేమకుల దినోత్సవం వెనుక ఎంతో ఉత్కంఠ భరిత కథ ఒకటి దాగి వందని ప్రపంచ ప్రేమికులందరూ విశ్వసిస్తారు. క్రీసు పూర్వం 270లో రోమ్‌ని పరిపాలించే క్లాడియస్ కూతురు వాలెంటైన్ అనే వ్యక్తి పట్ల ఆకర్షితురాలవుతుంది. వాలెంటైన్ చెప్పే ప్రేమ ఉపన్యాసనాలు యువతలో ఎంతో పేరు. ప్రఖ్యాతుల పట్ల ఈర్ష్యద్వేషాలతో క్లాడియస్ యువతను చెడుదోవ పట్టిస్తున్నాడని నేరం మోపి వాలైంటైన్‌ను ఫిబ్రవరి 14న ఉరితీయడం జరిగింది. ఈ ఘటన రోమ్ చరిత్రలో ఒక అధ్యాయంగా లిఖించబడింది. ఈ సంఘటన జరిగిన 20 సంవత్సరాల తర్వాత అప్పటి పోప్ 'గెలాసియస్నో' వాలంటైన్ మరణించిన రోజుగా ప్రకటించటం జరిగింది. అప్పటి నుండి అమెరికా,



కెనడా మెక్సికో యుకె. ఆస్ట్రేలియా, ఇటలీ, డెన్మార్క్, జపాన్ లాంటి దేశాలలో అత్యంత ఉత్సాహగా ఈ పండుగను జరుపుకోవటం అనవాయితీగా మారింది. పాశ్చాత్య దేశాల ప్రభావంగా భావించే భారత దేశం లాంటి కొన్ని దేశాలలో ఈ పండుగను వ్యతిరేకిస్తున్నారు. వివిధ దేశాల్లో ఈ పండుగను జరుపుకునే విధానం విభిన్నంగానూ, విచిత్రంగా గోచరిస్తుంది. జర్మనీలో వాలెంటైన్స్ డే రోజున పంది బొమ్మ ఉన్న గ్రీటింగ్‌కార్డు ఇచ్చి పుచ్చుకోవడం శుభంగా భావిస్తారు. అంతేకాక పంది బొమ్మలకు, కేసులకు ఆ రోజు మంచి డిమాండ్ ఉంటుంది. అర్జెంటైనా దేశంలో విభిన్నంగా జూలై 13 నుండి 20 వరకు వాలెంటైన్ వీక్ జరుపుతారు. కొరియాలో దీనిని వైట్ డేగా పిలుస్తారు. వాలెంటైన్ డే వీక్‌లో మొదటి రోజున అంటే. ఫిబ్రవరి 7 రోజ్‌డే 9న ప్రోజ్‌డే 9న చాక్లెట్ డై 10న టెడ్డీ డే 11న ప్రామిస్‌డే 12న హగ్‌డే 13న కిస్‌డే, 14న వాలెంటైన్స్ డేగా జరుపుతారు.

ప్రేమికుల రోజును వ్యతిరేకించే వాళ్లలో దక్షిణ భారతదేశం కంటే ఉత్తర భారతదేశంలో ఎక్కువ అని సర్వేల వల్ల తెలింది. ఉత్తరప్రదేశ్‌లో ఫిబ్రవరి 14న మాతృపితృ పూజ నిర్వహించడం జరుగుతుంది. అలాగే మహారాష్ట్రలో, ఈ రోజు భగత్‌సింగ్‌ను ఉరితీసిన రోజు కాబట్టి 'బ్లాక్ డే'గా జరుపుకుంటారు.

ఈ రోజున భారతదేశంలో భజరంగ్ దళ్



కార్యకర్తలు ప్రేమికులు ఎవరైనా రోడ్ల మీద పార్కులలోను కనిపిస్తే వారికి అక్కడికక్కడే పెళ్ళి జరిపించేయడం అనేక వివాదాలకు కారణ

మవుతుంది. అంతేకాక ప్రేమికుల రోజున ధరించే డ్రస్ కూడా ఆయా రంగులనుబట్టి సందేశాన్ని ఇచ్చేలా ప్రేమికులు ఏర్పాటు చేసుకున్నారు. పింక్ -ప్రపోజ్, బ్లూ-వెల్‌కమ్ అప్లికేషన్స్, ఆరంజ్-ఆల్రెడీ ఇన్‌లవ్, బ్లాక్-నాట్ ఇంట్రస్ట్, ఎల్లో-లవ్ ఫెయిల్, గ్రీన్-ప్రేమ అంగీకారం, వైట్-డబుల్ సైడ్.

గుండెల నిండా దాచుకున్న ప్రేమను అవధుల ులేని, అడ్డంకులు రాకూడదని ప్రేమను మనస్సును ఉక్కిరి బిక్కిరి చేస్తే ప్రేమ భావాలను కులమత జాతి, మత బేధాలులేని విధంగా ఆనందంతో వ్యక్తపరిచే అద్భుతమైన రోజు ప్రేమికులరోజని చెప్పవచ్చు. సృష్టిలో ప్రేమించబడని స్త్రీ కాని, పురుషుడు కాని ఉండరనటంలో ఏ మాత్రం అతిశయోక్తి కాదు. అనిర్వచనీయమైన అనుభూతిని, మధుర జ్ఞాపకాన్ని జీవితాంతం మనస్సు పుటల్లో లిఖించుకునే ప్రణయ సంజీవిని ప్రేమికులరోజు.

**- రేపాక రఘునందన్**

# నులివెచ్చని బహుమతి

ప్రేమికులూ, దంపతులూ తమ ప్రేమనీ ఆప్యాయతనీ తెలపడానికి ఇచ్చిపుచ్చుకునే నులివెచ్చని బహుమతి. ఇంతకీ టెడ్డీని ఎందుకిస్తారో మీకు తెలుసా.. మనసైనవాళ్లు దూరంగా ఉన్నప్పుడు సుత్తిమెత్తని టెడ్డీని హత్తుకోగానే దగ్గరగా ఉన్న ఫీలింగ్ కలుతుంది. అందుకే ప్రేమ వ్యక్తీకరణకు టెడ్డీ అందమైన కానుక. అయితే గులాబీల్లానే టెడ్డీ రంగులకీ బోలెడు అర్థాలు. ఎరుపు ప్రేమ గాఢతనీ, గులాఈ అంగీకారాన్నీ తెలియజేస్తే, నారిజం రంగు టెడ్డీ ఆనందానీనన త్వరలో ప్రపోజ్ చేయనున్నారనీ సూచిస్తుందట. ఆకుపచ్చ టెడ్డీ ఇస్తే మాత్రం మీ కోసం ఎంతకాలమైనా వేచి ఉంటానని అర్థం. నీలి రంగు



టెడ్డీ ఇచ్చారంటే మిమ్మల్ని పిచ్చిపిచ్చిగా ప్రేమించేస్తున్నారనీ మీరు దొరకడమే అదృష్టంగా భావిస్తున్నారనీ అర్థం చేసుకోవాలి. వైట్ టెడ్డీ ఇస్తే మాత్రం వేరొకరితో కమిట్ అయినట్టే. ఇక, బ్రౌన్ కలర్.. మీరు అవతలి వాళ్ల మనసును బాధపెట్టారనే దానికి సంకేతం కాబట్టి మీరు అందుకునే లేదా ఇచ్చే టెడ్డీ రంగుల్లోని అంతర్థాన్నీ తెలుసుకుని మరీ ఇవ్వండి.

# మనసుకు హాయి..

వేయి మాటలు చెప్పలేని భారాన్ని ఒక్క కౌగిలింత చెప్పగలుగుతుందంటారు. ప్రేమ, బాధ, ఓదార్పు, సంతోషం లాంటి మనసులోని భావాలను వ్యక్తపర్చడానికి ఇంతకన్నా శక్తిమంతమైనది ఏముంది? అందుకే ఈ నులివెచ్చని కౌగిలింత పాముఖ్యతను వాలెంటైన్స్ డే సందర్భంగా తెలుసుకుదాం..

◆ మాటలెన్ని చెప్పినా.. మనసైన వారిని హత్తుకుంటే కలిగే మధురానుభూతే వేరు. ఎంత బాధ అయినా సరే దూదిపింజలా ఎగిరిపోతుంది. ఈ ఉరుకుల పరుగుల జీవితంలో భార్యాభర్తలు ఒకరికొకరు మనసు విప్పి మాట్లాడుకునే సమయమే తగ్గింది. దీంతో ఇద్దరి మధ్య అభద్రత చేరి మరింత దూరాన్ని పెంచేస్తుంది. దాన్ని దూరం చేయాలంటే ముందు భాగస్వామికి ఓ గట్టి హగ్ ఇచ్చి చూడండి.

◆ కోపాలు, అలకలూ, అపార్థాలూ దాంపత్యంలో సహజమే. తప్పు ఎవరిదైనా సరే వాదనలు ఆపి, ఒక్క క్షణం నిండు హృదయంతో మీ భాగస్వామిని హత్తుకోండి. ప్రేమగా మాట్లాడండి. వారి మనసు స్థిమితపడుతుంది. దాంపత్య బంధం దృఢపడటానికి ఇదో తిరుగులేని ప్రేమాయుధం.



◆ ఓ సినిమాలో హీరో జంతర్ మంతర్ చూమంత్ర కాళీ.. అందర్ ధరద్ దెబ్బకు ఖాళీ అంటూ తన కౌగిలింతల చికిత్సతో ఎదుటివారిలో ఒత్తిడిని, ఆందోళనను తగ్గిస్తాడు. నిజంగానే ఈ కౌగిలింత దివ్య ఔషధమే. స్నేహితులు, బంధువులూ చివరికి మనం పెంచుకునే కుక్కపిల్లకైనా సరే కృతజ్ఞతలు చెప్పాలన్నా, అభినందించాలన్నా ఓ చిన్న కౌగిలింత చాలు. మరి దూరంగా ఉన్న మన ప్రియమైన వారికో అంటారా? వర్చువల్ కౌగిలింతలనైనా పంపండి. సంతోషపడిపోతారు. □

# ఇంట్లోనే పాప్‌కార్న్ !

సినిమాకి వెళ్లాలంటే ఇంటర్వెల్లో పాప్‌కార్న్ ఉండాల్సిందే లేదంటే.. ఏదో వెలితిగా, చక్కగా ఉంటుంది. ఈ పేలాలు థియేటరుకే పరిమితం కాదు. ఇంట్లోనూ ఇష్టంగా తినేస్తాం. అంత ఇష్టమైన పాప్‌కార్న్ బయట కొనుక్కుంటే. ప్యాకెట్ తెరిచాక వెంటనే తినేయాలి. లేదంటే క్రిస్పీనెస్ ఉండదు. సాగినట్లవుతాయి. అంతకంటే ముఖ్యంగా.. అవి



నిలవుండేందుకు రసాయనాలు ఉపయోగిస్తారు. అలాంటి ఇబ్బందులు లేకుండా ఇంట్లోనే చేసుకుంటే బాగుంటుంది కదూ! ఎలాగంటారా.. ఎండు మొక్కజొన్న గింజలు కొన్నిటిని ఒక పాత్రలోకి తీసుకుని.. అందులో ఆలివ్ నూనె లేదా వెన్న, కొంచెం ఉప్పు వేసి కలియ తిప్పాలి. వీటిని అవెన్‌కు అనుకూలమైన పేపర్ బ్యాగ్‌లో వేసి, చివర్లో మూసేయాలి. ఇప్పుడు అవెన్‌లో పెట్టి, నిమిషం పాటు ఉంచితే సరి. ఘుమఘుమలాడే వేడి వేడి పాప్‌కార్న్ సిద్ధం. ఇక తిని ఆనందించడమే తరువాయి. □

# చర్మానికి, జుట్టుకు గుడ్డు పెంకులు..

**గుడ్డు.. ఆరోగ్యానికి ఎంతో మంచిదనన విషయం తెలిసిందే. అయితే గుడ్డు పెంకుల వల్ల కూడా ఎన్నో ప్రయోజనాలుంటాయి.** ప్రత్యేకించి జుట్టు ఎదుగుదలకు, చర్మం బిగుతుగా ఉండడానికి సైతం ఇవి ఉపయోగిస్తాయంటున్నారు నిపుణులు.



బిగుతైన చర్మానికి... కారణమేదైనా చర్మం సాగిపోవడం వల్ల ముడతలు పడడం, గీతల్లా ఏర్పడడం సహజం. ఇవే మనల్ని వయసు పైబడిన వారిలా కనిపించేలా చేస్తాయి. మరి, ఈ సమసయల్ని దూరం చేసుకొన్ని బిగుతుగా మార్చుకోవలంటే గుడ్డు పెంకులతో ఈ ఫేస్‌ప్యాక్ ప్రయత్నించినచంటున్నారు నిపుణులు.



గుడ్డు పెంకుల పొడి, ఒక గుడ్డులోని తెల్లసొన, టేబుల్‌స్పూన్ తేనె, టేబుల్ స్పూన్ పాలు, కొద్దిగా గులాబీ నీరు. వీటన్నింటినీ ఒక బౌల్‌లోకి తీసుకొని బీటర్ సహాయంతో బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమంలో కాటన్ బాల్‌ను ముంచి కింది నుంచి పైకి, బయటి నుంచి లోపలి వైపుకి అప్లై చేసుకోవాలి. అరగంటయ్యాక చల్లటి నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా తరచూ చేస్తుంటే చక్కటి ఫలితం ఉంటుంది.

**ఒత్తైన జుట్టుకు...** జుట్టును ఒత్తుగా పెరిగేలా చేయడంలోనూ గుడ్డు పెంకులు సహకరిస్తాయంటున్నారు నిపుణులు. ఇందుకోసం కొన్ని గుడ్డు పెంకుల పొడిని ఒక బౌల్‌లోకి తీసుకోవాలి. ఇందులో సరిపడా పెరుగు వేసి పేస్ట్‌లా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని కుదుళ్లు, జుట్టుకు పట్టించి

# వెజ్ స్టార్టర్ రుచిగా ..

**పార్టీలకు వెళ్లినప్పుడు పిల్లలు వెజ్ లాలిపాప్ ఇష్టంగా తింటారు. అలాంటిది హోటల్ తరహాలో రుచిగా చేయడం ఎలాగో చెప్పండి.**

◆ వెజ్ స్టార్టర్ చేయాలనుకునేవారికి.. మిక్స్‌డ్ వెజ్ లాలిపాప్ బెస్ట్ రెసిపీ. అది మరింత రుచిగా రావాలంటే బ్రెడ్ పొడి ఉపయోగించాలి. ఇది మీకు రెడీమేడ్‌గా దొరుకుతుంది. అది వద్దనుకుంటే. మిల్క్ బ్రెడ్‌ని ఎండబెట్టి లేదా పెనం మీద కాల్చి అంచులు తీసేసి. గ్రైండ్ చేసి వాడుకోండి.


◆క్యాబేజీ, క్యారట్, బీన్స్ ముక్కలను రెండు మూడు నిమిషాలు వేయించి, తర్వాత ఉడికించాలి. చల్లారిన వెజిటబుల్ మిక్స్‌ని చిన్న చిననన బాల్స్‌గా చేసి అరగంట ఫ్రిజ్‌లో ఉంచండి. వాటిని మైదాపిండిలో ముంచి, బ్రెడ్ పొడిలో మూడు నాలుగుసార్లు కోట్ చేయండి. తర్వాత ఐస్ పుల్లను గుచ్చి.. నెమ్మదిగా ఆ పుల్లకి అంటుకునేలా బాల్‌ని జాగ్రత్తగా వత్తుకోవాలి.

◆ లాలిపాప్స్‌ను బ్రెడ్ పొడిలో రోల్ చేసిన తర్వాత.. ఓ గంటసేపు ఫ్రిజ్‌లో ఉంచాలి. అప్పుడవి గట్టి పడతాయ్. వాటిని నూనెలో వేయిస్తే పగలవు.

◆ లాలిపాప్స్‌ను బ్రెడ్ పొడిలో రోల్ చేసిన తర్వాత.. ఓ గంటసేపు ఫ్రిజ్‌లో ఉంచాలి. అప్పుడవి గట్టి పడతాయ్. వాటిని నూనెలోవేయిస్తే పగలవు.

◆. కాగిన నూనెలో వేసి రెండు నిమిషాలు కదపకుండా వదిలేయండి. తర్వాత నిదానంగా గరిటెతో కలియ తిప్పుతూ వేయించండి. ఈ లాలిపాప్స్ వేడిగా తింటే మరింత బాగుంటాయి. టొమాటో సాస్, పుదీనా చట్నీ.. ఇలా దేనితో అయినా రుచిగా ఉంటాయి.

◆ లాలిపాప్స్‌ను జిప్ లాక్ కవర్లో ఉంచి, డీప్ ఫ్రిజ్‌లో పెడితే నెల రోజులు నిలవుంటాయి. □




# కాలేజీ కాదుగా ఆఫీసు..

**కాలేజీ దాటి కొలువులో అడుగు పెట్టడం ఎప్పుడూ ప్రత్యేకమే! కానీ ఆఫీసులోనేమో సీరియస్ వాతావరణం. దానికి తగ్గట్టుగా సిద్ధమవ్వాలిగా మరి. ముందు దృష్టి పెట్టాల్సింది దుస్తులపైనే! కాబట్టి..**

❖ పూర్తిగా ప్రొఫెషనల్ సూట్‌లనే వేయాలన్న నిబంధన చాలావరకూ ఉండదు. కాబట్టి, వాటిని కొనాలన్నా కంగారొద్దు. సంప్రదాయ దుస్తుల్లోనూ హుందాగా కనిపించొచ్చు. చీర, చుడీదార్‌లూ చక్కగా నప్పుతాయి. అయితే పెద్ద పూలు, మెరుపులూ వంటివి లేకుండా చూసుకోవాలి.

❖. జీన్స్.. చాలామంది అమ్మాయిల ఎంపిక ఇదే. కానీ కొన్ని ఆఫీసుల్లో వీటిని అంగీకరించరు. ఆ నిబంధనేమైనా ఉందేమో కనుక్కోండి. లేకపోతే హాయిగా వేసుకోవచ్చు. అయితే టీషర్టులు, ఫ్యాన్సీ టాపులకు దూరంగా ఉండాలి. తెల్లని షర్టు, బ్లేజర్ మీటింగ్‌లకు ఉత్తమ ఎంపిక, మిగతా రోజుల్లో నరతీ ఫోర్త్, లాంగ్ టాప్‌లతో జత చేస్తే స్టైలిష్ లుక్కూ వస్తుంది.

❖ కుర్తీలే మీ ఎంపికైతే.. పలాజో మీద పొట్టి టాప్ లేదా షర్టు వేసుకోవచ్చు. లేదంటారా.. కుర్తీ ఏదైనా యాంకిల్ లెంత్ లెగ్గింగ్‌లను ప్రయత్నించండి. సిగరెట్ ప్యాంట్‌లైనా సరే. అంబ్రెల్లా, ఫ్రాక్ మోడల్ కుర్తీలకీ ఈ ప్యాంట్లను జోడిసేనత సరి. ఇవైనా సన్న తీగలు, చిన్న డిజైన్లు, గీతలు లాంటివి ఉన్నవాటినే ఎంచుకుంటే మీటింగ్‌లకీ కంగారు పడనక్కర్లేదు.



❖ కాటన్ ప్యాంట్లూ, పొడవైన స్కర్టులకు కాస్త పొడవైన టాప్‌లు, చిన్న స్కార్ఫ్ జత చేసి చూడండి. హుందాతనానికి స్టైల్ జోడించినట్లు ఉంటాయి. ఎంపిక ఏదైనా.. చూడగానే ఆహ్లాదంగా అనిపించాలి. అంతేకానీ పార్టీకి వెళుతున్నట్లో, అందరి చూపూ ఆకర్షిస్తున్నట్లుగానో ఉండొద్దు. మరీ వదులు, మరీ బిగుతుగా కాకుండానూ చూసుకోండి. ఎక్కువగా లేత రంగులకే ప్రాధాన్యమివ్వండి. మరీ ఎక్కువ నగలూ నప్పవు. ఈ జాగ్రత్తలు పాటిస్తూ.. నిర్ణయించుకోండి మరి. □

# వివాహాన్ని నిరాడంబరంగా..

ఖర్చులో నాది సగం.. మూర్తిది సగం ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి, సుధామూర్తి వివాహానికైన ఖర్చెంతో



తెలుసా? రూ.800 మాత్రమే. ఈ విషయాన్ని సుధామూర్తి తెలిపారు.

వివాహాన్ని నిరాడంబరంగా చేసుకోవలను కున్నాం. ఇద్దరం కలిసి రూ.800 మాత్రమే ఖర్చు పెట్టాం. అందులో నా వాటా సగం.. మూర్తిది సగం. మా నాన్న చాలా అసంతృప్తికి లోనయ్యారు. ఆయన నా పెళ్లి భారీగా చేయాలనుకున్నారు. వివాహానికి మా వైపు నుంచి ఏడుగురే హాజరయ్యారు. మూర్తివైపు ఆయన కుటుంబ సభ్యులు మాత్రమే. రూ.300 ఇస్తా. మంగళసూత్రం అని చెప్పాను. అది కూడా దారంతో కూర్చినదే. మా వివాహం అరగంటలోనే పూర్తయింది. ఆ రోజుల్లో మూర్తి దగ్గర డబ్బులు ఉండేవి కావు. ఖర్చు ఎక్కువగా నేనే పెట్టేదాన్ని అని సుధామూర్తి చెప్పారు.

**నా పాస్‌వర్డ్‌లు తెలియవు...** పెళ్లి చేసుకు న్నంత మాత్రాన ఒకరి గురించి ఒకరికి అంతా తెలియానుకోవడం సరికాదు. కాస్త గోప్యత ఉండాలి. మూర్తి మాత్రం నా ఉత్తరాలు చదివేవాడు కాదు. నా ఆన్‌లైన్ పాస్‌వర్డ్‌లు కూడా ఆయనకు తెలియవు. ఎప్పుడూ అడిగేవారు కూడా కాదు అని సుధ తెలిపారు.

**తప్పు చేశా...** తన భార్యను ఇన్ఫోసిస్ సంస్థకు దూరంగా పెట్టి తాను పెద్ద తప్పు చేశానని మూర్తి తెలిపారు. నిజానికి నా కంటే సంస్థలోని అరుగురి వ్యవస్థాపకుల కంటే సుధే ఎక్కువ అర్హురాలు. అయినా నా భావాల కారణంగా ఆమెను సంస్థలోకి తీసుకోలేదు. అప్పట్లో నేను మంచి కార్పొరేట్ పరిపాలన అంటే కుటుంబ జోక్యం లేకపోవడం అనుకొనేవాడిని ఆ రోజుల్లో వారసులు వచ్చి సంస్థ నిబంధనలు ఉల్లంఘించేవారు. కానీ కొన్నేళ్ల క్రితం ఈ విషయంపై కొందరు ప్రొఫెసర్లతో చర్చించాను. వారు నా నిర్ణయం తప్పని చెప్పారు. భార్యనైనా, కుమారిడినైనా.. కుమార్తైనైనా..ప్రతిభ ఆధారంగానే చూడాలని చెప్పారు. ఈ విషయంలో తప్పు చేశా. అప్పటి పరిస్థితుల్లో నా ఆలోచనా విధానం అలా ఉండేది. అని మూర్తి చెప్పుతారు. సుధామూర్తిని కలవడం కోసం టికెట్ లేకుండా రైలులో 11 గంటలు ప్రయాణించిన సంఘటనను నారాయణమూర్తి గుర్తు చేసుకున్నారు. ఆ రోజులు వేరు. నేను ప్రేమలో ఉన్నాను. శరీరంలో హార్మోన్లు ఉరకలెత్తేవి. ఆలోచించే వయసు కాదది అని నవ్వుతూ చెబుతారు మూర్తిగారు. □

## రోహన్ బోపన్నకు రూ.50 లక్షల క్యాష్‌ప్రైజ్!

**బెంగళూరు:** ఆస్ట్రేలియన్ ఓపెన్ డబుల్ టైటిల్ గెలిచిన రోహన్ బోప్పన్నకు కర్ణాటక సీఎం సిద్ధరామయ్య భారీ నగదు నజరానాప్రకటించారు. రూ.50 లక్షలరూపాయల నగదు బహుమతి ఇవ్వనున్నట్లు చెప్పారు. ఆసీస్ ఓపెన్ టైటిల్ గెలిచిన ఆతనికి సిద్ధరామయ్య శుభాకాంక్షలు తెలిపారు. బోపన్ననను తన కుటుంబసభ్యుల మధ్యే తస్కరించారు. ఐటిశాఖమంత్రి ప్రియాంకఖర్గే, మంత్రి శివరాజ్ తంగడై కూడా ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. మెన్స డబుల్స్ కేటగిరీలో గ్రాండ్‌స్లామ్ టైటిల్ గెలిచిన మూడో ఇండియన్‌గా బోపన్న నిలిచాడు. గతంలో భారత టెన్నిస్ ఆటగాళ్లలో లియాండర్‌పేస్, మహేష్‌భూపతిలు మాత్రమే మెన్స్‌డబుల్స్‌లో టైటిల్స్ గెలిచారు. ఇకమహిళల కేటగిరీలో సానియా మార్జి డబుల్స్ టైటిల్ గెలిచిన సంగతి తెలిసిందే. బెఓపన్న తన కెరీర్‌లో రెండుగ్రాండ్‌స్లామ్‌టైటిల్‌లనుకైవసంచేసుకున్నాడు. ఫ్రెంచ్ ఓపెన్‌కూడా గెలిచాడు.



## విండీస్ షెమార్‌కు ఐసిసి ప్రతిష్టాత్మక అవార్డు

**పెర్త్:** రెండున్నర దశాబ్దాల తర్వాత ఆస్ట్రేలియా గడ్డపైనే ఆదేశ జట్టును ఓడించడం వెనుక కీలక పాత్ర పోషించిన వెస్టిండీస్ యువ క్రికెటర్ షెమర్‌జోసెఫ్‌కు ఐసిసిప్రతిష్టాత్మక అవార్డు ఇచినచంది. గబ్బా వేదికగా గతనెలలో ఆసీస్‌తోజరిగిన టెస్టులో షెమర్ రెండో ఇన్నింగ్స్‌లో ఏడు వికెట్లు తీయడమే కాకుండా టెస్టుల్లో అంచనాలకు మించి రాణించాడు. గతనెలలోషెమార్‌జోసెఫ్‌ప్రదర్శనలకుగాను ఆతడు జనవరి నెలకు ఐసిసిప్లేయర్ ఆఫ్‌ది మంత్ అవార్డు గెలుచుకున్నాడు.

ఇంగ్లండ్‌స్టార్ బానయటర్ ఓలిపోప్, ఆసీస్ పేస్‌బౌలర్‌జోష్‌హేజిల్‌వుడ్‌లను వెనక్కినెట్టి జోసెఫ్ ఈ అవార్డు సొంతంచేసుకోవడం విశేషం. జనవరినెలలో సిడ్నీ వేదికగా జరిగిన తొలిటెస్టులో విండీస్ జట్టులోకి ఎంట్రీ ఇచ్చిన జోసెఫ్ టెస్టుల్లో తొలి వికెట్‌ప్రఖ్యాత బ్యాటర్ స్టీవ్‌స్మిత్‌ది సాధించాడు. తొలి ఇన్నింగ్స్‌లోనే ఐదు వికెట్లు తీయడమేకాక 51 పరుగులుచేసాడు. ఇక గబ్బాలో అయితే రెండో ఇన్నింగ్స్‌లో ఆతడు బ్యాటింగ్‌చేస్తుండగా మిచెల్‌స్టార్క్‌వేసిన బంతి ఆతడి కాలికి బలంగా తాకింది. గాయం వేధిస్తున్నా మరుసటిబౌలింగ్‌కు వచ్చిన షెమార్ ఆసీస్‌ను వణికించాడు. రెండో ఇన్నింగ్స్‌లో ఏకంగా ఏడు వికెట్లుపడేసి విండీస్‌కు సంచలన విజయం అందించాడు.






## గాంధీనగర్ లోక్‌సభ ప్రీమియర్‌లీగ్ షురూ!

**అహ్మదాబాద్:** గాంధీనగర్ లోక్‌సభప్రీమియర్‌లీగ్ ప్రారంభోత్సవ వేడుకల్లో కేంద్ర మంతి అమిత్‌షాతోకలిసి హార్దిక్ పాండ్యా పాల్గొన్నాడు. ప్రధానిమోడీ పిలుపుమేరకు దేశవ్యాప్తంగా పార్లమెంటేరియన్ స్పోర్ట్స్ కాంపిటీషన్ అనే కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఇందులోభాగంగా గాంధీనగర్ లోక్‌సభప్రీమియర్‌లీగ్‌నుప్రారంభించారు. మొత్తం ఏడు అసెంబ్లీసెగ్మెంట్లకు చెందిన జట్లు ఈ టోర్నీలో పాల్గొంటాయి. గుజరాత్‌ప్రభుత్వం పర్యవేక్షణలో జరుగుతున్న ఈమెగా టోర్నీకి హార్దిక్ పాండ్యా బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్నాడు. ఈ క్రమంలోనే కేంద్రమంత్రి అమిత్‌షా, బిసిసిఐ కార్యదర్శి జైషాతో కలిసి టోర్నీనిప్రారంభించారు. వన్డే ప్రపంచకప్‌లో చీలమండ గాయంతో భారత జట్టుకు దూరం అయిన హార్ధిక్ పాండ్యా మైదానంలోకి రీ ఎంట్రీ ఇచ్చేందుకు శ్రమిస్తున్నాడు. గుజరాత్ టైటాన్స్‌నుంచి క్యాష్‌ట్రేడింగ్ ద్వారా ముంబయి ఇండియన్స్‌లోకి వెళ్లిన హార్ధిక్ పాండ్యాకు జట్టు సారథ్య బాధ్యతలుకూడా దక్కాయి. రోహిత్‌ను కాదని పాండ్యాకు కెప్టెన్సీ ఇవ్వడంపైట్రోలింగ్‌కూడా నడిచింది. ఈక్రమంలో దేశంలోనే పవర్‌ఫుల్‌మ్యాన్ అయిన అమిత్‌షాతోకనిపించడంతో నెటిజన్లు షాక్ అయి పాండ్యాకూడా భారతక్రికెట్‌లో పవర్‌ఫుల్ మ్యాన్ అయ్యాడని చెపుతున్నారు.

## పోరాడి మూడోమ్యాచ్ గెలిచిన విండీస్ అయినా ఆసీస్‌దే మూడు టి20ల సిరీస్




**పెర్త్(ఆస్ట్రేలియా):** ఆసీస్ పర్యటనను విండీస్ ఘనవిజయంతో ముగించింది. గబ్బాటెస్టులో విజయం తర్వాత ఆజట్టుకు ఈ టూర్‌లో సెకండ్ విక్టరీ. మూడు మ్యాచ్‌ల టి20 సిరీస్‌లోభాగంగాపెర్త్‌వేదికగా ముగిసిన చివరిమ్యాచ్‌లో కరేబియన్ వీరులు విజయం సాధించారు. మొదట బ్యాటింగ్‌చేసి నిర్ణీత 20 ఓవర్లలో 220 పరుగుల భారీ స్కోరుచేసిన విండీస్ తర్వాత ఆసీస్‌ను కట్టడిచేసింది. లక్ష్యఛేదనలో ఆసీస్ 20 ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి 183 పరుగులవద్దనే ఆగిపోయింది దీనితో విండీస్ 37 పరుగులతేడాతో ఈమ్యాచ్ గెలిచింది. ఈ మ్యాచ్ ఓడినా తొలి రెండుమ్యాచ్‌లు గెలిచిన ఆసీస్2-1 తేడాతో సీరీస్‌ను సొంతంచేసుకుంది. మొదట బానయటింగ్‌చేసిన విండీస్ టాపార్డర్ వైఫల్యంతో 8.4 ఓవర్లలో 79 పరుగులకే ఐదు వికెట్లు నష్టపోయింది. ఆక్రమంలో బ్యాటింగ్‌కు వచ్చిన షెర్ఫేన్ రూతర్‌ఫర్డ్ 40 బంతుల్లో ఐదు బౌండరీలు, ఐదు సిక్సుల సాయంతో 67 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. ఇక విండీస్ విధ్వంసక వీరుడు ఆండ్రీ రసెల్, 29 బంతుల్లోనే నాలుగుఫోర్లు ఏడు భారీ సిక్సర్లసాయంతో 71 పరుగులుచేసాడు. రెసల్, రూథర్‌ఫర్డ్‌లు ఆరోవికెట్‌కు 139 పరుగులుజోడించారు. ఆ తర్వాతఛేదనలో ఆసీస్‌కూడా దంచికొట్టింది. ఓపెనర్లు మిచెల్‌మార్ష్ 17, డేవిడ్ వార్నర్ 81 పరుగులుచేసాడు. జట్టు స్కోరుబోర్డు పరుగులుతీసింది. మార్ష్‌త్వరగా ఔట్ అయినా వార్నర్ మాత్రంర ఎచ్చిపోయి ఆడాడు. రెండో వికెట్‌కు ఆరోన్ హార్డీ16 పరుగులతో కలిసి 46 పరుగులజోడించాడు. 25 బంతుల్లోనే అర్థసెంచరీపూర్తిచేసాడు. వేగంగా ఆడేక్రమంలో వార్నర్, రోస్టర్‌చేజ్ వేసిన 14వ ఓవర్‌లో తొలి బంతికి రెసల్‌కు క్యాచౌట్ అయ్యాడు. అదే ఓవర్‌లో జోష్ ఇంగ్లిస్‌కూడా నరకీజువీడాడు. గ్లెన్ మ్యాక్స్‌వెల్ ఈసారి 12పరుగులేచేసాడు. చివరిలో టిమ్ డేవిడ్ 41చేసి పోరాడినాత విండీస్ విజయాన్ని అడ్డుకోలేకపోయింది.

## బిసిసిఐ ఆదేశాలతో ఇషాన్ రీఎంట్రీ!

**న్యూఢిల్లీ:** మానసిక అలటతో క్రికెట్‌కు దూరం అయిన ఇషాన్‌కిషన్ తిరిగి బరిలోకి దిగుతున్నాడు. ముంబయిలో జరగనున్న డీవై పాటిల్ టోర్నమెంట్‌లో ఇషాన్ పాల్గొంటున్నట్లు సమాచారం. బిసిసిఐ ఆదేశాలతోనే ఆతడు రీఎంట్రీ ఇస్తున్నాడు. సెంట్రల్ కాంటాక్టు పొందిన ఆటగాళ్లకు బిసిసిఐ కీలక ఆదేశాలు జారీచేస్తూ దేశవాళీ టోర్నీలో ఆటగాళ్లంతా తప్పక పాల్గొనాలని ఆదేశించింది. ఫిట్‌నెస్ సమస్యలతో బాధపడుతూ ఎన్‌సిఎలో శిక్షణ పొందుతున్నవారికిమాత్రమేమినహాయింపునిచ్చింది. మిగిలిన వారంతాకూడా విధిగా ఆడాలనిసూచించింది. దీనివల్లనే ఇషాన్‌కిషన్ డివై పాటిల్ టోర్నీలో ఆడుతున్నట్లు సమాచారం. దక్షిణాఫ్రికా పర్యటనమధ్యలోనే ఇషాన్ జట్టుకు దూరం అయ్యాడు. ఆఫ్ఘనిస్తాన్ టి20 సిరీస్, ఇంగ్లండ్ టెస్టు సిరీస్‌కు కూడా కిషన్ ఎంపిక కాలేదు. టీమిండియా కోచ్ రాహుల్‌ద్రవిడ్ వివరణకూడా ఇచ్చాడు. మానసిక సమస్యల కారణంగా దూరం అయిన ఇషాన్ తిరిగి జట్టులోకి రావాలంటే పోటీ క్రికెట్ ఆడిరావాలనే సూచించాడు. దీనితో రంజీట్రోఫీలో జార్ఖండ్ తరపున కిషన్ బరిలోకి వస్తాడని భావించారు. కానీ ఇషాన్ ఆసక్తిచూపలేదు. ప్రస్తుతం కిషన్ బిసిసిఐ సెంట్రల్ కాంట్రాక్టులోగ్రేడ్‌సీలో ఉన్నాడు. ఏడాదికి కోటి వేతనం అందుకుంటున్నాడు. మరోవైపు ఇషాన్‌కిషన్ జట్టుకు దూరం కావడంతో ఇంగ్లండ్ టెస్టుసిరీస్‌కు కెఎస్‌భరత్, ధ్రువ్‌జురైల్‌చోటు సాధించారు. తుదిజట్టులో అవకాశాలు అందుకుంటున్న భరత్‌పరుగులపరంగా నిరాశపరుస్తున్నాడు.




## వృద్ధతరం క్రికెటర్ దత్తాజీరావ్‌గైక్వాడ్ కన్నుమూత

**బరోడా:** భారత్‌లోని అత్యంత వృద్ధతరం టెస్టుక్రికెటర్, మాజీ కెప్టెన్ దత్తాజీరావు గైక్వాడ్ వృద్ధాప్యసం బంధిత వ్యాధులతో మంగళవారంమరణించారు. గత 12రోజులుగా బరోడా ఆసుపత్రిలోని ఐసియులో ప్రాణాలతోపోరాడుతున్న ఆయన మంగళవారం తుదిశ్వాస విడిచారు. గైక్వాడ్ 1952నుంచి 1961 వరకూ టీమిండియా తరపున 11 టెస్టులు ఆడారు. 1959 ఇంగ్లండ్‌పర్యటనలో జట్టుకు నాయకత్వం వహాఇంచారు. లీడ్స్‌లో ఇంగ్లండ్‌తోజరిగిన మ్యాచ్‌లో అరంగేట్రంచేసిన ఆయన 19061లో చెన్నైలో పాకిస్థాన్‌పై చివరిమ్యాచ్ ఆడారు. 18.42 సగటుతో 350 పరుగులుచేసారు. రంజీల్లో దత్తాజీరావు బరోడా తరపున ప్రాతినిథ్యం వహించారు. 1947నుంచి 1961వరకూ ఆడారు. 36.40 సగటుతో 5788 పరుగులుచేసారు. వీటిలో 17 సెంచరీలున్నాయి. భారత దేశపు అత్యంత వృద్ధతరం క్రికెటర్‌గా దత్తాజీరావు గైక్వాడ్ నిలిచారు. ఆయనకుమారుడు అన్షుమన్ గైక్వాడ్‌కూడా టీమిండియా మాజీక్రికెటరే.






## బ్యాంకింగ్, ఫైనాన్స్, హెల్త్‌కేర్ సూచీల మద్దతు

### స్వల్ప లాభాలతోనే సరిపెట్టిన సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబై, ఫిబ్రవరి 13:** దేశీయ ఈక్విటీ సూచీలు స్వల్ప లాభాలతో ముగిసాయి. నిఫ్టీ 21,700 మార్కు ఎగువన ముగిసింది. బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, హెల్త్‌కేర్ స్టాక్స్ కొంతమేర ముందుకు వెళితే మెటల్, మీడియా షేర్లు కొంత సవరణకు గుర య్యాయి. ఎస్‌అండ్‌పి బిఎస్‌ఇ సెన్సెక్స్ 482.70 పాయింట్లు పెరిగి 71,555.19 పాయింట్ల వద్ద స్థిరపడితే నిఫ్టీ 50 సూచి 127.20 పాయింట్లుపెరిగి 21,743.25 పాయింట్లవద్ద ట్రేడింగ్ నిలిపివేసింది. బిఎస్‌ఇ మిడ్‌క్యాప్ సూచీలు 0.61శాతం పెరిగితే స్మాల్‌క్యాప్ సూచి 0.18శాతం దిగువన ముగిసాయి. మార్కెట్లపరంగాచూస్తే బిఎస్‌ఇలో 1727 స్టాక్స్ పెరిగితే 2124 షేర్లు దిగజారాయి. 91కంపెనీల షేర్లు స్థిరంగా నిలిచాయి. ఎన్‌ఎస్‌ఇ ఇండియా విక్స్ సూచి 1.58శాతం దిగజారాయి. 15.81 పాయింట్ల వద్ద నిలిచింది. భారత రిటైల్‌ద్రవ్యోల్బణం 5.10శాతంగా జనవరిలో నిలిచింది. అలాగే అంతకుముందు నెలలోచూస్తే 5.69శాతంగా నిలిచింది. ఇక భారత్ ఫ్యాక్టరీ ఉత్పత్తిసూచి కూడా డిసెంబరులో 3.8 శాతం పెరిగింది. నవంబరు నెలకు ఐఐపి సూచి చూస్తే 2.4శాతంగాఉంది. అంతకు ముందు యేడాది క్రితం చూస్తే ఉత్పత్తిసూచి 5.1 శాతంగా నిలిచింది. ఎంటరో హెల్త్‌కేర్ 1,08,50,345 షేర్లకు ఐపిఒకు అనుమతి లభించింది. స్టాక్ ఎక్ఛేంజి గణాంకాలను చూస్తే 1.52 రెట్లుపెరిగాయి. శుక్రవారం ప్రారంభించిన బిడ్ మంగళవారంతో ముగిసింది. ఐపిఒ ప్రైస్ 1195నుంచి 1258గా నిర్ణయిస్తే ఓవర్ సబ్‌స్క్రైబ్ అయ్యాయి. విభార్‌స్టీల్ ట్యూబ్స్ కూడా 7,24,33,251 వాటాలకు ఐపిఒ బిడ్డింగ్ వేస్తే ఇష్యూ 20.16 రెట్లు ఎక్కువ కొనుగోళ్లు చేసారు. ఇష్యూ 141 నుంచి 151రూపాయలు మధ్యలో నడుస్తోంది. కంపెనీ ఐపిఒకు మంచి స్పందన లభిస్తోంది. నిఫ్టీమెటల్‌సూచి 2.07శాతం క్షీణించింది. 7737.85 వద్ద నిలిచింది. ఈ సూచి నాలుగుట్రేడింగ్‌లలో 6.51శాతంగా ఉంది. హిందాల్కో 12.53శాతం క్షీణిస్తే స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా 3.71శాతం, ఎపిఎల్ అపోలో ట్యూబ్స్ 1.27శాతం చొప్పున క్షీణించాయి. అలాగే నేషనల్ అల్యూమినియం కంపెనీ 1.05శాతం, జిందాల్ స్టీల్ అండ్ పవర్ 0.98శాతం, ఎన్‌ఎండిసి 0.98శాతం, జిందాల్ స్టెయిన్‌లెస్ 0.24శాతం హిందూస్థాన్ జింక్ 0.1శాతం చొప్పున క్షీణించాయి. నిర్వహణ వ్యయాలు అంచనాల కు మించి పెరిగాయన్న సమాచారంతో హిందాల్కో ఇండస్ట్రీస్ 12.53 శాతం దిగజారాయి. ఆదిత్యబిర్లా గ్రూప్ కంపెనీ నికరలాభాలు 71.14శాతం పెరిగి 2331కోట్లకు చేరాయి. అంతకుముందు యేడాది ఇదేకాలంలో 13.62 కోట్లుగా ఉన్న కంపెనీ లాభాలు మూడో త్రైమాసికంలో మంచి వృద్ధిని సాధించాయి. కంపెనీ అల్యూమినియమ్, కాపర్ బిజినెస్‌లలో భారీ వృద్ధి కారణంగానే లాభాలు పెరిగాయి. రాబడులు మాత్రం 0.64శాతం క్షీణించి 52.808 కోట్లకు చేరాయి. ఇక స్టీల్ అథారిటీ నికరలాభాలు కూడా 28.50శాతం క్షీణించి 331.40 కోట్లకు చేరాయి. ఇక ప్రపంచ మార్కెట్లపరంగా చూస్తే యూరోపియన్ స్టాక్స్ ఆసియా షేర్లకంటే దిగజారాయి. ఆసియా కంపెనీ షేర్లు మంగళవారం కొంత మేర పెరిగాయి. అమెరికా ద్రవ్యోల్బణ గణాంకాలే ఇందుకు కీలకంగా నిలిచాయి. ఫెడ్‌రిజర్వు రేట్ల వివరాలపై ఇన్వెస్టర్లు ఎక్కువ ఆసక్తి చూపించారు. అమెరికా స్టాక్ మార్కెట్లసూచీలు మిశ్రమంగా ముగిసాయి.

## తొలి భారత కంపెనీగా రిలయన్స్ రికార్డు

**ముంబై, ఫిబ్రవరి 13:** ముఖేష్ అంబానీ నేతృత్వంలోని ప్రముఖ వ్యాపార సంస్థ రిలయన్స్ ఇండస్ట్రీస్ మరో అరుదైన మైలురాయిని చేరుకుంది. మార్కెట్ విలువపరంగా తొలిసారి రూ.20 లక్షల కోట్లను అధిగమించింది. ఈ రికార్డును సొంతం చేసుకున్న తొలి దేశీయ కంపెనీగా రికార్డు సృష్టించింది. 2024 ప్రారంభం నుంచి ఇప్పటి వరకు కంపెనీ షేర్లు దాదాపు 14శాతం మేర రాణించడంతో ఈ ఘనత రిలయన్స్ సొంతమైంది. రిలయన్స్ ఇండస్ట్రీస్ షేరు సోమవారం రూ.2,904 వద్ద ముగిసింది. మంగళవారం నాటి ట్రేడింగ్‌లో 1.8 శాతం మేర లాభంతో రూ.2,953 వద్ద ట్రేడయింది. ఈ క్రమంలోనే కంపెనీ మార్కెట్ విలువ రూ.20 లక్షల కోట్లు దాటింది. మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో 1.26శాతం లాభంతో రూ.2,941 వద్ద స్టాక్ ట్రేడవుతోంది. మార్కెట్ విలువపరంగా రూ.15 లక్షల కోట్లతో టిసిఎస్ రెండో స్థానంలో ఉంది. హెచ్‌డిఎఫ్‌సి రూ.10.5 లక్షల కోట్లు, ఐసిఐసిఐ బ్యాంకు రూ.7 లక్షల కోట్లు, ఇన్ఫోసిస్ రూ.7 లక్షల కోట్ల మార్కెట్ విలువతో అత్యధిక విలువ కంపెనీలుగా కొనసాగుతున్నాయి. చమురు నుంచి టెలికం రంగం వరకు రిలయన్స్ ఇండస్ట్రీస్ వివిధ వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తోంది. 2005లో ఈ కంపెనీ తొలిసారి రూ.లక్ష కోట్ల మైలురాయిని అందుకుంది. 2007 ఏప్రిల్‌లో రూ.2 లక్షల కోట్లు, అదే యేడాది సెప్టెంబర్‌లో రూ.3 లక్షల కోట్లు, 2017 జులై నాటికి రూ.5 లక్షల కోట్ల మార్కును అందుకుంది. 2019 నవంబర్‌లో తొలిసారి రూ.10 లక్షల కోట్ల విలువను చేరుకున్న రిలయన్స్, 2021 సెప్టెంబర్ నాటికి ఆ విలువ రూ.15 లక్షల కోట్లు దాటింది. కేవలం 600 రోజుల్లో రూ.5 లక్షల కోట్లు విలువ కూడదీసుకుని తాజాగా కొత్త మైలురాయిని చేరుకుంది. ఈ యేడాది జనవరి 29న కంపెనీ మార్కెట్ విలువ రూ.19 లక్షల కోట్లుగా ఉంది.




## జెఎస్‌డబ్ల్యూస్టీల్‌తో జపాన్ కంపెనీ టైఅప్

**ముంబై, ఫిబ్రవరి 13:** భారత్‌లో ప్రముఖ స్టీల్ తయారీ కంపెనీ జెఎస్‌డబ్ల్యూ, జపాన్‌కు చెందిన జెఎఫ్‌సి స్టీల్ కార్పొరేషన్‌తో కలిసి సంయుక్తంగా దేశంలో పెట్టుబడి పెట్టనుంది. ఈ రెండు కంపెనీలు 50:50 ప్రాతిపదికన జాయింట్ వెంచర్‌ను ఏర్పాటు చేసి, కర్ణాటకలో ప్లాంట్‌ను ఏర్పాటు చేయనున్నట్లు మంగళవారం స్టాక్ ఎక్ఛేంజ్ ఫైలింగ్‌లో పేర్కొన్నారు. ఈ పెట్టుబడి విలువ రూ.5,500కోట్లు. ఈ కొత్త ప్రాజెక్టు పేరు 'జెఎస్‌డబ్ల్యూ జెఎఫ్‌ఇ ఎలక్ట్రికల్ స్టీల్ ప్రైవేట్ లిమిటెడ్'. బళ్లారిలో ఇది ఏర్పాటవుతుంది. దీనిలో ఉత్పత్తి ఆర్థిక సంవత్సరం 2017 నాటికి ప్రారంభమయ్యే అవకాశం ఉంది. భారత్‌లో పెరుగుతున్న గ్రెయిన్ ఓరియెంటెడ్ ఎలక్ట్రికల్ స్టీల్ డిమాండ్‌ను తీర్చడానికి ఇది ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు. దీనిలో ప్రధానంగా డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్‌లు, పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు, చిన్న ట్రాన్స్‌ఫార్మర్‌లు ఉంటాయి. జెఎస్‌డబ్ల్యూ స్టీల్ తన మూడవ త్రైమాసిక ఫలితాలను జనవరిలో విడుదల చేసింది. బలమైన దేశీయ డిమాండ్ కారణంగా నికర లాభం 2023-24 డిసెంబర్ త్రైమాసికంలో రూ.2,450 కోట్లకు చేరుకుంది. గత యేడాది ఇదే సమయంలో ఆర్జించిన రూ.474 కోట్ల నికర లాభంతో పోలిస్తే ఇది ఐదురెట్లుపెరిగింది. త్రైమాసిక ఆదాయం సంవత్సరానికి రూ.39,322కోట్ల నుంచి రూ.42,134 కోట్లకు పెరిగింది.

## వివిధ మోడళ్ల టాటా ఈవీల ధరలు తగ్గింపు..

**ముంబై, ఫిబ్రవరి 13:** టాటామోటార్స్ కంపెనీ నుంచి విడుదలవుతున్న వివిధ మోడళ్ల ధరలను తగ్గించింది. నెక్సాన్, టియాగో ఈవీల ధరలను సుమారు 1.2 లక్షల వరకూ తగ్గించినట్లు కంపెనీ ప్రకటించింది. బ్యాటరీల ధరలు తగ్గించడంతో ఆ తగ్గింపును కస్టమర్లకు అందిస్తున్నట్లు తెలిపింది. నెక్సాన్ ఈవీ 14.49 లక్షలుగా ఉంటే టియాగో ఈవీ 7.9 లక్షల నుంచి ప్రారంభం అవుతోంది. నెక్సాన్ ధరలు 1.2 లక్షలు, టియాగోకు 70వేలు ధరలు తగ్గించింది. ఇటీవలే విడుదల చేసిన పుంచ్ ఈవీ ధరలు మాత్రం యధాతథంగా ఉన్నాయి. కంపెనీ వినియోగించే బ్యాటరీ ధరలే ఎక్కువ ఉన్నాయి. ఇటీవలే వీటి ధరలు తగ్గించడంతో ఇతర కంపెనీలు కూడా టాటా దారిలోకి వస్తాయని అంచనా. భారత్‌లోని 70శాతం ఈవీ మార్కెట్‌లో బ్యాటరీలదే ఎక్కువ. కంపెనీ అంతకుముందు ఎంజి కోమెట్ ధరలను 90 వేల నుంచి 1.4 లక్షల వరకూ తగ్గించింది. ఎంజి కోమెట్ హ్యాచ్‌బ్యాక్ ఎలక్ట్రిక్ కారు ఇపుడు 6.99 లక్షల నుంచి ప్రారంభం అవుతుంది. మహీంద్రా ఎక్స్‌యువి నెక్సాన్‌కు పోటీగా ఉన్న ఎంఅండ్‌ఎం ధరలు కూడా తగ్గే అవకాశం ఉంది. ఈ మోడల్‌కు కొంతమేర ఫేస్‌లిఫ్ట్ ఇస్తోంది. టాటామోటార్స్ జనవరిలో నెక్సాన్ ఈవీ ధరలను 85 వేల రూపాయల వరకూ తగ్గించింది. దీనితో కస్టమర్లు ఎక్కువగా నెక్సాన్ ఈవీ కొనుగోలుకు ఆసక్తి చూపిస్తున్నట్లు టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ అధినేత వివేక్ శ్రీవత్స తెలిపారు. ఈ కేలండర్ సంవత్సరంలో ఈవీ సెగ్మెంట్ 90శాతం వరకూ పెరుగుతుందని, ప్యాసింజర్ వాహనాల రంగం 8శాతం వృద్ధిని సాధిస్తుంటే ఈవీ రంగంలో 90శాతం వృద్ధి కనిపిస్తున్నట్లు వెల్లడి అయింది. 2024 కేలండర్ సంవత్సరంలో ఈవీ విక్రయాలు 100శాతం వరకూ వార్షిక వృద్ధితో ఉంటాయని అంచనా వేసారు.




# వాణిజ్యం

## బిట్‌కాయిన్ @ 50వేల డాలర్లు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** ప్రముఖ క్రిప్టోకరెన్సీ బిట్ కాయిన్ విలువ రెండేళ్ల తర్వాత తొలిసారి 50వేల డాలర్ల మార్క్‌కు చేరింది. ఈ యేడాదిలో ఇప్పటి వరకు కాయిన్ విలువ 16.5 శాతానికిపైగా పుంజుకుంది. సోమవారం 50,334 డాలర్ల వద్ద గరిష్టానికి చేరింది. భారత కాలమానం ప్రకారం మంగళవారం కాయిన్ 49,936 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఇటీవల అమెరికాలో బిట్‌కాయిన్ స్పాట్ ఇటిఎఫ్‌లకు అక్కడి సెక్యూరిటీ ఎక్ఛేంజ్ అనుమతి ఇచ్చిన విషయం విదితమే. అప్పటి నుంచి ర్యాలీ ప్రారంభమైంది. ట్రేడింగ్‌కు అందుబాటులో ఉన్న బిట్‌కాయిన్ సరఫరాలో దాదాపు ఐదుశాతం ఇటిఎఫ్‌ల రూపంలోఉన్నట్లు పోంప్ ఇన్వెస్ట్‌మెంట్స్ వ్యవస్థాపకుడు ఆంటోనీ పోంప్లియానో వెల్లడించారు. ప్రారంభమైన 30 రోజుల్లో ఈ స్థాయి ఆదరణ రావడం విశేషమన్నారు. మరోవైపు యుఎస్ కేంద్ర బ్యాంకు ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేట్ల కోతపై త్వరలో తమ ప్రణాళికను ప్రకటించే అవకాశం ఉందనే అంచనాలు వెలువడుతున్నాయి. ఇదే కారణంతో అక్కడి స్టాక్ మార్కెట్ సూచీలు ర్యాలీ అవుతున్నాయి. శుక్రవారం ఎస్ అండ్ పి 500 సూచి తొలిసారి 5వేల మైలురాయికి చేరింది. ఈ అంశాలు కూడా కాయిన్ పుంజుకోవడానికి దోహదం చేస్తున్నాయి. వడ్డీరేట్ల కోతపై ఫెడరల్ రిజర్వ్ చైర్మన్ జెరోమ్ పావెల్ ఇప్పటి వరకు అధికారికంగా ఎలాంటి సంకేతాలు ఇవ్వలేదు. అయినప్పటికీ, ఈ యేడాది రేట్లను తగ్గించక తప్పదని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. దీనిపై వచ్చే ఫెడ్ సమావేశంలో ప్రకటన ఉండొచ్చని ఆశిస్తున్నాయి.



## ఒక్కో షేరుకు రూ.200 డివిడెండ్..

**ముంబై, ఫిబ్రవరి 13:** దేశీయంగా కార్పొరేట్ కంపెనీలు తమ మూడవ త్రైమాసిక ఆడిటెడ్ ఫైనాన్షియల్ రిపోర్టులను ఫిబ్రవరిలో వరుసగా ప్రకటించాయి. ఈ క్రమంలో అనేక కంపెనీలు తమ పెట్టుబడిదారులకు కళ్లు చెదిరే డివిడెండ్ ఆఫర్ చేస్తున్నాయి. తాజాగా ఇలాంటి డివిడెండ్ అందించే కంపెనీలపై చాలామంది బెట్టింగ్ వేస్తూ స్వల్ప కాలంలోనే మంచి రాబడులను పొందేందుకు సిద్ధంగా ఉన్నారు. ఇప్పుడు వీరి కన్ను ఎఫ్‌ఎంసిజి రంగంలోని ప్రోక్టర్ అండ్ గాంబిల్ హెల్త్ లిమిటెడ్ (పిఅండ్‌జి) కంపెనీ షేర్లపై పడింది. ఇటీవల కంపెనీ అర్హులైన ఇన్వెస్టర్లకు ఒక్కో షేరుపై రూ.200 డివిడెండ్ చెల్లించనున్నట్లు ప్రకటించిన విషయం విదితమే. అయితే ఈ సొమ్మును పొందేందుకు ఇన్వెస్టర్లకు మంగళ వారం చివరి అవకాశం. ఎందుకంటే మంగళవారంతో కంపెనీషేర్లు స్టాక్ మార్కెట్లో ఎక్స్-డివిడెండ్‌గా మారిపోనున్నాయి. జనవరి 25, 2024న స్టాక్ ఎక్ఛేంజీలకు ఇచ్చిన సమాచారం ప్రకారం, పెట్టుబడిదారులకు ఒక్కో షేరుపై రూ.150 వన్-టైమ్ స్పెషల్ డివిడెండ్ ఇవ్వబడుతుందని కంపెనీ తెలి పింది. అదే సమయంలో రూ.10 ముఖ విలువ కలిగిన షేరుపై రూ.50 మధ్యంతర డివిడెండ్ ఇస్తోంది. ఈ డివిడెండ్ రికార్డు తేదీగా ఫిబ్రవరి14ని కంపెనీ నిర్ణయించింది. 2023లో కంపెనీ ఒకషేరుపై రూ.95 డివిడెండ్ ఇచ్చింది. పిఅండ్‌పి తన పెట్టుబడి దారులకు 2001 నుంచి డివిడెండ్లను పంపిణీ చేస్తోంది. ఇప్పటి వరకు కంపెనీ ఒక్కసారి కూడా బోనస్ షేర్లను ఇవ్వలేదు.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.